రంగంబు కౌశికసమ్ముఖంబునకుఁ జని యదృశ్యం బయ్యె విశ్వంభరావల్లభుండు
నాయిజ్జి పసలం బడి వెఱ్ఱితనంబున నవ్వనం బెల్లం ద్రిమ్మరినవాఁడు గావున నితాంత
నిబిడాతపాక్రాంతుండును త్కృష్టపిపాసావంతుండును నై మందశ్రమంబునం బొం
డి శీతలజలాన్వేషణాభిలాషి యై చని చని ముందట సీ॥ మందారజంబీరమాతులుం
గలవంగకేతకీచంపకకింశుకముల। మాకందచందనమాలూరఖర్జూరకోవి
దారమధూకకురువకముల। జంబూవటాశ్వత్థనింబనీపకపిత్థతాలతమాలహిం
తాలములను। తింత్రిణీపాటలతిలకామలకదేవదారుపున్నాగకర్పూరములను॥
తే॥ మఱియుఁ దక్కిన పావనక్ష్మారుహముల। బహువిధంబుల పూఁదీఁగెపందిరుల
ను। బ్రబలి విలసిల్లు కౌశికాశ్రమముఁ గాంచె। నుల్లమలరంగ మేదినీవల్లభుండు॥ తే॥
మానవాధీశ యా పుణ్యకాననమునఁ। దోయదశ్యామముని హోమధూమవితతి।
యంబరంబున నభినవం బైన నల్ల। పట్టు జగజంపు గొడుగు విభ్రమము నొసఁగు॥ ఉ॥
పంకజసూతికైనఁ దలఁపంగ నద్భుతమావహిల్లనే। ణాంకకులాగ్రగణ్య విను
మాగమశాస్త్రపురాణముల్ నిరా। తంకమునం బఠించు నెడఁ దాపసపుత్రులకుం
గవుల్గొగిన్। వంకలు దీర్చి చెప్పు గొరవంకలుఁ జిలకలు నవ్వనంబునన్। సీ॥ కడుఁ బ్రీ
తిఁ జన్నిచ్చు బడిఁ దప్పి తిరిగెడు లేడిపిల్లలకు బాలెంతపులులు। కంఠీరవంబులు గంధ
సింధురములతోడ మాటికి జెలులాడుచుండుఁ। జిట్టెలుకగములతోఁ జెలుములు
వాటించుఁ బ్రియమున బావురుఁబిల్లిగములు। నీలకంఠంబులు లాలనం బొదవ బా
టించు గుంభీనసడింభకములఁ॥ తే॥ గ్రొండగొఱ్ఱియపిండును గ్రోఁతిగమియు। మం
తనములుండుఁ బొరపొచ్చెమింత లేక। సాళువంబులుఁ బక్షులుఁ గేలిసల్పు। గాధి
పుత్రుతపోవనవీధియందు॥ వ॥ ఇట్టి విచిత్రంబులకు బాత్రంబగు నవ్విశ్వామిత్రుత
పోవనక్షేత్రంబు నిరీక్షించి తదభ్యంతరంబున॥ సీ॥ సంఫుల్లహల్లకజలజాతమకరం
దపానలోలాలినీగానరవము। వీచిడోలాకేళివిశ్రాంతవిలసితచక్రవాకమరాళ
సముదయంబు। సతతకేళీసక్తసంయమిబాలికాస్తనకుంకుమారుణస్వచ్ఛజల
ము। ప్రవిమలశశికాంతపాషాణకల్పితసోపానమార్గసంశోభితంబు॥ తే॥ పవ
నకంపితతీరభూభాగవిటపిపుష్పగుచ్ఛపరాగవిభూషితంబు। మకరకచ్ఛపజల
జంతునికరయుతము। భూవిభుఁడు గాంచె నొక్క సరోవరంబు॥ తే॥ కాంచి మా

నవనాథుఁడు గనయసుతుఁడు। దానుద త్రిరథభూమి రథంబుడిగ్గి। దండనాథుల
కరము కైవండయొసఁగ। సరసిఁదటికి వినిర్మలజలము గ్రోలి॥ వ॥ కృతావగాహ
నుండై తత్సమీపప్రదేశంబునఁ బ్రదీపించు ప్రఫుల్లమాధవీలతామంటపాంతరం
బునఁ గిసలయతల్పంబునఁ జంద్రమతీసతీలలామంబు దూకుపీఠంబు పధానంబు
గా శయనించి బాలరసాలపల్లవప్రకల్పిత తాళవృంతంబున శీతలమందవాతూలం
బు సోఁకఁగ దిసివిసరుచుండ నాయకువదనారవిందంబవలోకించి॥ క॥ సదమలబ
హుపుష్పలతా। సదనవసద్భ్రసలగానరుఝంకారములన్। ముదమొదవించుచును
న్నది। యిది యేమునియాశ్రమంబో యెఱుఁగఁగవలయున్॥ తే॥ అనుచుఁ బలుకు
చుండంగ నచటికపుడు। కుశసమిత్సూనఫలములు గోయ నొకఁడు ఋషికుమా
రుండు వచ్చి మహీశుతోడఁ జెప్పెనిది కౌశికుని వనక్షేత్రమనుచు॥ ఉ॥ చెప్పిన మేది
నీరమణశేఖరుఁ డుల్లమునందు నెంతయున్। ముప్పిరిగొన్న భీతియుని మఖ్యుఁడు గా
శికుఁ డేమి సేయునో। యప్పరమేశుఁడే యెఱుఁగునంతయు నిక్కడఁ జూసి వేగ నే
చొప్పునఁ బోదమింక మనశుద్ధి యెఱుంగక యుండ నాతఁడున్॥ క॥ ఎక్కడి హేమా
శరంగం। బెక్కడి మృగయావిహార మెక్కడి విపినం బిక్కడి కేటికి వచ్చితి। మక్క
టమిక్కిలి ప్రమాదమయ్యెన్ననకున్॥ తే॥ నవవిరించి యరుంధతీనాయకుండు। మ
అచితప్రియు గాధికుమారువనము। చొరకుమీ వని చెప్పె విశుద్ధబుద్ధిఁ। గోరి నామీఁ
ది వాత్సల్యగుణము పొదల॥ క॥ ఇచ్చోటఁ దడయవలవదు। చెచ్చెరఁ బురికేగుమను
చుఁ జెప్పిన నేలా। వచ్చితి నిమృగము వెంబడి। వచ్చునె పిదిఁ గడవ నెంతవారలకై
నన్॥ తే॥ ఏమి సేయువార మెక్కడికేగుద। మేది కార్యచింత యింక మనకు। మిగుల
మోసమయ్యె మృగయావిహారకై। కారణమున నేమి గాఁగఁగలదొ॥ ఉ॥ ఆముని
సార్వభౌముని దృగంతము లించుక చేపురించినన్। హేమగిరీంద్రమైన ధృతినేపఱి
విట్టు చలించు మ్రొగ్గుని। క్ష్మామజయూథమైనను డుసంఘములైనను రాలు నాసు
ధా। ధామదినేశులైనఁ గడుఁ దల్లడమందుదు రేమి చెప్పఁగన్॥ తే॥ శర్వరీశకళా
మౌళిగర్వమైన। నడఁచు కౌశికమౌనికే నసఁగ నెంత। యబ్ధిలంఘింపనోపిన యుల
ఘుబాహుబలునికతిదుష్కరమె చౌటిపడియ దాఁట॥ చ॥ మలయజశైత్యయు
క్తములు మానసముత్పలయోష్ణభానునుం। డలకిరణాతితీక్ష్ణములు నాలుక లెప్పు
డుమాని కోటికిం। దలఁపననుగ్రహించినఁ బితామహుఁ జేయుదురల్పునైనఁ బే
రలుకవహించి రేని కడునల్పుని జేయుదురప్పితామహున్॥ ఉ॥ ఇప్పుడు వోయి యా
మ్మునికులేశ్వరుఁ డల్లకమున్నె చేరి వా। తప్పక సంస్తుతించుచుఁ బదాబ్జములకుం బ్రణ
మిల్లి యుండమో। చప్పుడు సేయక క్షణము సత్వరవృత్తిఁ దొలంగిపోదమో। యి
ప్పటికేది కార్యమది బుద్ధిమతిం దగునాచరింపఁగన్॥ వ॥ అనివిచారించి ధరాధీశ్వరుం

తొమానసుండై యున్న యమ్మానవేంద్రుఁ డింగనుఁగొని యమాత్యశేఖరుఁ డగు స
త్యకీర్తి విశుద్ధబుద్ధిక్రియాపాటవంబు చేటపడ వినయాలాపంబు లిట్లనియె॥ క॥ ఓ
కమలాప్తకులాగ్రణి మీ కేటికి నింత చింత మిన్నక వినుఁడ స్తోకమతిని వివరంబుగ॥
నాకుం దెలిసిన తెఱంగున నెఱపింతున్॥ శా॥ భూపగ్రామణి వర్ధికల్పక మహాం
భోరాశి గాంభీర్యరేఖాపారీణుఁడ వద్రిధీరుఁడవు లోకస్తుత్యసత్యవ్రతాలాప
శ్రీవిభవోజ్జ్వలుండ విది యేలా చింతఁ దరికించితన్ । నీ సైన్యమ్ములు వారలుం గల రై
యో నిత్యప్రతాపోదయా॥ అదియునుం గాక॥ తే॥ శత్రుమిత్త్రత్వములు రెండు సమ
ముగాఁ గోఁ జూచి నిందాప్రశంసలఁ గ్రుక్కఁబడక యుబ్బునొందక యుడవుల నొం
టిఁ బిఱుగు। మానసులకు నేల నృపులతో మచ్చరంబు చ। జనవర నీకుఁ గౌశికు దెసన్భ
య మేటికి నింత యాత్మలో। నుసువఁగ నామునిప్రవరుఁ డుల్లమునం గృప పిక్కటిల్ల
మీ జనకుఁ ద్రిశంకు నాహవవిశంకటశౌర్యు నిబొందితోడనే। యనుపఁడె దేవ
తాపురికి నారసి చూడ మహాద్భుతంబుగన్॥ క॥ విశ్వామిత్రుని మీఁదన। విశ్వాసం
బేల నీకు వివరింపంగా। విశ్వార్థదాయకుండవు। విశ్వంభర గలుగు మానవిత
తులకెల్లన్॥ తే॥ సారవర్తనయో మద్విచారతమము। వరవివేకకళాదివాకరుని
చేత। నడఁచి యొకింత సేవు సౌఖ్యాన్వితముగ। నిద్రఁ బొందుము నిర్భయాము
ద్రఁ జెంది॥ వ॥ అని పలుకు ప్రధానాగ్రగణ్యు సమగ్రమనీషావిశేషభాషణంబులా
కర్ణించి యమ్మహీకాంతుండు చింతావివర్జితస్వాంతుండై సంతాపంబుడిగి
నేత్రకమలంబులు ముకుళించి ముహూర్తమాత్రంబు నిద్రించి వాక్రువ్వరాకర్ణిం
పదరంబుగాని భయంకరంబగు దుస్స్వప్నంబుం గాంచి బిట్టులిట్టిపడి కలవరించు
చు ధైర్యంబవలంబింప లేక నలుదిక్కులు చూచుచు బాష్పజలపూరిత నేత్రుండును
ప్రకంపిత గాత్రుండును నై యొండెఱుంగక యున్న యన్నరేంద్రుం గనుఁగొని చం
ద్రమతి యతిత్వరితంబువ॥ క॥ కెంజాయలనీనెడు కర। కంజంబునఁ గంకణములు ఘు
లుఘులు మనఁ భూ। మింజ యుని వెన్నుచఱచుచు। నంజకభ్రమ యెల్లఁ దెలిపి పేనతి శ
యధృతివై మొ॥ తే॥ ఘటితనిర్మలధూరిముక్తాఫలప్ర। కాండసౌభాగ్యనిర్జితగ
గనసింధు। కంకణం బైన నిజహస్తకంకణంబు। కడఁకనూడి చిరతఁ గాబడిసీ వైచి॥
సీ॥ ప్రాణేశ యేమిటు పాటఁ బూర్వంబిట్లు బిట్టు మేలికని యేలయిట్టిపడెదు। శర
ణాగతారాతిజనపాలభయహారిణాతిదక్షుండవు సమగ్రమతివి। దుర్వారమద
భూరిగర్వాంధపరిపంథిబాహాబలారణ్యపావకుండవు। సప్తపారావారసంవే
ష్టితక్షమాచక్రసంరక్షావిచక్షణుండవు॥ తే॥ నిత్యసత్యవ్రతస్తుత్యనిరుపమాన॥
సారగంభీర వాచావిశారదుండవు। ప్రబలధైర్యసుపర్వపర్వతమవీవు। భ్రాంతిఁ
బొందంగఁ దగునె నీకింత లోన॥ క॥ అనితనభ్రమఁ దెలిపెడుసతిఁ। గనిదుస్స్వప్నం

బుగంటిఁ గమలాసన నే। విన్నవింతుఁ దత్ప్రకారము। విను మీవని తెలియ ధరణివిభుఁ డిట్లని యెఱిఁగె॥ సీ॥ మణిమయంబగు సభామంటపంబున వైభవోన్నతి నేఁ గొలువున్న వేళ। రోషారుణేక్షణుఁ డై రుచిరార్ఘ్య తేజుండు ధరణీసురుం డొకఁ డరుగుదెంచి। యదలించి ధరణిపై నస్మత్కిరీటంబు పడఁ దన్ని మణితలఁ బట్టి తిగిచి। కరమాసి దక్షయవృత్తిఁ బురము వెల్వడఁ ద్రోల బహువిధాపత్పరంపరలఁ జెంది॥ తే॥ యీశ్వరానుగ్రహంబున నేచిపిదపఁ బూజ్యసామ్రాజ్యవైభవస్ఫురణఁ గంటి। ననుచు దుస్స్వప్నపద్ధతి మనుజవిభుఁడు। సర్వమును జంద్రమతితోడ సరవిఁ జెప్పె॥ ఉ॥ చెప్పిన నంతయు న్విని కుశేశయలోచన కౌతుకంబు పె। ల్లొప్పమి నెంతయున్ భయము నొందియు నొందని యట్టు లాత్మలోఁ। గుప్పఁగొన్న ధైర్యమునఁ గొంకక భూరి వివేకశక్తివా। తప్పక పల్కెఁ జేరి వసుధావరుతోడఁ బ్రియోక్తివైఖరిన్॥ క॥ ఏతన్మాత్రంబునకో। భూతలపురుహూత యింత పొలుపఱి మతిలో। భీతిల్ల నేల చెప్పెదఁ। గౌతుక మొదవంగ వినుఁడు కల తెఱఁగెల్లన్॥ చ॥ అలుకజనించి వచ్చిన ధరామరవర్యుఁడు గాధిపుత్రుఁడు। జ్వలమకుటంబు దన్నుటలు చయ్యన రాజ్యవిభూతిఁ బాయుటల్। పలుమఱుఁ దన్నిమిత్తమునఁ బ్రాప్తములౌ బహుప్రయాసముల్। గలుగుట శాంకమౌళికృపఁ గ్రమ్మఱ రాజ్యరమావిశేషముల్॥ వ॥ అని చంద్రమతి హరిశ్చంద్రు మనస్తాపంబు మాన్పి యూరడించుచుండె నంత నచ్చట॥ క॥ కోపంబున వెండియుఁ గపటోపాయంబొకటి యాత్మ నూహించుచు మా। యాపారీణతమీఱఁగ। దాపసవర్యుండు గాధితనయుఁడు వేగన్॥ క॥ మాతంగకుంభకుచములు। మాతంగకరోపమానమహితోరువులున్। మాతంగయానములు గల। మాతంగవధూయుగంబు మహిమ సృజించెన్॥ క॥ అన్నలినాక్షుల వాలుం। గన్నుల కెదిరింపలేరికతమునఁ గాదే। పన్నగభయమున జేడిస। లెన్నఁడు జలదుగ భూము లేమఱ వెఱచున్। చ॥ శివశివ యా విలాసినుల చిక్కని చక్కని గుబ్బచన్నులున్। ధవళమరీచిబింబమును దల్పు మొగంబులుఁ గెంపు మోవులుం। గువలయకాంతిసంపదలకుం గుదురైన వెడందకన్నులున్। యువజనధైర్యమూలముల నొక్కటఁ బెల్లగిలంగఁ జేయు వే॥ సీ॥ కోదమ తేఁటులఁ దెచ్చి విదియచందురుఁ దెచ్చి విషమాస్త్రు సింగిణివిండు దెచ్చి। కలువపూవులు దెచ్చి ఘనచంపకము దెచ్చి దాడిమీబీజసంతతులు దెచ్చి। జలజరాగము దెచ్చి శష్కులీకలు దెచ్చి ధవళతాంబూలపత్రములు దెచ్చి। శంఖంబు దెచ్చి బిసంబులు దెచ్చి నిర్ఝరశాతకుంభకుంభములు దెచ్చి॥ తే॥ పుష్కరోర్ములు నావర్తపులినములును। గదళికాస్తంభములు శాలిగర్భములును। జిగురులును దెచ్చి కాని సృజింపరాదు। కమలజునకైన నాహంసగామినులను॥ క॥ ఆనీలవేణులకుఁ గల। గానకళానైపుణంబు గంధర్వసతిరో। జాననలకు లేదింత

యథా। వీనుల పండువులు సేయు విశదస్వరముల్॥ క॥ చండాలత్వము దక్కఁగ। నొం
డేమియు వెలితలేసి యొప్పులకుప్పల్। గుండలిపతియును జాలఁడ। ఖండముతిందద్విలా
సగరిమను తింపన్॥ వ॥ ఇవ్విధంబునం గనుపట్టు చండాలబాలికాయుగంబు సృజి
యించి మహీశుండాలంబాసిల వేణులకిట్లనియె॥ సీ॥ పాటించి వినుఁడు నాపలుకులు
దెలియంగ గంధసింధుర రాజగమనలార। చిత్తరివన్నెలు సెట్టిమీ రెంతయు నాస
పరిబాగులఁ బాసఁగ నరిగి। జలజాప్తకులవార్ధిచంద్రుఁడు హరిశ్చంద్రుఁడు సద్భక్తి దర్శిం
చి సంస్తుతించి। సంగీతవిద్యాప్రసంగముల్ వచరించి మృదుమధురోక్తిసంపదలు నె
ఱపి॥ తే॥ వివిధలాస్యక్రియాకళావిధులు చూపి చేరి సంతోషితస్వాంతుఁ జేసి యాత
నినడుగరాని పదార్థంబులడిగి ధైర్యహీనుఁగావించి బొంకించి యేఁగుదెండు॥ వ॥
అనుటయు వల్లెయని యప్పల్లవాధరలమ్మనీవల్లభునకుఁ బ్రణమిల్లి వీడ్కొని సముల్లా
సంబున। సీ॥ చైతన్యమొందిన శాతమన్యవశిలానికురుంబ సాలభంజికలనంగ। సం
పూర్ణపూర్ణిమాచంద్రాస్యలై సంచరించు నీలోత్పలశ్రీలనంగ । జంగమత్వము
గాంచి సౌభాగ్యవిస్ఫూర్తిఁ జనుతిగన్న తాపింఛలతికలనఁగ। బాలుపు దీపింపఁ బ్రో
దిగావించిన మకరకేతనుని ధేనుకలనంగ॥ తే॥ బవతులాకోటినినదసంపదలఁగ
దిసి। గిలుకుమెట్టెల చప్పుళ్లు గులుకరింప। గలికి రాయంచకొదమల గతుల సొబగు।
వేలువోసి పరినడ క్రన్నెగుదెంచి॥ క॥ చండాలికల సమాయుధ। కుండాలికలూరు
విజితసురుచిరకదళీ। కాండాలికలమ్మృణాకర। ఖండాలికలాస్య హాలుఁగ నుఁగ్గొని
వైడ్యాన్॥ వ॥ అనుపమానవినయపూర్వకంబున ప్రణామంబులొనర్చి కరకరమ
లంబులు మొగిడ్చి॥ మ॥ జయ మార్తాండకులావతంస విమతక్ష్మానాథనానాచసమూ
చయపాథోనిధికుంభసంభవ సమస్తద్వీపవిన్యస్తభూ। రియశస్సంభవిజృంభ
ణామతివర్ణింపన్నమర్థుండె య్యా। వ్యయమై యొప్పు భవన్మహామహిమ యవ్యా
తాశనాధీశుఁడున్॥ ఉ॥ నీరమణీయవైభము నిర్జరవల్లభు గెల్చునీమహా। దార
తపారిజాతవసుధారుహము ప్రహసించు నీశుభా। కారము చంద్రమండలము
గైకొనకుండు నటంచు మాటికిన్ । సూరిజనుల్నుతింప నినుఁజూడఁగ వచ్చితి
మయ్య వేడుకన్॥ గీ॥ విపులధవళాతపత్త్రితవిమలకీర్తి। మండలుండవు మహితలా
ఖండలుఁడవు। నిన్నుఁగనుఁగొనఁగంటిమి నృపవరేణ్య। మత్పురాకృతపుణ్యకర్మ
ములకతన॥ క॥ వీణెలు వాయింపఁగ బ్ర। వీణత్వము గలదు మాకు వినిపించెదము।
క్షీణతర గానవిద్యల। జాణలు గానలును మెచ్చి సంస్తుతిసేయన్॥ వ॥ అనితదీయ
హృదయానుకూలభావం బెఱింగి యాలీలావతులు గంధర్వనితంబవతులకుం బ్ర
తిబింబంబులై యత్యంతవిడంబంబున॥ సీ॥ వీణెలగవు సెనవ్వేడలించి చెఱఁగుల మొ
ఱఁగు రాఁగా యాలమీఁదుదుడిచి । కుచకుంభముల మోపికొని తానములకును

జక్కఁగాఁ బవడంపు సారెలొత్తి। శ్రుతిగూడఁ దంత్రులు సుడిగొల్పి మీటుచు జీవాళి పట్టించి చెలఁగు రత్న। కంకణక్వణనములతోఁ గరపల్లవాంగుళు లల్లార్చుచును నెత్తులెల్ల మెఱసి॥ తే॥ మొనసి శ్రుతులేడు మయ్యేడు మూర్ఛనలను। గలుగు ముప్పది రెండు రాగముల వాని। మిశ్రముల శుద్ధసారంగ మేళనముల। మంద్రమధ్యమతారక మానసరణి॥ శా॥ గాణత్మైచ్ఛఁగఁ బాడి ంపుదొలకంగాఁ దాళమానంబులన్। శ్రోణీనాథజయాంక సంకలిత ముల్లాసాదిగీతావళుల్। వాణీపాణిసరోరుహాంగుళినఖవ్యాపారలీలారణ। ద్వీణాసంచిత పంచమక్వణకళావిఖ్యాతకంఠధ్వనిన్॥ తే॥ ఆనవీనవివేష గానామృతమునఁ। బొదలి యెంతయు నాశ్చర్య మొదవ నపుడు। వల్లకీదండములఁ బట్టెఁ బల్లవములు। హారమణిపఙ్క్తి కరఁగి నీరయి స్రవించె॥ వ॥ ఇవ్విధంబునఁ బాడిన నవ్వెలివాడ చేడియల నిరుపమాన గానవిశేషంబులకు బరితోషంబు నొంది హరిశ్చంద్రధరిత్రీవల్లభుం డుల్లంబున సంతసిల్లి వారలకనేక మణిమయాభరణంబులుఁ గురంగమద కర్పూర కాశ్మీర గంధసార తుషార నీరాది సౌరభద్రవ్యంబులుఁ బ్రియంబెసంగ నొసంగి వీడ్కొలుపుటయుఁ జూచి మందహాసంబు చేసి యగ్గోసంగిపడంతు లమ్మహీకాంతున కిట్లనిరి॥ గీ॥ పదార్థంబు లేల ధాత్రీశ మాకు। వివిధభావజ్ఞ మతకళావేది వీవు। బడలితిమి చాల నిబిడాతపంబుచేత। నీ సితచ్ఛత్ర మొసఁగి మన్నింపవలయు॥ చ॥ ధరణితలేశ నీ గొడుగు దక్కఁ గఁ దక్కిన వస్తువుల్వరం। పరలుగ నెవ్వి యిచ్చినను బర్విన తాపము వాయనేర్చునే। పొరిఁబొరిఁ గాయు నెండఁ గడుఁబొక్కె శరీరము వేడ్క మా యెడన్। గరుణ వహింపఁ గాఁదగు నఖండిత దానకళాధురీణతన్॥ క॥ అనుటయు నామాటలం। గనఁగొని యుత్సాహముడిగి ఘనకోపముతో। మనుజాధీశ్వరుఁ డిట్లను। గనుగ్రేవల యందుఁ గెంపు గడలుకొనఁగన్॥ క॥ పుడమి పయిఁ దొల్లి యీగతి। నడిగిన యాచకులు గలరె యనుచితమతిమీ। ఱెడదల నిబ్బగికింపక। గొడుగడుగుట యొప్పుకండ క్రొవ్వున నన్నున్॥ క॥ ప్రేమంబున యాచకులకు। గామితవస్తువుల నొసఁగు కాలమునందున్। భూమీశుల కిడరానివి। చామరయుగళంబు గొడుగు చర్చింపంగన్॥ చ॥ కడు నభిలాష మీరు నడుగంగఁ దలంచిన చామరంబులున్। గొడుగును దక్కఁ దక్కిన విగోరుఁడు వస్తువు లెవ్వియైన నే। నెడపక యిత్తు నావుడు నహీనకుతూహలము ప్పతిల్లన। ప్పడఁతులు పల్కిరిట్లను చుభానుకులోద్భవుతోడఁ జయ్యనన్॥ ఉ॥ శీతలవస్తుసంతతుల చేతనడంపఁగ వచ్చుఁ గొంతయా। యాతపతాపఖేదము ధరాధిప మన్మథబాణఘాతసం। జాతవియోగతాపమునఁ జాలఁ గృశత్వము నొందు మమ్మున। త్కౌతుకలీల నీ బిగువు కౌఁగిటఁ జేర్పు రతిప్రసంగతిన్॥ వ॥ అనుటయుఁ గర్ణపుటంబుల గరంబులు చేర్చి యవ్విమలచరిత్రుండు శివస్మరణం

బుచే నీప్రచండరోషంబునఁ జండాలబాలికం జూచి మీరలర్థి ముద్రాధారిణుల
నితరసాధారంబు సేయ నేరక యూరకున్న నింగితంబెఱుంగక మదిరాపానవికా
రంబున శరీరవిస్మృతిం బొంది విప్రలాపంబులు పల్కెదరని వెండియు నిట్లనియె॥
తే॥ వర్ణసంస్పర్శమాలకుఁ దగరు మీరు। మీకుఁ గౌఁగిలి యిమ్మన మేలెఁ దలార। పలుక
నాలుక లెట్లాడె భయము లేక। తెలియ మీజాతి యెంత బుద్ధి యనునంత॥ క॥ చూచి
న మీయందిప్పుడు। యాచకముద్రావిశేషమణుమాత్రంబున్। దోఁచదు మీ రెక్కా
డి మా। యా చండాలాంగనలో మహాద్భుతమరయన్॥ క॥ ఆయత కారుణ్యంబున
నీయపరాధంబులను సహించితిఁ గన। న్యాయోక్తి లేమి పలికెనఁ। గోయుదు
నాలుకలు మిమ్ముఁ గొంకక యలుకన్॥ చ॥ అనుటయు వాసరోపహదళాత్ములో
కింతయు శంక లేకయు। బ్బవమదగర్వము ల్బ్రాదల భూపతి డగ్గఱి పెక్కుభంగు
లం। గనుఁగవ లార్చుచు న్వివిధకామవికారవిధానకృత్యముల్గావకొని చూపుచు
న్మతియుఁ గోరియ కారణహాస్యలీలలన్॥ సీ॥ పొరిఁ బోఁకగింజలరావు జంబులెగ
యఁ గేళీసరోజాతము ద్రిప్పికొనుచుఁ। గడకంటిచూపుల బెడఁగొందు వీనులతో
డవులొయ్యన చక్కఁ ద్రోచికొనుచు। దోర్మూలరోచులు ద్రుళ్ళుగింతలు వెట్టఁ దివు
టమైదుఱుములు దిద్దుకొనుచు। నాసపరిబాగుగా నాసలఁ గసూరికా తిలకంబు
లొయ్యన దిద్దికొనుచు॥ తే॥ వలుదనును గుబ్బచను దోయి వెలికిఁ దోపఁ। జిలుఁగు
వలిపెంపు బయ్యెద చెఱఁగులొత్తి। పొసఁగ లేఁ జెమటారంగ విసరికొనుచు। మస
లుచుండిరి శృంగారమహిమ చెలఁగ॥ క॥ ముద్దులు గురియుచు మురియుచు। సిద్ధపుట
ద్దములలో నసీడల యొప్పుల్। పెద్దయుఁ జూచుచుఁ బైకొని। గద్దఱితనమున విలాస
కళలు దొలంకన్॥ ఉ॥ విందులు గాఁగఁ గన్ఫుటవీధుల కుంబికనాదలక్ష్మికిం। బొం
దులు గాఁగ బల్లవికపుంగవమోదకశోభివృద్ధికిన్। మందులు గాఁగఁ జొక్కు
చును మందమనోహరవిభ్రమంబులం। జిందులు వాఱుచుం జిరుగు చేతులఁ దాళ
ములొత్తి యాడుచున్। తే॥ ధరణిపతిఁ డాసి నరవాలతె ఎకుఁ దామ। తివిరి మో
హించి వచ్చిన యువతిజనుల। రతులఁ జేల్వక పూనితిరస్కరించు। టరసిచూచినఁ
గారాదు పురుషులకును॥ ఉ॥ కావున మమ్ముఁ బ్రేమమునఁ గౌఁగిటఁ జేర్చి రతిప్రసం
గలీలావిభవంబున న్మహుకళాసిపుణత్వము మీ యనన్యథా। భావములు జ్జగించిని
రపాయసుఖస్థితిం బొందురూపరే। ఖావిధుబింబ మన్మథుని గర్వము సర్వముఁ బా
యునట్లుగన్॥ క॥ అంభోజముకుళసమకుచ। కుంభంబులు రాయిడింపఁ గోరిక
లలరన్। బుంభావరతుల నినుఁ గడు। సంభావించెదము మాకుఁ జను వీవలయున్॥
తే॥ మానవాధీశ యీలతో మందిరంబు। రవ్యమైయున్నది చొచ్చి టురతివిహార।
యోగ్యమీరీతిఁ దడయంగను చితమగునె। రమ్ము విరహానలమున కోర్వంగలేము॥ వ॥

అని యివ్విధంబునం బ్రేలుచు వాలుఁగంటులు మహీపాలు కేలు కేలంగీలింపన ద్యో
గించుటయు నాలీలావతులతలం బెట్టిం గిసలింప పతిప్రతిమానుండగు నబ్భూను
పాలాభరణంబు తాలిమిఁ దొలఁగి యమ్మాలెతల నదంబుడి పెదననిదర్వీకరభీకర
తరకశాఘాతంబులం గాయంబులు జర్జరీభూతంబులు సేయం దొడంగినం గ
ని గొనియ మాత్యప్రంగవుండగు సత్యకీర్తి కదియం జను దెంచి కరసరోజంబు వట్టి
సెమ్మెట దొలంగం దిగిచి పోవైచి మనంబునం గారుణ్యంబు పూరించి నిలిచి॥ మ॥
జననాథోత్తమ యామదమ్రాంద్ర సముసీచందంబు సంవ్రతం। గినియంబాడి యో
శిక్షకర్హ లె వితర్కింపన్న రోశిత్తుణల్। వినుమీ వల్లినదుర్మదోద్ధతమహావిద్వేషి
రాజ్యస్త్రైన్యాకాయంబులమీఁదఁ గాకతగు నేయుఁ ప్రదేశంబులన్॥ క॥ త్రిద
శేంద్రసదృశ సీవీ సుదతులవారింపఁబూను చొప్పదలంపన్। మదనాగమరఁటి
కొదమల। విదళింపఁగఁ బూనునట్టి వివమైయుండున్॥ సీ॥ ఈ వెలందులకలప
మ్యోకలభి గామిభూమీతలాధీశుల కేశనములె। యీ పంకజాక్షుల యెలవంక
బొమలహంకారవద్వైషులకాముకములె। యీ కీరవాణుల కోకస్తనంబులు
మత్తారిగిరిదుర్గమండలములె। యీ రాజముఖుల మృదూరుదండంబులు కపటవి
ద్వేషుల కనికరములె॥ తే॥ ఈ పడంతుల కడకంటిచూపుల హాత। మనుజనాయకసు
నిశితమార్గణములె। వీరిఁ గోపింపదగునె యుర్వీకళత్ర। కృపదలిర్పఁగఁ జూచి రక్షిం
పవలయు మా॥ వలదీ కోపము మానఁ డీతఁ గదు హావాక్యంబు లాలింపుఁ। డర్థులబ్ర
హ్మస్త్రులరీతిఁ జూచిన మహాదోష బు, పాపించును। జ్వలకీర్తిశ్వరయా చక్రపకమ
రక్షాపతు యీ వేశ్య వలయున్నానిక శేముషీపథమున స్వర్తింవ శాంతస్థితిన్॥
తే॥ అనుచు హితబుద్ధి నతిప్రియంబు మీఱ శాంతుఁ గావించి మరలించె సచివుఁ డుగ్ర
పధిపు। నంకుశంబున సూఁదిన యాంతభద్ర। దంతి మరలించునట్టి చందము దలిర్ప॥ క॥
పదనంతరంబ ప్రియము స్వనమలవాక్ప్రవృత్తి వెలయఁ జంద్రమతియుం బె। ల్లొ
ప వెదుమతినై ప్రణమున। హృదయేశ్వరు మోము చూచి యిట్లని పలికెన్॥ సీ॥ ఎన్నఁ
వైనను విట విమేన హీనకలముగ నేకసారంగంబు గలదనంగ। నాయుద్రాచి వెంబడిన
పె మాసని చొప్పటికేగు దెంచితిమి విహీనబుద్ధి। నెక్కడి మా లెత లే తెంచిరీ తా
పసాశ్రమభూములకు నుచితంబు। చండాలబాలికాజనములకిటువంటి చక్కఁద
నంబెట్లు సంభవించె॥ తే॥ విశ్వసింపంగఁ దగునె వివేకులకును। భూమిపాలక యి
గాధిపుత్రుకపట। కృత్యమింతయుఁ గాకున్న సిట్టి యుద్ధ్భ। తములుగలుగంగనే
ర్చునె తలఁచి చూడ॥ క॥ అప్పుడు వసిష్ఠమహాముని। విపులకృపాగరిమ బుద్ధివిల
సిల్లంగా। నుపదేశించిన పలుకులు। నృపవర తార్కాణమయ్యెనిప్పుడి చొప్పటన్॥
అనిపలుకుచుండ నమ్మాతంగ కురంగలోచనలకుఁ డెందలంగి చని॥ సీ॥ మురువేది

వాడిన మోముఁదామరలును గడు నొప్పి పొందిన కాయములును। కొప్పులు వీడి చి
క్కులుపడ్డ కురులును వీతరాగములైన వాతెఱలును। జఘనమండలమున జాఱిన
చీరలు ఘనరక్తసంసిక్తకంచుకములు। కరఁగిన యంగరాగములును మిగుల ఖండ
ములైన కర్ణతాటంకములును॥ తే॥ బాష్పధారలఁ దోఁగిన పయ్యెదలును। వ్రీలిము
క్తాఫలంబులు రాలు సరులు। కలసి నాదంబు లెడలిన కంఠములును। గలిగి యత్యంత
దైన్యంబుఁ గ్రందుకొనఁగ॥ క॥ త్రిజగత్పవిత్రు సవపా।కజనేత్రుఁ దపోవిశిష్టగాత్రు
సముద్యన్నిజతనుతేజోవైభవ।విజితప్రభాతమిత్రు విశ్వామిత్రున్॥ చ॥ కని
మునిచంద్రదయీధరణికాంతుఁడు మమ్ము మహోగ్రకోపియై। కినుక మనంబులో
మిగులఁ గీల్కొనఁ దోఁత్తుల మొత్తుకైవడిం। గొనకొని మొత్తె సమ్మెటలఁ గొంకక ని
ర్దయవృత్తిఁ జేసి మొ।త్తినఁ గడు నొచ్చి వచ్చితిమి దిక్కు దలంపఁగ నీవు నావుడున్॥
శా॥ ఏమేమీ మిము ఘోరపాపరాధముఁడు దానెంతేనహంకారియై భీమస్ఫూర్తిఁ గ
శాభిఘాతముల చేబిట్టలుక నొప్పించెనే। యేమాడ్కి స్థరియించువాఁడొ యిఁక
నూహింపంగఁ గల్పాంతవే।ళా మృత్యుంజయఫాలనేత్రశిఖిలీలంబన్మత్కో
పమున్॥ వ॥ అని త్రిపురాసురవీరులపయింగవియు ఫాలలోచనుండునుంబోలె
నాభీలరోషావేశంబునం గరకమలాత్తమాలిక నేలంబడవైచి కనత్కపిలాంగా
రశంకనంకురింపంజేయు దృగంతంబులంతంతకుం గెంపులీనుచుండ సమీపవాసు
లగు తాపసజనంబుల మనంబులు తల్లడిల్లఁ బ్రచండదండంబు కేలంబూని జటాభా
రంబు దూలియాడఁ గటిమండలంబున వల్కలాంబరంబులు వీడం బండ్లు గొఱుకు
చుఁ బదంబులు దాటించుచుఁ జనుదెంచు నవ్విశ్వామిత్రుం గనుంగొని హరిశ్చం
ద్రుఁడు మృగేంద్రంబుఁ గనుంగొనిన కరికలభంబు చందంబున నత్యంతభయంబు
నఁ బొంది॥ ఉ॥ మన సామ్రాజ్యవిభూతులెల్ల నిఁక నిమ్మౌనీంద్రుచేఁ జాలనా।శనముం
బొందక యుండునే యని మనస్తాపంబు దీపింపనా। య్యనఘాగ్ర్యాయుతుఁడై యె
దురొక్కనుచు సాష్టాంగంబు దండంబు పెట్టినఁ గోపంబునఁ దన్నె భూరమణుకో
టీరంబు బీరంబునన్॥ ఉ॥ తన్నినమానసాబ్జమున ధైర్యము కొంతయు జాఱనీక య।
త్యున్నతభక్తితో వినయముబ్బఁగ వెండియు మ్రొక్కి తెల్విమై। నన్నరనాథపుంగ
వుఁడు హస్తసరోజయుగంబు మోడ్చియు।ద్యన్నవభానుతేజుఁడగు తాపసకుం
జరుఁ జూచి యిట్లనున్॥ చ॥ అనఘచరిత్ర మీమృదుపదాబ్జము మామకరత్నయుక్త
కాం।చనమకుటంబుతో నొరసి చాలఁగ నొప్పి వహించెనే నొన। ర్చిన యపరాధ
మేమియిటు సేయఁగ నానతియిందు నావుడున్। మునికులముఖ్యుఁ డిట్లనియె మో
మరుణాంబుజకాంతిసీనఁగన్॥ శా॥ ఓరీ రాజకులాధమా నృపులు లేరో వేఁటరా
రో మద।కూరాభీలమృగాదులందు నమరో షూరాటవులేవా మా। యారా

షంబుఁ గలంచి జంతుతతి నాయుం జేసి యస్మత్కుటీరమా। రీరత్నంబులు వేఁడ వచ్చి
ననువారి నొందినావేమిరా॥ క। ఒక పాదమునఁ గ నేటికి। సకలాంగంబులును నొచ్చె
సాహసవృత్తిన్। మొక మోడక నీ చేసిన సకలటిక్కృత్యములు మాకుఁ జెప్పింపంగన్.
క॥ ధరణీశ చంక దుడ్డుం। శరణార్థి యనని నెడుమాట సరి వచ్చె మునీ। శ్వర బాధ
కము గునీదు శ్చరితము పరికింప మిగుల సాహసివరయున్॥ చ॥ ఇలఁ గల రాజు లెల్ల
భజియింప మహా ప్రతిఁ జక్రవర్తివై। యలరుట యెల్ల తాపసజనాశ్రమభూ
ముల కెగ్గు సేఁత కే। తులువ భువ ద్వివేకమతి దుర్నయమార యనివ్విధంబునన్। మే
లఁగఁగని కు నెవ్వఁడు సమిద్ధమతిన్ సెలవిచ్చె జెప్పుమా॥ ఆ॥ అసిమిలో సిదొకటి
యమ్మెడిదొకటి। నీచరిత్ర మెల్ల నేఁడు తెలిసె। వచ్చె మాకుఁ గపటవర్తనుఁడ
వు నీవు। చేసి నిన్ను విశ్వసింపఁ జను నె॥ చ॥ నృపతులు తొంటి వారలు విజృంభణలీలఁ
జయాస మేతులై। విపినములన్ వినోదగతి వేట మెయిం జరియించు చుండరే। తపసు
ల యాశ్రమంబులకుఁ దద్దయు నీవలె విస్మరక్రియం। గృపహృదయంబులో వదలికీ
డు దలంపరు గాక యెన్నఁడున్॥ క॥ మా యాశ్రమ సారంగముఁ। బాయక వెను వెం
టఁ దగిలి బడలించుచుఁ గ। ర్వాయత్తచిత్తమదమున। న్యాయం బా నీకు మద్వనంబు
చూరంగన్। చ॥ అలరులు రాల్చు చందలిరుటాకులు ద్రుంచుచుఁ బక్వమైన స। త్ఫల
ములు గోయుచున్ వివిధ పాదపశాఖలు పట్టి యూఁచి ప। క్షుల బెదరంగఁ దోలుచు
విశుద్ధసరోవర వారిపూరముల్ గలఁచుచు గాసి సేయుపలు గాకుల మాన్పవు నీదు
భృత్యులన్॥ వ॥ అది యటుండంగాక॥ మ॥ మరి నాపెంపుడు కూఁతులై వెలయు నీ వ
తంగవామాక్షులం। గరిణీయానలఁ బల్లవాధరల రాకాచంద్రబింబాస్యలన్। సర
సాలాపకళావిలాసనిధులన్ సంగీతచాతుర్యలం। గరుణాహీనతఁ బట్టి సమ్మెటలష
లరంగొట్ట గాఁబాడియే॥ తే॥ ఆశ నర్థింపవచ్చిన యట్టివారి। కిప్పితార్థంబులి
చ్చుట యెల్ల మాని। నెట్టుకొని బిట్టు వాపోవఁ గొట్టు టెట్లు। రాజ్యమదమున నన్నుఁ
దిరస్కరించి॥ క॥ వికసితశిరీషకోరక। సుకుమారశరీర సారశోభాన్వితలన్। మ్మొ
కమోట మింతగలుగక। యకటా మోఁదంగఁ జేతులాడె నె నీకున్॥ ఉ॥ . మామక
రోషవహ్ని పలుమాఱును నుబ్బఁ దొడంగెఁ బెచ్చెనీ। వేమె యిఁకనా యెదుర నె
క్కడి కేగుదు దుర్మదాంధయా। హైమవతీమనోరమణుఁ డడ్డము నిల్చిన నిల్చుసం
దియం। బేమియు లేదు పూని నిను నిప్పుడె ప్రాభవహీనుఁ జేసెదన్॥ వ॥ అనిన నమ్మ
హీపతి సంవర్తసమయ సమవర్తియుం బోలె మహోగ్రమూర్తి యై యున్న
యమ్మునిచక్రవర్తిం గనుంగొని తదీయ తనుప్రభాపటలంబు మిఱుమిట్లు గొలుప
భయభ్రాంతుండై యేమియుం బలుకనేరక నివ్వెఱపడి యూరక యున్న నాభూ
[illegible]

కవతిఁయగు సత్యకీర్తి యిటనియె॥ సీ॥ మనుజేశ నీవు మహాఘనరీతిని శైలమిన్నక
ఖ్రిమఁబొందియున్నవాఁడ। వాపద ప్రాపించునప్పుడు ధైర్యంబువిడువక మిగుల
వివేకబుద్ధిఁ। దెలివిమై మెలఁగంగవలయు మానుషమున దైవికమటమీఁదఁ దప్పదె
వుడుఁ। గావున నిమ్మానికంతిరవముఁ జేరి ప్రార్థింపు మేనపరాధినను చుఁ॥ తే॥ గా
లకూటవిషాగ్నులఁ గడచునితని। భీషణంబైన దుర్వారరోషవహ్ని। యితని పే
ర్వెన్నఁడలఁతుదురేమి చెప్ప। వారి విరించి పురందరాద్యమరులైన॥ క॥ తాసుప
యిందూఁచి చూచిన। వాసుకికంకణుఁ డెత్తువచ్చునితఁడో। వాసరవల్లభవంశ
జ। యీసంయమిఁబోలఁగలరె యెచ్చోఁ దపసుల్॥ మ॥ కరుణాపాంగనిరీక్షణ
స్ఫురణనీగాధేయుఁడొక్కింతయా। దరవృత్తింగనుఁగొన్న యంతటన మోదం
బారఁ గల్యాణముల్। దొరకుఁ మానవలోకసంతతికి నస్తోకప్రభావుండు భూ।
వర యీపుణ్యుఁడు నగ్రగణ్యుఁడరయన్ వాచంయమశ్రేణికిన్॥ ఉ॥ నావుడుఁ దే
శ్వేఁబొందిన నరనాథశిఖామణి ప్రేమహస్తరా। జీవయుగంబు మోడ్చి మునిశేఖ
రుఁగన్గొని యో మహాత్మనన్। గావఁగదయ్య నావలనఁ గల్గిన నేరములెల్ల మాటి
కిన్। భావములోఁదలంపక యపారకృపారసమాననుండవై॥ క॥ మీకినుక కెది
రినిల్వఁగ। నాకుఁదరంబగునె త్రిభువననుతశశిరే। కాకల్పశేషతల్పులు। నాకం
పమునొందిభయమునందుదురనినన్॥ తే॥ తనయుఁడజ్ఞానియై చేయుతప్పులె
ల్లఁ గన్నతండ్రికి లోఁగొనికరుణఁ గావఁ। జనదె యటుతూఁటి కూరకుఁజంద్ర
హాస। యెత్తుమరె యేల నామీఁద నింతకినుక॥ తే॥ మూఢమతిఁ జెందియపరాధము
లుగడంగి। నేనొనర్చితిఁ జాలనజ్ఞానినగుచు। వానినన్నిటి లోఁగొని వత్సలతన। ను
గ్రహింపుము మౌనిజనాగ్రగణ్య॥ శా॥ మీకోపంబను శేషపన్నగము నామీఁద నస్వా
డె నాగనో। కారుణ్యాత్మక నేమహాభయమునం గంపించుచున్నాఁడనన్। జేరబ్ర
హ్మనిఁ బల్కితలపైఁ జేచేర్చి యారార్చినా। నేరంబుల్ హృదయంబులోనిడక మా
న్నింపంగదే ప్రేమికెక్కదన్॥ తే॥ ప్రాసిశరణంబు వేఁడెడు వానినెట్టి। దుష్టశాత్ర
వ్యునైనను శిష్టవర్య। యెగ్గులెన్నక మతిభయంబెల్లనుడిపి। ప్రోచుటయయుత్తమం
బు కారుణ్యమతిని॥ తే॥ తాపసోత్తరునీదుచిత్తంబు నాదు। భాగ్యమింద్రాది దేవ
తా ప్రణుతిఁగన్న। నిన్నుశరణంబు వేఁడెదనీళ్లముంపు। పాలముంపుము వేయును
బలుకనేల॥ వ॥ అని హరిశ్చంద్రుండు సుతసతీసమేతుండై మహీతలంబునఁ జాగి
లిదండప్రణామంబులతిప్రేమంగావించి లేవక దీనభాషణంబులనన్యథాశరణం
నాస్తి త్వమేవశరణంమమ యనుచు ప్రార్థింపఁగొంత సేపునకు నమ్మునిదంతావళబా
క్కింత దయనిజస్వాంతంబునం గీలుకొల్పి శాంతభావంబు వహించుచు నారాజశేఖ
రుని మహాభావంబు మదిలో మెచ్చుచు నతనిశిరంబు కరంబున నెత్తి లేవెత్తుని యిట్లనియె॥

తే॥ నీవు చేసినదోషంబు నీక యుండె దీర్ఘరోషంబు మాకు నింతేసి యేల। మొగ
మునందున్న నీ దైన్యముద్రఁ జూచి । కరుణ జనియించెఁ గాచితి ధరణినాథ॥ క॥
ఘనుఁడవగు కతన నీ చే।సిన దుండగములు సహించి చేపట్టితి నే । మనుజేశ యిం
క నా చె।ప్పిన వాక్యం బొకటి సేయు ప్రియము దలిర్పన్। ఉ॥ శ్రోణిత లేశ నాయను
గుఁ గూఁతుల వర్ణన సేయ నొప్పున। ప్పాణసివుర్వబోఁడులను బల్లవపాణులఁ
జారుసైకత। శ్రోణులఁ గీరవాణుల మరున్మణివేణుల సర్వలోకక।ల్యాణుల నీకు ని
చ్చెదఁ బ్రియంబున వారిఁ బరిగ్రహింపుమా॥ క॥ నా పలుకుల్లంఘింపక। భూపా
లక వారిఁ బ్రీతి భోగినులను గాఁ। జేపట్టి మమత నేలిన। గాపట్యము లేక నిన్నుఁ గా
చెద నెపుడున్॥ తే॥ సూర్యకులవర్య నీ మనస్థయిర్య మెఱుఁగ। వలసి యూరక పలి
కినపలుకు గాదు। మాకు నానంద మొదవ సమ్మానవతుల। నాదరక్రియఁ దగఁ బెం
డ్లియాడవలయు॥ వ॥ అని యివ్విధంబునఁ బలుకు నమ్మునీంద్రు వాక్యంబు లమ్మహైక
ర్ణాంతపుటంబులకు నసహ్యంబులగుటయు నమ్మహీవల్లభుండుల్లంబునఁ దల్లడిల్లి
డిల్లపడి యెల్లవిధంబులఁ గపటకృత్యంబులు గల్పించి యిక్కట్లరిత పసి సేయును
పద్రవంబులా సాదింపక యిన్నైలవు దొలంగి పోవనీయం డేఁ గాంచిన దుస్స్వ
ప్నఫలంబు మిన్నక తొలంగ నేయనీ కౌశికునింగను.గొని॥ తే॥ క్షత్రియత్వంబు
వర్జించి సంయమీంద్ర। తగునె నాకిప్పుడీమాటలెతలవరింప। నంటఁ గారాని యా
న్వయంబకట యెట్లు। తెలియకీ మాటమీ రానతిచ్చితిరిట। సీ॥ అసిన విశ్వామిత్రుఁ
డవనీక శత్రునిగి నాకజనింపవీక్షించి పలికె। వివరించి చూడ భూవిభులకుఁ దప్పవు
ఘనతర నిరయదుఃఖములు ధరణి। నాథ రాజ్యాంతా నిరకాణియని పలుకు-సల
లితస్మృతివాక్యసరణి విన వె। కావున నా యాజ్ఞ నీ వెలివాడఁ జెగు రాకుబోఁడుల
దగవరించి॥ తే॥ పూజ్యసామ్రాజ్యసౌఖ్యసంభోగమహిమ। చెందుటయ బుద్ధి దీ
నికిఁ జింతయేల। నెమ్మిఁ బరలోకసౌఖ్యంబు నమ్మి నేఁడు। దొరకు లాభంబు విడుచు
వేఁదుఱు గలఁడె॥ ఉ॥ నేరవుసౌఖ్య మొందధరణీపయజీర్ణము బొందు నంచు
నాహారము మాని పెల్లొదవు నాఁకటి చే గృశమై చరించుటల్। సారవివేక షేతల
పఁజయ్యనని యెలదీఁగెబోఁడులన్। గౌరవలీలఁ గైకొను ముకాదనుమీమతి సం
శయింపఁగన్॥ తే॥ పసిఁడి మేడలలోన బూఁబాన్పులందు। బొసఁగనీ యిందువద
నల బొంది తేని। బొందితోడ నె జంభారిపురికి నను తం । ననఘవర్తనుఁడగు భవ
జ్జనకునట్లు॥ తే॥ అనిన మనుజేంద్రుఁడిట్లను మునివరేణ్య। మతులలాచార మెడలి యా
మానవతులఁ। గూడియుండుట వివరింప నోడవిడిచి। వదరుపట్టినయట్లపో త్రిదశ
వంద్య॥ తే॥ కులము దిగ దాచి యీ మాటలెతలవరించి। కాంచు గీర్వాణలోకసౌ
ఖ్యంబులొల్లి। బంతమున రాజ్యమైన వర్జింతు గాని। చలము కొని యెన్ని చెప్పినర

గుణమునిమువ॥ సీ॥ అనిమిషభూవర యట్లు గుఱుఁగాకనినిఁక నిరుగ నాడినమహా
దేవు వాన నీసర్వరాజ్యంబు నేఁటితోఁ బరిణించితడ యుకమాకిస్తు ధారవోసి। సా
మ్రాజ్యసంభోగ సౌఖ్యంబు మాకోర్కి నీకారణంబున నేఁడ దొరకె। గరిమఁ దో
రణములఁ గట్టుకకి తేవానిజనుల బంప - లయుసంతసమున తే వసుధ ప్రజలకుఁ
దగవానవాలు గాఁగ। నెలమినీయుఁ గుళ్ళీయకము చ్చేపన పు నాయు రైశ్వర్య పు
త్రపౌత్రాభివృద్ధిఁ బొందుమా చంద్ర తారకేశస్ఫాణ వెలయు॥ వ॥ అనటయూవ
శ్వాశ్వానిత్రమునకు విశ్వభరాకళత్రమునకిట్లనియె॥ మ॥ తగ మీయానతి నేయకం
బెను బశస్త - బైనపుణ్యంబులీ జగతింగల్గు నెవాకు బంధుగతపస్సా మ్రాజ్యసిం
హాసనంబు గుణ ప్రాభవలీలనెక్కి మిగులం బొల్పొ ది బహ్మర్షివై। దిగధీశ
స్తుతకీర్తిఁ గాంచినమహాతేజస్విఁ బీవారయన్॥ క॥ మీకోరిక సలుపఁగలుగుట। శ్రీ
కరబహుపుణ్యగతి చిరతరలక్ష్మిఁ జేకొనుటగాదె మునివర। యాకల్పము గాన
నేఁగృతార్థుఁడ నైతిన్॥ ఉ॥ శ్రీఁ దలిర్చుచుండ మునిశేఖర మొన్నటిదాఁకము
న్నామీ। రేలిన భూమి గాదె యిది యిమ్మనన్న న నేల క్రమ్మఱం బాలన మాచరింప
మణిఁ బాయక వాంఛ జనించెనేని భూ। పాలన నామనోరమణ సన్నిభ గైకొనఁడె
ల్లరాజ్యమున్॥ తే॥ తెల్లముగ మన్నవవృద్ధిఁ దెలియఁగోరి। పలికెదరు గాక మీకేమి
బ్రాఁతియస్థిరంబులైనట్టియీ మహారాజ్యసుఖము। లనినధరణీశుఁ జూచియమ్ము
నివరుండు॥ మ॥ నెలవింబాఱఁగ నవ్వుచుం బకె నా తత్క్షణించియి నేర్పు మాటలు
నెమ్మందఱసాగి రావు పెఱచోటం గాని భూపాలరా। జులలోన న్నిను సత్యవా
క్కుఁ డంచు జెప్పఁగా నజ్జగం। బులయందున్నవి నమ్మ దుమ్మప్పలు కిదాఁ
బొంక వ్యయ్యేని పట్టునన్॥ సీ॥ ఇనవంశమున్న నీవిచ్చెదనని పలికి జాఱనాడఁగ నీకుఁ
జనునె యిపుడు। మిన్నక చవని యీవనిన్ని తిథ్యాలాప శీలతా రతుఁగాఁగఁ జేసి
కాని। నృపుఁడు పలికితి వాస్తిమీ రేగఁడెననుబోయెద మాటలు వేయు నేల। యని
పలికి చూడంగ నావేళఁ జంద్రమతి క్రాంత భూకాంతు దిక్కుఁ జూచి॥ తే॥ తపసి
గావించుక పటకృత్యంబు లనెడి। యురులఁ దగిలితిమిఁక నేల యొండు తలఁపు। లేమి
పలుకంగఁ జూచిన భూమిరమణ। బొంక దొరయని ధైర్యంబు పూనవలయు॥ క॥
మీరిఁక నేమియుఁ బలుకక। ధారుణి యంతయును గాధిసుతునకిచ్చుటన్। ధారా
పూర్వకముగ నని। వారితమతి నానతిందు వసుధాధీశా॥ క॥ మితభాషణుండు సం
భృత। విత తార్థ - చయుండు నగుట వివరింపఁగ నూ। నృతసంపదయును వితరణ।
చతురతయును గోరికా దెసజ్జెఁడె .దున్॥ చ॥ మనుసుహృదయో చన్ననృపముఖ్యు
ల నేకులు చచ్చ చేసినన్। జనవర వారిలోన విలసన్నుతిపారగులెవ్వరైన సొం। పునఁ
దమ వెంటయుంటిమొన మోపఁగఁ జాలిన యంత మేరయుం। గొనిచని కీర్తి రాత్రి

ముకోటికి నీమియిల దానమిచ్చుచోన్॥ క॥ భూమితల మెల్ల నాయా। వామనవ
టుమూర్తికై యవనజాక్షునకుం। బ్రేమంబున బలి యొసఁగఁడె। యామరితతువి
తరణక్రియాదీపితుఁడై॥ ఉ॥ ధీనిధియైన విప్రునకుఁ బ్రీతి సులీల ధరిత్రి యొక్కెడన్। జే
నెఁడు మేర యిచ్చినఁ బ్రసిద్ధయశస్థితి వాఁడు పూనియుం। భోగధివేష్టిత క్షితివిభుత్వ
ముమీరఁగఁ గాన యేలు భూ। దానముఁ బోల లేవు మఱి దానము లెవ్వియు మానవే
శ్వరా॥ క। దశ దానంబులలోపల। పెశదాధికమహిమ నొప్పు వేల్పులలోనం। బశు
పతిగతి భూదానము। వశమే తత్ఫలము తెలిసి వర్ణింపంగన్॥ క॥ వసుధేశ పా
త్ర దానం। బొసఁగంగాఁగ లేమి కుర్వీచక్రం। బసదృశ వితరణమహిమం। బెసఁ
గంగా ధారఁ బోయుఁ డెలమి దలిర్పన్॥ వ। అని జనహృదయానుకూలంబును నఖి
లభువనభవితదయ శోభాలంబును నిత్యసత్యాలవాలంబును గాఁ బలుకు నన్నీలవే
ణీవాక్యంబు లాకర్ణించి యమ్మహీకాంతుండు సంతోషితస్వాంతుండై॥ క॥ ఆ
హా యీ సతివిహిత। వ్యాహారము లెంత యొప్పె ననుకూలవరా। రోహా లింగలిగినఁ
బతులకు నూహింపన లభ్యవస్తువొకటియుఁ గలదే॥ క। తన చేయు ధర్మమునకు
ను। మనమున వేఱొండు తలఁపు మానిప్రమోదం బొంగఁ గూడ మెలఁగ నేర్చిన। త
నుమధ్యయె వాని పాలి దైవంబరయన్॥ వ। అని పలికి తూర్ణంబుగ సువర్ణకలశం
బులఁ బావనజలంబులు దెప్పించి దేవబ్రాహ్మణక్షేత్రంబులు దక్క దక్కిన ధాత్రీ
తలంబు సర్వంబును మహామహేశ్వర ప్రీతిగా మీకు సమర్పించితినని యేర్పడం బ్రి
యపూర్వకంబుగాఁ గౌశికునకు ధారవోసె న య్యవసరంబున॥ సీ॥ సాంద్రసౌరభ
ముల సకలదిక్కుల యందుఁ గురిసెను మందారకుసుమవృష్టి। దివినాది తేయవాది
త్రనిఘోషము లర్ణసౌఖ్యంబులుగఁ బబరె। గంధర్వగానముఖ్యాక్రియా
సహితంబు లప్సరోనృత్తంబు లతిశయిల్లె। సంక నరుంధతీహృదయేశుఁ డెజయిం
చున నభోవాణి వాక్యములు చెలఁగె॥ తే॥ నపుడు గాధిసుతుండు ధరాధినాథుఁ।
జిత్తసమ్మదమొదవ నాశీర్వదించి। వింతగా వించి దుగ్ధాబ్ధివీచికాస। మానవాఖ్యా
పరంపరా మహిమ వెలయ॥ వ॥ అనిన విని కౌంతేయాగ్రజుఁ డటమీఁద విశ్వామిత్రుం
డెఱింగింపుమనుటయు॥ మ॥ కరహాటాంధ్ర కళింగ వంగ రమణీ కర్ణాట పాంచాల
బర్బరహంసీగమనాలతాంతశరసౌరాష్ట్రాంగ కాంభోజ ఘూర్జర సౌవీర
విదర్భకోసల పయోజాతాననాదర్పకా। కురు కాశ్మీర మరాటలాటవిలసల్లో
క స్తనినృత్యమథా॥ క॥ మందర పర్వతధీర పు। రందర విభవాభిరామ రతిరమణ కన।
త్సుందర కైలాసశర। త్కంధర సంకాశ విమల కమనీయయశా॥ స్రగ్విణి॥ లింగ
మాంబాను తాలేలి హొన్నెకపా। దాంగదధ్యానలీలాత్మ గాంగేయుగ। ర్వాంగ
నానతక్ష్మాహరి జిహ్వాస్థలీ రంగ సారంగదృగ్రాజిమీనధ్వజా॥

౧౮౫ * ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్రకౌండిన్యమునిచక్రవర్తి గోత్ర సకలసుకవిజనానీకమిత్ర జేచర్లామాత్రకుమార వినయవివేకవిద్యాలంకారశంకరకవి నామధేయప్రణీతంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము. *

శ్రీరస్తు.

శ్రీకంఠాయనమః.

హరిశ్చంద్రోపాఖ్యానము - తృతీయాశ్వాసము.

శ్రీమహనీయప్రాభవ! హేమాచలరాజధైర్య హితబంధుజనస్తోమా మరధాత్రీరుహ! భామాజనపుష్పభల్లబాచయ యెల్లా॥ వ॥ ఆకర్ణింపు మఖప్పాండవాగ్రజునకు మార్కండేయుం డిట్లనియె॥ క॥ ఆపగిది గౌశికుఁడు మహీపతిపీడొనరుచు మునికులేశ్వరుఁ డరిగెన్ భూపాలకమణి యునయోధ్యాపురమున కేగి సముచితస్థితి నుండెన్॥ ఉ॥ అంత నవ్వాడు కౌశికమహాముని యుంగృతకాల్యకృత్యుఁడై ప్రేమదలిర్పశిష్యజనబృందము గొల్వ వసుంధరాధిప గ్రామణి పూనిబోలకసమకట్టు నా పాడుము రాత్త్మలో పలన్ వేడుకనగ్గడించుచును వేడలనయోధ్యకువచ్చెం జెచ్చెరన్॥ సీ॥ వచ్చి సర్వంసహావరుఁ గాంచి దీవింపనత్యంతభయకంపితాంగుఁడగుచు గద్దియడిగ్గి భూకాంతుండు సాష్టాంగదండప్రణామంబు తగనొనర్చి మణికుంభపూర్ణనిర్మలజలంబుల నర్ఘ్యపాద్యాదులిడి మధుపర్కమొసఁగి సకలవైభవముల సామ్రాజ్యసింహాసనాసీనుఁ గావించి యుతుణంబు తే సచివసామంతకింకరజనులఁ బ్రజల వేగ రావించి వారితో విశదవాక్యసరణిఁ గౌశికునకు మహీచక్రమెల్ల ధారవోసిన చందమంతయును జెప్పి॥ క॥ లోకములకెల్ల నేలిక యీకౌశికమౌనివర్యుఁ డీతని పదనాళీకములు గొల్చి యుండుఁడు ప్రాకటతాత్పర్యమున యభక్తులు పొదలన్॥ తే॥ సుతసతీయుక్తముగ నేను ధృతిదలిర్ప విపినభూములకేగెద వేడ్కననిన నధికశోకాతురులై వారలవనిభర్త నడుగుచవ్వుల కెరఁగి యిట్లనిరి బెదరి॥ ఉ॥ సల్లలితప్రతాపఘనసత్యవచో [illegible] వాకలాపమీ చల్లదనంబునం బ్రదికి సమ్మదమొందఁగనేటిదాక నేమెల్ల
ఘనోంతంబులు నహీనతఁగలఁగ [illegible]

నుంటిమి యేవుచూవు మునీ॥ క॥ దారుణశార్దూలంబమునను సారంగములట్లనము విచారింపక యీక్రూరజనకునప్పగింపఁగ। నేరూపున బుద్ధి వొడమెఁ గృపవదలి నృపా॥ సీ॥ పంచిరోమాగ్రపల్లవారుణజటాపటలంబొ పాండుభసితత్రిపుండ్రకంబొ లాలితరుద్రాక్షమాలికాజాలంబొ హాటకసారంగచర్మాంబరంబొ సురుచిరస్ఫటికాక్షసూత్రవితానంబొ ముండితదండకమండలువులొ మహాసిద్ధజపహోమములుమంత్రతంత్రంబులొ తరుణాద్ర్యాంకుర స్తబకచయమొ॥ తే॥ తపమొ సంతతమౌనముద్రావ్రతంబొ కందమూలంబులొ వ్రతోపకరణచయమొ। మడ్కృలనెపాయుకుండు సంయములకేల। వసుమతీనాథసామ్రాజ్యవైభవములు॥ ఆ॥ ఇతని చిత్తవృత్తి నెఱిఁగి మేమీరీతిఁ గొలుచువారమధికకోపియితఁడు। విహిరికలవరేవ్యామీ వెంటఁదోడొకొని। యరుగవలయు మమ్ముఁగరుణననిన॥ ఉ॥ తోయజగర్భతోడఁదులఁదూఁగఁగనొప్పెడు పుణ్యమూర్తి గాధేయుఁడు మీరలీతనియుద్దీపమహాత్మ్యమెఱుఁగలేరు గాఁ। గేయవసుంధరాధరము గెంటిన గెంటును మర్త్యులు సన్నుతాత్మ। మేయతపఃప్రభావమున మిక్కిలికోపి మునీంద్రకోటిలో॥ తే॥ బ్రతుకవలసినఁ బ్రతికూలభాషలుడిగి। వాదు మదీవిననదువు నన దప్రఁడనుచు నుచితభంగుల వారలనూఱడించి। మనజనాథుండు మునిశిఖామణికి మ్రొక్కి। చ॥ వినయము కోడఁ భూప్రజలు వేయువిధంబుల సేవసేయఁగాఁ। మునికులముఖ్య వైభవసమున్నతి రాజ్యము సేయఁడింకనేఁ। జని యెదనన్న లేనగవు సారెకు వానంపకజ బుధ। జననమునొందనిట్లు సంయమివర్యుఁడ వార్యవైఖరిన్ చ॥ ఇలకునధీశ్వరత్వము వహించిన నాకు ధరించుటొప్పుఁగా। నలబడి నేగు మీకు విషయ సహనము లేటికిఁ దాల్పనిందునిర్మలమతి నంచు నాత్మననుమానము లేక తదీయరత్నభూ। షలు నిఖిలంబు గైకొని యొంటియ్యాననిదన యుచితవృత్తివై॥ తే॥ త్రైకొనినఁ దాల్మి కలఁగ భూకాంతుఁడవుడు। సుతసతీయుక్తుఁడై గాధిసూనుపాద। పద్మయుగళికి మఱి యనుభక్తిమ్రొక్కి। పురము వెల్వడియల్లన నరుగు నెడను॥ సీ॥ త్వరితబన్నెత్తెఁ గూడఁ బఱతెంచి యుల్లసనలుకజనింపసంయమివరేణ్యుఁ। డల వాడు నినుమేము యజ్ఞార్థమడిగినధనము సీమీఁద నేయునిచినార। మా విత్తమీయక పోవంగఁ జూడ నిది యవివేకములోని చేతలంప। ధరణీశ మఱచినఁ దలఁపింపవలదె యన్యద్రవ్యమునకు దురాశయేల॥ తే॥ ఋణము దీర్పకయుండుట గుణముకాదు మంచివారికి మది వివేకించి చూడ। నందులో పలమిగుల బ్రాహ్మణుల సొమ్ము నపహరించిన బ్రాపించునఘంబు। క॥ భూవల్లభ మును ధరణీ దేవునకొడఁబడిన స్వాపతేయముపిదప। వేవేగనీకయుంకిలి। గావించినఁ దలఁప స్థానీ కల్మషములొదవక। తే॥ ఎఱుఁగకొదవించె నేనియు నినకులేశ। విశ్వదత్తాపహార్య

ణము ద్విశ్వాసనకు। జాలగల్మష మొదవు సంశయము లేదు। మఱచి సర్వంబుఁ బ్బొసఁగ
ఱపెకు నన్నే। చ॥ అనిన నృపాలుఁ డమ్మునికులాగ్రణిపట్లై దుష్క్రూరవాక్యముల్ పసికర
ముష్టి యూత్మఁ గడు వేదనఁ బొందు మనోమహాత్మ్య మ। ధ్ధుపతర రాజ్యసంపదలు దా
చ సర్వమునీకు నిచ్చితిన్। వసివివహింపకిట్టు దగు నాయపరాధము లెన్న మాటికిన్
। చ॥ ఉడుపతిమౌళి మూర్తి నవసి యొండు దలంపుబుమాని భక్తిని। యుడుగుల గొ
ల్చి కీర్తి మహిమాఢ్యుఁడ నయ్యెద నంచు నున్న నా। యెడ హృదయంబులోఁ గృప వ
హించిత పోధనవ్య సారెకుం। బెడదలు చుట్టి యిప్పు బహుఁ బెట్టక యుంటి టంద్ర
ష్టిబాంచుమీ॥ వ॥ అనిన బాలకురంగంబు నాలోకించు నాభీల శార్దూలంబునుం
బోలెన మ్మునిశార్దూలంబు రోషాకారంబు వహించి యమ్మని వదలించి యిట్ల
నియె॥ తే॥ నెయ్యమునఁ దొల్లి నీవు మాకియ్యకొనిన। ధనము వేఁతినిట్లాడఁదగునె
నీకు। సత్యవాచాధురీణత జరుపె దేని। విత్తమంతయుఁ దెచ్చి వేవేగ నిమ్ము॥ క॥ ఇల
బూన్వ ద్రవ్యమునకు। నెలవుగ నిచ్చితివె జము చెప్పుము నిమా। టలు నేటిదాఁక
సన్నుతంబులు బహరయువు నేడి దేల బొంకఁగ నీకున్॥ చ॥ అనుటయు మేదినీరమణుఁ
డా మునివర్యుతలం పెఱింగి నె. మ్మనమున ధైర్యసంపదలు మాటికిఁ బాదుకొనంగ
జేరి వం। దన మొనరించి యో మునిజనస్తుత యిప్పుడు జోకఁ జేసి మీ। ధనమొసఁగం
గలేని పరితాపమునన్ మిము ట్లు పల్కితిన్॥ క॥ సంశయమేటికి యోముని। వంశా
గ్రణి యిచ్చెదన్ భవద్విత్తము నేఁ। ద్రింశద్వాసరములకహ। మాఁశుఁడు చం
ద్రుండు సాక్షి యట్లీకున్నన్॥ సీ॥ కొంచక మము విక్రయించి నైనను మీధనంబుఁ
గైకొనుఁడు సర్వంబు వసన। నట్లు కాకని మానవాధీశు వీడ్కొని యరిగి సత్వరగతి
మరలి వచ్చి। యుర్వీశ పౌఢమెనా కొక విచారము సముపార్జితంబగు విత్తమను
దినంబు। నన్నపానమ్ముల కై నీవు వెచ్చంబుఁ జేసిన నంతయు మోసమరయ॥ తే॥
ననుచుఁ దన శిష్యవితతిలో నధికకోపి వివిధ మాయాప్రకార ప్రవీణబుద్ధిఁ। బహువ
భాషణుఁ బిదప నుభయద చరితుఁ। గరిన చిత్తుని శరుని నక్షత్రకునిని॥ వ॥ అనంగా
నికదియుం బిలిచి తదీయకర్ణంబునఁ గొన్ని కపటక్రియావిశేషంబు లుపదేశించి నీ
వీన్నృపతు వెంట జని యాయా నెలవులం గూడంబెట్టిన ధనంబు సర్వంబు
నువ్యయంబు సేయనీయక ప్రియంబు దక్కి రయంబునం గైకొనుచు రేలు నుంబగ
ళ్లు నంబాయక నిరంతర పథపరిశ్రాంతులం గుందించియు క్షుత్పిపాసాపరవశ
త్వంబు నొందించియుఁ దాల్మి దూలించియు దైన్యంబు గీలించియు గాంభీర్యంబు
వదలించియు ఘనతర క్రోధంబున నదలించుచుఁ ద్రింశద్వాసరంబులకు నిరవశే
షంబుగ నితం డొడంబడిన ధనంబుఁ దెమ్మని నియమించి యమ్మహీపాలు నాలోకిం
చి॥ తే॥ ఇతని మీవెంటఁ దోడ్కొని యేగి భక్తిఁ గొనలు సాగంగ నసఁగ నఁగొసిన

యట్లు కనుఁగొనం దగు రాయాసమునకునోర్వ । లేఁడు సౌఖ్యంబుజరపుఁడీ నేఁడు
మొదలు॥ ఉ॥ అనినక్షత్రకునప్పగించి నృపముఖ్యానన్నమదుర్భరిలో । ఘనదైన్యం
బునమాల్కి వెంటనడుగంగాసీనునీ వేవిధం । బునయావిత్తముజోకఁజేసెదవు తెప్ప
ల్లి అఁదవ్యంరి యల్లనాక్రాంతమొయుగఁ జెప్పఁదగునీలాగున్నిరీక్షించెదన్॥
ఉ॥ ఊరకదీనతం బారయకోధరణీశ్వరయింక నైన రాకూరిమికూఁతులంగమల
కోరకవిస్ఫురణాపహాసివ । ఝోరమహాభారసంచలితసూక్ష్మతమోదరులన్వరిం
చివి । స్త్రావిశేష రాజ్యరమసర్వమునిచ్చెదఁబూనునావుడున్ । వ॥ వనజాతాస
నధీనధీవినఁడుదేవ బ్రాహ్మణక్షేత్రముల్ । వరిలే వేమియుయాఙముస్నైవిహరిం
పంచత్ప్రిదేశంబులన్ । ధనమార్జించిరయంబమీఋణముసత్యస్ఫూర్తిన్మైఁ
దీర్చెదన్ । ననుబల్మారు మిన్నకేమిటికిసంతాపంబుఁబొందింపఁగన్॥ తే॥ దయ
మనంబునఁదలఁపకతలఁచితలఁచి । వట్టికుచ్ఛితములుపన్నివలదుమన్ము । వెతలఁ
బెట్టగఁదగిసాగివెడలుఁడు । కికుకపాలింపుఁడేనుమీకింకరుండ॥ క॥ అసికౌశిక
నాడబడఁజె । ప్పినరేశ్వరుడనిగరాత్మఁబెంగొనుధైర్యఁ । బునమతిఁయేమియు బ
లుకక । వనితానుతసహితుడగుచువనభూములకున్॥ చ॥ మునివరుడుంచి నేళ
కులముఖ్యునిన్నిమరలచి త్తశుద్ధికిన్ । మనమునబాపురేయనుచుమస్తకమూచుచు
దానయోగ్యకుం జనినయమాగన్ శీలతబజాపరిపాలనమాచరింపస । జ్జనతతు
సత్యకీర్తిప్రియసంగతోనియమించిచన్యాన్॥ వ॥ పురంబువెడలియద్భశ్యా
కారుండై ధారుణీశ్వరు వెనువెంటఁదరలిచనుచునతండరుగు తెరువునతిదుర్గ
మంబుగాభీషణపాషాణకంటకానేకవల్మీకతరుపుంజంబులునిర్మించియునెట్టు
కొనితీవ్రాతపంబుగాయునట్లుగానుష్ణకిరణునిగట్టడచేసియు వాపీకూపతటా
కపద్మాకరతరంగిణీహ్రదవ్రాతంబులుశుష్కభూతంబులుగావించియు దుస్త
రతృష్ణాధాతురత్వంబునుజెందినవన్యంబులగుఫలంబులుగొని భక్షింపంబోయిన న
త్యంతతిక్తంబుగాఁజేసియు నిరంతరభయంకరంబులుగా దుష్టమృగసముత్క
రంబులంగల్పించియుఁదయస్వాంతుండై బహువిధంబులనునంతరాయంబు
లొనర్చుచుండెనత్యవసరంబున । సీ। వదలిక్రొమ్ముడివీకివాడిమాల్యంబులు వే
మాఱుమూపుపై వ్రేలియాడ । నీరముల్గాఱుచోనెడలేమినుత్తరీయాంచలములు
కంటకావృతముగ । ఘనతరాతపముచేఁగందినమైదీఁగనవిరళఘర్మబిందువ్రజము
వాడమ । సోనలైసాజరాశ్రుజలపూరంబులుపాలిండ్లపైదిగిపాఱుచుండ॥ తే॥
నందనునిఁజంకనిడుకొనినడచినడచి । యలసియడుగొకయామడైయరుగుదెం
చు । చంద్రమతిఁజూచియాహరిశ్చంద్రనృపతి । యుల్లమునఁజింతవొంతయావు
ప్పతిల్ల॥ సీ॥ భాసురమణిమయప్రాసాదనిశ్రేణులెకగంగనోపదీయుండువదన ।

కోమలశశికాంతకుట్టిమ స్థలముల మెట్టఁగనోపదీ వెలఁది యెఁగఁబోఁడి। మందిరా
రామ సీమాసమీపంబుల విహరింపనోపదీ పిన్నమొల్లి। పోషితనవకీరపోతంబుఁ
గా గేలఁ ధరియింపనోపదీ హరిణనయన॥ తే॥ నగము లేరీతి వారోహణంబుఁ జేసె।
ముని సియే చూడ్కి గమసించి ముదిపనేల। భయదకాంతారభూముల నెబ్భంగిఁ
దఱిసి కొడుకు నేచందమున నెత్తుకొనియె వచ్చె। సీ॥ తుమ్మెదగమి గెల్చు ధమ్మిల్ల
బంధంబు చెదరి కుంతలములు చిక్కువడియె। శశిబింబకాంతికి సదనమై కనుపట్టు
వదనపద్మము వసివాళ్లు వాడె। క్రొక్కారు మెఱుఁగుఁ గైకొనని తనూవల్లి నిబిడాత
పంబు చేసి బాగు దూలె। కెందమ్మి పూరేకుల గెలువఁగ నూహించు మృదుపాదతల
ములు మిగులఁ బొక్కె। తే॥ పచ్చిపగడంపుఁ గెంజాయ పగటు మోవి। పరిబిఁట
లు వాఱు విభ్రమము గతిఁ గె। తరళనేత్రకు నాసిమిత్తముననకట। యవిరళంబైన
యాయాస మావహిల్లె॥ వ॥ అని చింతాక్రాంతుండై కాంతారత్నంబు నూఱడిం
చుచుఁ గరాంబుజంబు నవలంబంబుగా నొసంగి నిజభుజాపీఠంబున గుమారు
నినిడుకొని ధైర్యంబు మాత్రంబున జెదరనీక చనుచుండె అంత॥ తే॥ దీనగతి లేని
బడలికఁ దెచ్చుకొనుచు। కపటవర్తనుఁడైన నక్షత్రకుండు బెట్టు నిట్టూర్పుఁ బుచ్చు
చు మిట్టిపిట్టు। నేలఁ గూర్చుండఁబడి మహీపాలుఁ జూచి॥ చ॥ అలసితి నింక నొక్క
యడుగైనను నేనడువంగ నోపమైఁ। గలయఁగ ఘర్మబిందువులు గ్రమ్మెఁ బదంబు
లఁ బొక్కులు బ్బె శీ। తలసవిధక్షమారుహవితానము నీడకు నన్నుఁ జేర్పు భూత
ల పతిముఖ్య దేహమున దాహభరంబు జనించె నెంతయున్। తే॥ నీకు మత్పాత్ర
రక్షావివేకమాత్మ।న భవించిన యేని విశ్వంభరేశ। మేటిజవమున నరిగి యెచ్చో
టనైన। విమలజలములు దప్పికి వెదకి తెమ్ము। సీ॥ అని మహీకాంతుఁ డత్యంతదు
ర్వారచింతాపరంపరాక్రాంతుఁడగుచు। జనపదంబైన గోష్ఠంబైన నొక్కటి వెద
కి చేరక యుండవిఘ్నమయ్యె। మునికుమారకుఁ డింకమూరెఁడు మేర యొండడవలే
ననుచు నట్టడవిలోనఁ। గదలక యున్నాఁడు గడుఁ బ్రమాదము పుట్టె పథపరిశ్రాం
తి మెబ్బంగి నణఁగుఁ॥ తే॥ బైతరువు కానఁగాఁగ నీబ్రహ్మచారి। నేలతోడ నెపంపె
మునీంద్రుఁడకట। యేమి ప్రాప్తించునో యింక నీశ్వరాజ్ఞ। గడవచ్చునె యెంతటి
ఘనునకైన॥ క॥ అంతల్లడించుచుండఁగ। ననకులవల్లభుఁ జూచి యిట్లను హృద
యంబునఁ దాల్మి కలిమి వోడమఁగ। విని యోక్తులఁ జంద్రమతి వివేకస్ఫురణన్॥ మ॥
పరవద్యస్థిరసూనృతోక్తిరచనానిర్నిద్ర ధాత్రీతలే। శ్వర నక్షత్రకుఁ డింతయుం
ప ఫలేఁ దీవ్రంబైన యెండం దనూస్ఫురణం బెల్లనడం గెంక నడవం బ్రొద్దేమి యున్
లేదు భూ। సరబింబంబు పరాబ్ధికిం జని యెఁగెఁ జాయల్వడం బింపఁగన్॥ తే॥ ము
నికుమారుండు డస్సిన మోసమగుఁ। బెంపు దూలంగ నింక నడపింపరాదు। భూ

త్రకునినైన విడిచి నక్షత్రకుని| నెలమి రక్షింపవలయు నేడిచట నిలిచి॥ ఉ॥ శీతల
నిర్మలాంబుకణసేచనకృత్యములాచరించి ధా| త్రీతలనాథ యాఁకటికిఁ దిదిస్వ్యో
నిపండ్లును బెట్టి పల్లవ | వ్రాతవినిర్మితవ్యజనవాయువులల్లన సోఁకధీర తాపస్వ
తమతి నిష్కభజింపఁదగ వీశపరిశ్రమముఁ జేయుఁడీ ననిన్॥ చ॥ అనవుడు నట్లకాక యని
యమ్మనుజేంద్రుఁడు నెమ్మనంబునన్|మునిసుతరక్షణప్రవణముఖ్యకృపావిభవం
బున నటికిం| బెనఁగొని నీటికందువ యభీష్టమతి న్వెదకం దలంచి కా| ననతరువీ
ధులం గలయ నాలుగు దిక్కులు చూచుచున్నడన్॥ వ॥ వెనువెంటం దోలి యాదృ
శ్యాకారుండై చనుదెంచు విశ్వామిత్రుండత్యంతకోపాటోపంబున నమ్మహీపతి
కి ననంతరాయంబులాపాదించు నుపాయంబు నిజస్వాంతంబునం జింతించి దంతఘా
తకుండను నొక్కనిశాటుఁడు దనమాయాపాటవంబునం గల్పించి యానక్తంచ
రునకిట్లనియె॥ తే॥ తపసి యడపరార్ధిగ్రుంకున్నంతకు ద్రిశంకుసుతుని మాయలఁ
బెట్టి యుచ్చాటింపి| దారుణంబైన యల్ల బేతాళవటము| క్రిందవసియింపఁబను
ప మీరేయుఁడు తని| ఉ॥ హాలహాలానలప్రతిముఁడవ్వటభూజమునందునున్న బే|
తాళుఁడఖర్వగర్వమున దైవతకోటులనైనఁ బట్టియా | భీలగతి న్వధించు నని పే
ర్కొను మర్త్యుల నేమి చెప్ప శా | దూలము జింకలం బోదివిత్రమచు విధంబునఁ
ద్రుంచు మగతన్॥ వ॥ కావున నీ ప్రయోజనంబు సమకూర్చుమనుటయు మహాప్ర
సాదంబని యాక్షణంబ॥ సీ॥ రవ్యభూతిత్రిపుండ్రములలాటంబున మహితరుద్రా
క్ష దామంబులఖుతి| విమలసారంగచర్మముకటీరంబునఁ బాటలఘనజటాపట్ట
మౌళి| సురుచిరస్ఫటికాక్షసూత్రంబు కరమునఁ దరుణదర్భాంకురతతులు శ్రవే
ళ్ళ|నవకంపుఁ గాశ్రమకుండలములు వీపలబొందు గానదరబంధంబున డమఁ॥ తే॥
జెలువు దీపింప భానుమండలముతోడ|దన తనూదీప్తి వితతిమంతనములాడ| గప
టవృద్ధతపోధనాకారుఁడగుచు| మానవాధీశుఁడరుదెంచు మార్గమునను॥ వ॥
మనోహరతపోవేదికాగ్రంబున వ్యాఘ్రచర్మాసనాసీనుండును సమీపవిన్యస్త
దండకమండలుండును ముకుళీకృతనేత్రకమలుండును మిథ్యానియమజపధ్యా
నతత్పరుండును నై యుండుటయు మార్గవశంబున వచ్చి కనుంగొని యమ్మహీవ
రపుంగవుండు నతనినికపటంపు మౌని కాఁదలంచి వినయపూర్వకంబుగా నమ
స్కారంబాచరించి కోరకితకరసరోరుహుండై యిట్లనియె॥ చ॥ విలయకృశానుతు
ల్యమగు వేడిమినీ నిబిడాతపంబుచే| కిరి తపియింపఁజేయ నతిఖేదమునొంది దేశరీ
రమెల్ల మీ లలితకృపావలోకనములన్ననుగన్గొని చాపనంబుచే| తలముగఁ జేసి వ
త్సలతదద్దయు బీశినచగ్రహింపరే| ఉ॥ ఓ ఋషివర్య దుష్టమృగయూథసమన్వి
తనిర్జనస్వకానం| తారములందు మీ గమపథంబుల దిమ్మరి తప్పి తాకనౌ|

దారవిశేషపుణ్యమాకతంబునఁ బావకపాదపద్మముల్। చేరఁగఁగంటినొక్కట ద
రిశశేకితిక్న్యుడనైనవాఁడుక్॥ తే॥ పెద్దయును బ్రొద్దునకు నేత్రబిసరుహములు
విచ్చి భూప్రసంజ్ఞఁ జేసి భూవిభుని దిక్కుఁ జూచి మాయాపరిజ్ఞానసురుచిరో క్తి మ
హిమ సిట్లను బ్రహ్మక్షమానికరణి॥క॥ ఎంతయు బడలితి పథ। శ్రాంతి మహాకాం
త పెంపు సడలి భవద్వృ। త్తాంతం బంతయుఁ దెలిసితి। మంతర్వీక్షణక శామహ
త్వమువలనక్। సీ॥ సాంద్రకీర్తి ప్రభఁ జక్రవర్తిత్వంబు గనిన హరిశ్చంద్రమనుజప
తివి। నీవు ప్రదాతవై యఖిలరాజ్యము నొక్క తాపసవరునకు ధారవోసి। యతనికి
మున్ను సుఖార్థమిచ్చెదనని పలికినవిత్తంబు పడయఁగోరి। పురము వెల్వడి సతీపు
త్రయుక్తుఁడవై వారణాసీపురికరుగుచుండ॥ తే॥ ధనమునకుఁ గాఁగ నీమీఁద దప
సియాజ్ఞఁ బైతనువు వచ్చి మునితనూభవుఁడు నొచ్చి। ఘనపిపాసాతురుండైనఁ
గాంచి బెగడి। వచ్చితివి నీరు వెదక భూవరలలామ॥ వ॥ అనుటయు నత్యాశ్చర్యంబు
నం బొంది హరిశ్చంద్రుఁ డతనికిఁ బునఃపునఃప్రణామంబు లాచరించి మహాత్మా నీ చర
ణారవిందంబులు సేవించిన తత్కరతఃణార్థంబు భవదీయాశ్రమంబున నేఁడు వి
శ్రమించెద ననిన ఋషి యిట్లనియె॥ ఉ॥ ఈవనవీథుల న్వెదకి యేన జలంబులఁ దెచ్చు
నంతకుక్। జీవము నిల్పనోపఁడల సెక్ మునిపుత్త్రుఁ డుదప్పిఁ జెందితే। జోవిజితా
శగా నాకపయశోదురితంబులు రాకయుండ మీ। పావనకుండికాజలము పారక్స
పారఁగఁబోయఁగాఁదగుక్॥ చ॥ అనవుడు మందహాసమున నకపటాత్ముఁడు భూ
మిపాలుతో। నని యెదినేంద్రవంశజ రహస్యము నన్మునివృత్తిపూని కా। ననములను
స్నమా నెలవు నన్వపియింపఁగ రాదు మీకు నె। మ్మనమున మాకపాయము గుమాని
సులంగనుఁగొన్న దాసినక్॥ మ॥ సలిలంబల్పము మాత్రమున్డలుపులో సర్వంసహా
ధీశత। జ్జలపానంబున మానినందనున కేచందంబునం దీఱెకక్। దలపై పర్వినదప్పి
యిప్పలుకు దాఁదరింపంచినం బుద్ధి నే। తెఱియం జెప్పెద నీటికెందు వమనోద్దేశం
బు మోదింపఁగక్॥ సీ॥ విను మిచ్చటికిఁ గూఁత వేటు దూరంబునఁ గలదొక్క హ్రద
ము నిర్మలజలంబు। తత్తీరభూమి విస్తారశాఖల చేత విలసిల్లు నొక వటోర్వీరుహం
బు ఫలపత్రకలత్రనతత్రకసహితుఁడై యల్లన సల్లన చటికరిగి। మార్గపరిశ్రాం
తి మానునట్లుగఁ బడుఁ పానంబొనర్చి యా పాదపంబు॥ తే॥ క్రిందవసియింపు మీ
రాత్రి నృపవరేణ్య। యుచటు దక్కఁగ నీకు వస్యప్రదేశ। మిరవుగాదని చెప్పి యుద్వ
శ్యుఁడ వ్యగ్రపటసంయుమీంద్రుఁ డొనవక్త్రంచ గందు క ఆ యెడ నానాపక్షిని। కా
యములు కిశోరయుత మృగామేఁతలకుం బోయిన విపరలి వచ్చికు। లాయంబు చే
రెఁగల్లకలధ్వను లెసఁగక్॥ క॥ మసజపతి పొందు దుఃఖము। గనుఁగొనఁగాలేక చ
నైన క్రైవడిఁ జని యెం। దనకిరణనికర మొయ్యో। గ్యనమణు మచుఁ దపనబింబమ

రాంబుధికిఁ॥ సీ॥ కందరపటలసంకాశంబులగు నంధకారములు ఘోరముగఁ బట్టె దిశల। వ్యోమసీమం బెల్లఁ దామసమై తారకస్తోమ మొప్పెం డిశోభాసపాదలై। విరహాగ్నిశిఖలచే వేఁగి రథాంగపరంపరల్ మిగుల దుఃఖింపఁ దొడఁగె। భీకరానేకవల్మీకరంధ్రంబులు వెడలి చరించె దర్వీకరములు॥ తే॥ పెల్లు ఝిల్లీవిరావము ల్వికటటిల్లె। మిగులఁ దలఁచుగ ఘూకము ల్మెలఁగి యాడెఁ। బిడముగ శాకినీ డాకినీ పిశాచ భూత బేతాళ సంచారములు సెలంగె॥ వ॥ ఇట్టి భయంకర నిశాసమయంబున నమ్మహీరమణుండు కర్కటపటల పోధనుండు చెప్పిన వటవిటపి చక్కటికిం జనసమకట్టి పట్టిందని భుజంబునం బెట్టుకొని నత్పుత్రకుని వీఁపునఁ గదియించి చంద్రమతిం జెట్టఁబట్టుకొని నిజభుజాదండమహోగ్రమండలాగ్రప్రభాపటలవిరళీకృతదుర్గమమహాగ్రాంధకారుండై చనిచని॥ తే॥ మత్స్యకచ్ఛపభీకరమకరనికర। సంకులంబును వన్యేభసలిలపాన। గళగళధ్వానపూర్ణదిక్పథము నైన। హ్రదముఁ గన్గొనె నదనదుకట్టె దురనృపతి॥ మా॥ తోరములై వికసించిన కైరవతోయరుహంబుల షట్పదఝంకారములుం బహుళంబుగఁ బక్వద్రుక్రౌంచరథాంగబకప్రజసంచారములున్వటసాలరసాలకుచందనభూజవితానలస త్తీరములుం గడు సొంపు దలిర్ప నుతింపదగు న్ప్రమదముజ్జ్వలమై॥ వ॥ ఇవ్విధంబున నున్న హ్రదంబుం గనంగొని॥ సీ॥ తత్తీరభూమినఁ దలనిల్పి వారికి సకలపానక్రియాసౌఖ్య మొసఁగి। తానును బ్రక్షాళితశరీరుఁడగుచు సాయంకాలవిధులు సయ్యనఁ జొనర్చి। మధురంబులైన నిర్మలజలంబులు గ్రోలి యధ్వపరిశ్రాంతి నపనయించి। ధైర్యవివేకగాంభీర్యముల్ హృదయారవిందంబులోఁ బలసందశింప॥ తే॥ మానినందనునకుఁ జంద్రమతికిఁ లోపి। తాను స్వనకు నిద్రపోవన హస్థలంబు। వెదకఁ దగునని యొయ్యనవదన మెత్తి। కోరి నలుదిక్కులను గనుంగొనె డితడిని॥ ఉ॥ ఓలిన నేఁ ఘూకనివహోగ్రరవంబులఁ గోటరాంతరా। భీలభుజంగ పూత్కృతులఁ జెల్లుగ నాక్కటఁ బికటటిల్ల ఘూ। తాళికి నాలయంబయి పురారికినైన భయంబుఁ జేయు బే। తాళవటంబుఁ గాంచె వసుధాతలనాథుఁడు వీతభీతుఁడై యొక। బహువిధశాఖాపటలీ। పిహితాఖిలదిక్తటంబు బేతాళవటం। బహిమకరకిరణసముదయ। విహారగ దుర్గమజటంబు వీక్షించె దరగ్గ వ॥ ఇట్టి దారుణ బహుపాన్మహీరుహంబు సరీక్షించి యవ్వసుంధరాధ్యక్షుండు॥ తే॥ కడఁగి సాహసమొదవ శంకావిహీన। మానసుఁడయి చేరి యామ్రాని క్రింద। లేఁతకసవున శయ్య గల్పించుటయును। సారిది నత్పుత్రకుఁ డందు సుప్తుఁ డయ్యె॥ చ॥ ధరణితలేశుకేవియును దత్పదపద్మసమీపభూస్థలిం। బొరిఁబొరిఁ గ్రమ్ము దుఃఖమునఁ బుత్రుఁడు దానును నంశుకాంచలా। స్తరణమునందు హస్తము పథాయము నొనరించి యుండిరు। సరమగు నాఁకటంబడలి దేవమెదూ యుమును విబొంది.

నన్॥ మ॥ అపుడా చందనగంధి గంధకరిణీయానం గురంగాక్షి వంశపవిత్రస్తనప
ల్లిహాధరపుటన్సంపూర్ణచంద్రాననం జపలావల్ల్యుపమానదేహలలితన్ జా
యన్వీక్షించి యా న్నృపవంశాభరణంబు మానసములో నెంతే విచారంబునన్॥
తే॥ అధికమైనపథశ్రాంతి వాదమయ్యె। సుప్తిఁ బొందెడు వీరికిఁ జోటుదుష్ట। మృగపి
శాచభయంబు గుదింపఁ బనుపఁడఁగ। గావఁదగు నాకు జాగరూకత్వమునను॥ చ॥ అనిత
లపోసి భాసురకులాగ్రణి యుగ్రకృపాణపాణియై। యనిమిషవంద్యుఁ జంద్రధ
రు నాత్మజ పావనదక్షు శంకరున్। ఘనముననిల్పి సీవగతిమూకనిపల్కుచు నాల్గు
దిక్కులం। గనుఁగొనుచుండె నెచ్చరికఁ గ్రిక్కలంకకవీతనిద్రుఁడై ఆ అంతనర్ధ
రాత్రమగుట యుఁవవ్వాటో ర్వీరుహంబునందు విడువకుండు। భయదవికృతభూ
తచయములూడల వెంట నవనిభాగమునకు నవతరించి॥ వ॥ ఇంతకాలంబున కుని
చ్చోటమనుష్యసంచారంబు కలిగెనని పరస్పరాహ్వానసంభ్రమంబులు భయంకర
హుంకృతిధ్వానంబులు ననూనంబులై దిశలఁ జెలంగ నమ్మానవేంద్రుని నంగదిసి పొది
విన॥ తే॥ శంకయొకింతయును లేక పంకజాప్తకులవరేణ్యుం డమితదృప్తతఁ గోటి
నెల్లఁ దగ్గుఱ యుండఁ దతిమిగాఢప్రతాపవైభవంబున నెంతయు వాఁడి మెఱసి
క॥ ఈయధమపిశాచంబులఁ బాయక వధియించు టేమి ప్రాభవమని తా, రోయు
చు భుజగేంద్రమహోగ్రాయతకౌక్షేయకమున నబ్భూతములన్॥ వ॥ తూర్ణం
బు కర్ణనాసికాచ్ఛేదంబు గావించుట యునత్యంత ఖేదంబు నుంబొంది నిజాధీశ్వ
రుండగు బేతాళునకు నన్నియుఁ దెలియ విన్నవించుటయు నతండును భీషణరోషా
వేశంబున॥ శా॥ ఎట్టెట్టా మిమునొక్కమానవుఁడు దానెంతే నహంకారియై ద్రిబి
ట్టలఱంచె గియింత సేసె నెకడున్ భీభత్సరూపంబు గాఁ। గట్టా మేగతి నింకవాఁ
డు నిలువంగా నేర్చు వాముందటన్। జట్టల్ చ్చి తొడఁ బొట్ట ద్రవ్వ చ్ఛేదభుజాశౌర్యంబు
వార్యంబుగన్॥ ఉ॥ వెట్టి [illegible] నంబు గాక యరవిందజుకైనను జేర రానినా। వట్టి కెలం
కు నన్మనుజమాత్రుఁ డకున్నిలువంగవచ్చునే। యిట్టికి [illegible] శక్యము గు నేవి [illegible] పసి
వంగిచెంగటన్। జట్టైదఁద త్తనూపలలశోణితధారలు బొట్టనిండఁగన్॥ శా॥ ఇం
దా శూలికిఁ నైన విచ్చలవిడిన్ హేలఁ జొరన్ రాదని। స్సందేహాంబుగ నావటంబు
నరుఁడే జాడ బ్రతేశించెనో। యెందున్నిక్కిలియద్భుతంబు మదినూహింపంగ
వంటింటిలోఁ గుందెల్బొచ్చినచందమయ్యె నిది పెక్కుల్మాటలింకేటికిన్॥ వ॥ అని
భయంకరాటోపంబునం బేర్చి పెల్లార్చుచు భూతప్రేతపిశాచశాకినీ ఢాకినీసం
ఘాతంబులు గణనాతీతంబులై సేవింపం బెంపుమిగిలి॥ సీ॥ పరుసనిజుంజుఱుప్పల్ల
వెంట్రుకలజొంపము మారుతమునఁ గంపంబు నొంద। విలయమేఘాకృతిఁ దలపిం
పఁగా జేయునొడ [illegible] జేఁకటిముడి వడంగఁ। జండనిష్ఠురకంఠ వేంద్రుడంబు లెవ

ట్టికన్నులఁ గోపాగ్నికణములు గులఁ । బేవులు సరములుఁ బెంచిన తలకాయ పే
రులు గళమునఁ బెనఁగొనంగ॥ తే॥ నుదుట కందండ్ర తావుచో నురము మీఁద । వఱద
లై క్రొత్తనెత్తురు గిఱిగొనంగ । గత్తములనున్న కుణపంబుఁ గఱచి కఱచి । పల్లలకఁ
బళంబు మెసఁగుచు భయదభంగి॥ తే॥ కాలసర్పంబుతో డుత మేలమాడఁ । జాలు
శాతత్రిశూలంబుఁ గేలఁ బూని । ప్రబలహుంకార ఘోషంబు ప్రళయసమయ । మే
ఘగర్జాధ్వనులకు నాఁడె డిగముగ॥ వ॥ దీర్ఘనిర్ఘాత పాతనిష్ఠుర చరణఘట్ట
నక్రియా విహ్వలీభూత పాతాళుండై యేతెంచు నబ్బేతాళు సింగనంగొని నిర్భ
యహృదయాంతరాళుండై భూపాలుండ స్తమితసమస్త విరోధవరూధినీజాలుం
బగు కరవాలంబు జళిపించుచు॥ తే॥ అభిముఖంబుగఁ గొంత దవ్వరిగి వాని । కడ్డమైని
ల్చియుట రాక యురుగు మోరి । సిగ్గిడియరుగ కవచ్చిన నీదు ప్రాణ । వాయువులఁ
గ్రోలునాదు కాంక్షేయు కాహే॥ క॥ నావుడు నబ్బేతాళుఁడు భూవల్లభు మోముఁ
జూచి పొంకఁ బొంగి ఘనరోషావేశం బొదవఁగఁగనఁ । గ్రేవలనొగి నిప్పులురుల్కఁ గ
రలుచుఁ బలికెన్॥ సీ॥ ఎవ్వఁడవీవు నాకెదిరి భాషించెదు శంక యింతయు లేక సా
హసమునఁ । బులియున్న పొదరిల్లు లిఱింక చొచ్చినగతిఁ జొచ్చితి మదీయ గహన
భూమి । నెక్కడికేగెద వింక నా ముందర మింగెద నహో కప్పమింగు కరణి । గీర్వా
ణగంధర్వకిన్నరపన్నగ యక్షరాక్షసముఖ్యులైన నన్ను॥ తే॥ జెనక వెఱతురు నీవి
ట్లు చెనకనగునె । నాదు విహరించు వట్టి క్రింద నెవపించి । తివిరి తద్రక్షకుల భూతని
వహములను । భంగపఱచితి నామిత్రబాంధవులను॥ క॥ శంకరుఁడడ్డము వచ్చినఁ ।
గొంకక వారించి నాదు క్రోధాగ్నికిని శ్శంకనినుఁ బట్టికొనియె । యంకిలియును లే
క వేల్తు నాజ్యాహుతిగన్॥ చ॥ అసిభయదాట్టహాసములు నార్పులు బొబ్బలు హుం
కృతిధ్వనుల్ గొనకొని పర్వగర్వమున కుంఠితశౌర్యము నుప్పతిల్లను । బ్బనినిజకిం
కరోగ్రబహుభూతచయంబులతోడఁ గూడియ । ర్యనికులవల్లభుం బొదువనిల్లి
నిపతెఱన్ నృపాలుఁడలుకతోన్॥ క॥ ఏ నెక్కడ నీవెక్కడ । మానవ సామాన్యుఁడ
డను మదమున నెఱుఁగం । గానేరక నను బొదివెద । హీనమతిం దోల్కఁడియురుగు
మెందులకైనన్॥ వ॥ అని పల్కిన యమ్మహావరుని పైఁ గవిసి॥ సీ॥ కినుకమై శూలంబుఁ
గేలనంకించి వైచినఁ గలంగక దానిఁ దునిమె నృపతి । మఱియు నానతఁ డొక్క ప్రమా
ను వెఱికి భానువంశజు నురముతీవ్రముగఁ గొట్టెఁ । దద్ఘాతఁ గదలక ధరణీరుహాము
తోడ వాని హస్తము మహీజానినఱికె నందు చేఁగుందియునతఁడు రెండవ చేతఁద
ఱచుగాఁ బాషాణతతులు పఱపె॥ తే॥ నా శిలాతతులన్నియుఁ బాసి పోవ । బెడిద
మగువాఁడియ డిదంబు బెట్టుత్రిప్పి । భైరిఖండించె నానృపశేఖరుండు । చాలభీకర
[redacted]

విహీనస్వాంతుం డై గుహాకుహరంబుల గుహాకుహరలావర్తపయోధర చయంబులభ
యంకరంబుగా వర్షంబు గురియ నియమించిన॥ సీ॥ ఘుమఘుమాఘోరనిర్ఘోష
భీషణఘనస్తోమసంఛాదితవ్యోమతలము । సంవర్తమృత్యుదంష్ట్రాద్యుతిప్రతి
మానశంపాపరంపరాసంవృతంబు కులసానుమద్గుహాకులమహాధ్వనిహేతుప
టుపీరఘుర్ఘురాఘాతపాతపటలము। మహాశామదావళహస్తనికాశవారిపూరధారాసిక్త
భూతలంబు॥ తే॥ తీవ్రతిమిరచ్ఛటాసక్తదిక్తటంబు। పృథులవర్షోపలానీకభీకరం-
బు ఘనతరాభీలదుర్దమగర్జనంబు। కునసేవర్షంబు ధరఁగుడఁగూల్చినట్లు॥ క॥
వేళ్ళకుఁ బెదపెదప్రాఁకులు। పెల్లగిలం గొమ్మ లెల్లఁ బెళపెళ విఱుగన్। ఖల్లిదవుగా
డ్పు లేదను। బెల్లుగఁ జెలరేఁగి వీచె భీకరభంగిన్॥ ఉ॥ ఆ సమయంబున న్నరవరా
గ్రణి తా వటబీజమాత్రమున్ । వేసట లేక ధైర్యము వివేకము సత్యవచోవిలాస
ముం। బాసట నైన నొకతి నిబాదుకొనంగ విపన్నరత్నకున్। వాసుకికంకణున్మద
నవైరిను మారమణుం దలంచుచున్॥ తే॥ వానఁ దడియుచుఁ గజగజవణఁకుచున్న।
సుతసతీమానిపుత్రులఁ జూచి వగచి। తొడలపైనిడుకొని వారిదుఃఖముడుగ। నూ
అడించుచుఁ దలఁకక యుండుటయును॥ క॥ సూర్యకులభర్తహృదయ।స్థైర్యం
బున కాత్మ గాధితనయుఁడు కడునా।శ్చర్యమునఁ బొందియా నృప।వర్యునిఁ బో
లంగఁగలరె వసుధాధీశుల్॥ తే॥ తగిలి నా చేయు కపటకృత్యములనొగిలి। చిక్కఁ
డయ్యె వ్యథా। శాంతిఁ జెందియికట। వెడఁగనై యాయరుంధతీవిభునితోడఁ। గల
హమేల యొనర్చితిఁ దెలియ కేను॥ మ॥ పురుహూతాదిసుపర్వులున్ మునిజనంబు
ల్బ్రీతిఁ బొందంగనే। దురహంకారము రాజసంబుఁ జలముం దోడ్తోనయుబ్బంగ
దుష్కరసంధావచనంబు లేమిటికి మాత్సర్యంబునం బల్కితిం। జిరకాలార్జిత
మైన మత్తపము సంక్షీణంబు గాకుండునే॥ క॥ మానుగఁ గార్యాకార్యము। లూనిన
మదిఁ దెలిసి యాడకొగిఁ బెద్దలతోఁ। దానూరక కలహమునకుఁ। బూనెడువాఁడ
పజయంబుఁ బొందకయున్నె॥ తే॥ ఇంక నిస్సంశయంబుగ ఋషివరేణ్యుఁ డగువ
సిష్ఠు ప్రతిజ్ఞాక్రియానిరూఢి। నెఱయు నీరేడు భువనవర్ణితము గాఁగ। ననుచుఁ దన
బానినిందించికొనుచునుండె। వ॥ అంత॥ ఉ॥ సారెకుఁ గూయఁ జొచ్చెఁ బరుషధ్వనిఁ
గుక్కుటరాజమాత్రిక। శ్రీరుచి వేగుచుక్క పొడిచెం దలచూపెనమూరు రేఖ కా।
సారతరంగిణీపటపిసంతతిఁ బర్వె శకుంతనాదముల్। దూరములయ్యెఁ జీఁకటులు
మారుపుదెవ్వె వహించె వేకువన్॥ క॥ అరవిందవనంబిందిం। దిరముల కామెతలు వె
ట్టెదిననాథుఁడు ప్రాగ్ధరణీధరశిఖరంబున। నరుణచ్ఛవి బొలిచె జనులకతి ముదము మొ
నవన్॥ తే॥ సూర్యుఁ డుదయింప నృపతియచ్చోటువాసి। యరిగి ముందఱ నొక సరో
వరముగాంచి। యందు సంధ్యాదినిత్యకృత్యములు దీర్చి, తాలి కలి మనోవీధిఁ దళు

కులోత్త॥ క॥ నానాతటినీతతులును। గాననములుబర్వతములు గ్రామములు మహా
స్థానీయంబులుగడచియ। హీనగతింజనుచునుండ నంతటిలోనన్॥ వ॥ విశ్వామి
త్రుండువైశ్వానరుం బ్రియంబున నాకర్షించియతనితో నిట్లనియె॥ మ॥ వసుధా
ధ్రింబులనైననీదుభయదజ్వాలావళిం జేర్చియే। ర్చుసమర్థత్వముగల్గునీకితరు
లంజోద్యంబా కో మర్త్యులంబసదూలించుటనీప్రభావమునుతింపన్ శక్యమే యే
శికిం బ్రసవాస్త్రుంబోరగొంటివీవపురజిత్ఫాలాగ్రనేత్రాకృతిన్॥ క॥ తవిలిహ
రిశ్చంద్రమహీధవుఁడరిగెడుమార్గభూమి దావకకీలా। నివహంబులచే నెం
తయు నవరోధమొనర్పవలయునత్యుగ్రముగన్॥ వ॥ అనుటయు నట్లకాకయని
యక్కరువలిచుట్టంబు మహీవల్లభుండరుగుతెరువునఁ బ్రబలియత్యంతదుర్గ
మంబుగానిరర్గళమారుతప్రచలితమహీరుహాన్యోన్యసంఘర్షణంబులవలనఁ
బ్రచండగతిం బ్రభవించి మెండి రాలినకారాకుఁ బ్రోవుతండంబులఁ దవిలిరవులు
కొనిభుగభుగాయమానంబులై పెల్లగయుచు నిబిడాంధకారితవ్యోమంబులగు
ధూమంబులును చిటచిటాయమానంబులై యభంగురంబులగు విస్ఫులింగంబు
లునుధగధగాయమానంబులై మింటనంటునేఱుమంటలును బెరిగి యొక్కమొ
గింబిక్కటిల్లిచను దెంచు నద్దవానలంబువీక్షించిమానవాధీశ్వరుండు మనంబున
బరపిల్లుచుఁజింతాక్రాంతుండై నిజకాంతామణింగనుంగొని॥ క॥ భీకరమైయె
దుచూచిన నోకాంత తరింపరానిహుతభుక్కీలా। నీకము కదుఁ బ్రబలెను నా। శో
కాసనువారిఁ గడవలేరెవ్వారున్॥ తే॥ తరళలోచన కాశికాపురముఁ జేరి। ఋషి
శిఖామణికౌశికఋణముదీర్చి। నిత్యసత్యవచఃకీర్తి నెగడకుండ। నిచటనంకిలియ
య్యెనింకేమియనఁగ॥ సీ॥ హరిణలోచన మనకగునపాయమునకుఁ జింతింపనాత్మ
నొక్కింతయైనఁ। దాపసాత్మజునకుఁ దాపించుదున్న ప్రమాదంబునకుఁ జాల
ఖేదమొదవుఁ। గావున నొండుమార్గంబులన్నియు మానిచయ్యన నేఁ బ్రవేశం
బొనర్ప। హవ్యవాహనుఁడు మత్ప్రాణాహుతులసంతసిల్లి మీమెడదయ సేయుఁ
బిదప॥ తే॥ ననుచు వ్యాఘ్రపంకజంబుననఖిలభక్త। గణవశంకరుఁడైన శంకరునినిలి
పి। యతిభయంకరమైంకారగ్ని కెదురు। చనియెఁదెగువ హరిశ్చంద్రజనవరుండు॥
వ॥ ఇవ్విధంబున నంజనుజీవితేశ్వరుంగనుంగొని శోకవ్యాకులితమతియయ్యునమం
దధైర్యవతియైచంద్రమతి యిట్లనియె॥ తే॥ ప్రాణనాయకధైర్యంబు పాయఁబెట్టి
యివ్విధంబున నానతియియ్యఁదగునె। నిమిషమైననునినుఁబాసినిల్వఁజాల। నేన
చొచ్చెదనీవహ్నిలోనముందు॥ ఉ॥ ఇందుకు నేమియుంబలుకకీచనవీఁదగునా కు
నావుడుం గుందిదినేంద్రవంశజుఁడుకోమలికిట్లనునో మృగాక్షియో। చందనగం
ధియో మతివిశారదనీకిటువంటి తెంపు నే। యందగు నేమదీయహృదయంబుగలం
[redacted]

గఁగురంగలోచనా॥ వ॥ అనియశ్రుధారాపూరితనేత్రుండై యున్న యమ్మహీక
ళత్రునకుం జంద్రమతి వందనంబొనర్చి కరారవిందంబులు మొగిడ్చి॥ సీ॥ ఇనవంశ
వర్ధనా మనవిచేకొనఁదగు నింక నేమియు నానతీయ్యవలవ। దఖిలమియే తెంచుద
వానలంబీక్షించియనయంబుఁదలఁకెదు మునికుమారు। ప్రాణంబు గాచును పా
యంబు చింతింపుఁడంతరంగంబున తిరయంబ। యాతండు బ్రదికిన నపకీర్తి గా
కుండ నుండంగఁగల్గు భూమండలేశ॥ తే॥ తడయఁజనదింక నదె వచ్చె దారుణా
గ్ని। నన్నుఁబనుపుఁడు ధృతినిల్పుమున్న యనుచు। మాటికిని వేఁడుకొనఁగ నమ్మన్ను
ఱేఁడు। దీర్ఘనిశ్వాసపవనంబు దీటుకొనఁగ॥ వ॥ శిరంబు వంచుకొని కరంబు వి
చారంబున నేమియుం బలుక నేరక యుఱకుండుటయు నది యంగీకారంబుగా
గైకొని యక్కురంగనయన హరిశ్చంద్రునకుఁ బ్రదక్షిణపూర్వకంబుగాఁ బునః
పునఃప్రణామంబొనర్చి యాలస్యంబు దక్కి యాభీల దావానలజ్వాలాజాలంబు
లకుఁ దూలక యభిముఖురాలై చనుచుండ దన వెంటం గూడి తొలంగక తోడునీడ
యుంబోలె నేతెంచుచు నేను నంజను డెంచెదఁ గొమ్మని పోరు పెట్టుచుఁ గరం
బులఁ గొంగు బట్టితివియ ననుం గుబట్టిసిలోహితాస్యుం గనుంగొని మోహాతిరే
కంబున ననేకవిధంబుల లాలనంబొనర్చుచు సమగ్రవిచారంబునఁ గుమారయుమా
రమణు కారుణ్యంబున దావపావకంబు శమియింపం జేసి తూర్ణంబ చనుదెంచె
ద పూర్ణచంద్రప్రసన్నవదనా యన్న మీయన్న యున్న యెడన నావచ్చునం
తకుఁగదలక యుచ్చోటన యుండు మీ యనిస్తరించి తదేకనిష్ఠాపరత్వంబున॥
తే॥ నియమము ప్పొంగఁ బుట్టంబు నెఱికఁ గట్టి। ప్రాణవల్లభుని జమనఃపద్మపీఠి। ను
నిచి స్థైర్యంబు దలకొత్తనుత్పలాక్షి। కృష్ణవర్త్మకు భక్తిమైఁ గేలు మొగిచి॥ సీ॥ ప
రమపావన తేజపావక సదయాత్మ హరిణాంకమౌళి పర్యాయకాయ। యనఘ
పాతివ్రత్యమున మనోవాక్కాయకర్మవిస్ఫూర్తి చేధర్మనిరతిఁ। బూని చరించి
తినేని మత్ప్రాణేశ్వరుండు సూనృతవచోరూఢి మెఱసి। భానుకీర్తివిభూతి
శోభితుండేః శీతలాకృతిమాఁ శిష్యవరుఁను తే॥ విశదవాత్సల్యమున మున్న కుశల
మొసఁగి। పిదపఁగౌశికు ఋణము సంప్రీతిఁ దీర్పఁ। గూడునట్లుగ బెనిమిటిఁ గొడుకు
గరుణ నరసి రక్షింపవయ్యా జోహారు నీకు॥ క॥ అని పలికి యురుసరసిజ। వనముం
బ్రవేశించు వంచ వడపు వధయిర్యం। బును భ్రూవివేకంబును। మనమునఁ బెనఁగొ
నఁగఁ జంద్రమతి శిఖిఁ నిదఱి సెగ॥ వ॥ ఇట్లు తఱిసి తదీయమధ్యంబునఁ బుష్పి తాశో
కవనాంతరంబునఁ గిరకిశోరంబు దుంబోలెఁ జరమసంధ్యారాగంబులో పలఁదరు
ణతుషారమయూఖరేఖయుంబోలె నిలిచి మైమెలఁ జెలంగియుండుటయు నా
తనంగి పాతివ్రత్యశీలతపోవిశేషంబులకుఁ బరమాశ్చర్యంబునుం బొంది ఘనం

దరాదిబృందారకసందోహంబులమందానందకందళిత హృదయారవిందంబు
లం గ్రమ్మకొనియుండ నంతఁ గరుణారసంబులం దొప్పదోఁగియిందిందిరం
బులకు విందులొనర్పంజాలు మకరందబిందు బృందంబుఁ జిందని తాంతలతాం
తవర్షణంబులు గురియించి రయ్యవసరంబున॥ తే॥ భీకరజ్వాలలొయ్యనఁబె పు
డుకఁగఁ దిందినిప్పులగములఁ వేఁడిమిశమింప। ధూమమంతయు నుడువోవఁబోడు
పడిన। గాలియుఁ దగంగ వనవహ్నిజాలమడఁగె తే॥ ఈవిధంబున దావాగ్ని
యెల్లనణఁగి పోవుటయుఁ జాలనద్భుతమావహిల్లె। నెలఁతఁ జెమట చెమర్పకా
యిగుఱఁబోఁడి। మందహాసవికాసంబుకఁదళింప॥ క॥ తొల్లింటియట్లవచ్చిన।
ముల్ల సితప్రీతిసుతునిముద్దాడుచు భూ।వల్లభునకు భక్తింబ్రణ। మిల్లిననా న్నృపుఁ
డుపలె మెఱుఁగుంబోఁడిన్॥ ఉ॥ ఓవనితాశిరోమణి పయోరుహలోచన నీసుశీ
లతా శ్రీవినుతప్రభావమునఁ జేసి మహాద్భుతమావహిల్లఁగా। నీవనపావకం
బణఁగె నెల్లశుభంబులు గల్గు నింక నీ। పావనవర్తనంబు కడుఁ బ్రస్తుతికెక్కె ధరా
తలంబునన్॥ తే॥ రాజముఖి నాకనపకీర్తి రాకయుండ। నీవు ప్రోచితివీ సంయ
మీంద్రతనయుఁ గాన నారసి చూడనీ కారణమున। మానిధనమిచ్చి సత్యంబుఁ బూ
నఁగల్గు॥ వ॥ అని సముచితసంభాషణవిశేషంబుల నవ్విశ్వంభరావల్లభుండు దన
ప్రాణేశ్వరిం బ్రశంసించి యాదరించె। ఆసమయంబునఁ ద్రిభువనైకదేశికుండు
తదీయప్రకారంబు విలోకించి విస్మయంబంది కల్పాంతవహ్నియుం బోనిగుడన
ల్పంబైన యద్దావపావకంబునం బేలి తూలక యప్పల్లవాధరి వల్లభుండును
దానునుం దొల్లింటియట్ల మహానందంబునం బొంది నందనోపలాలనంబు సేయు
చుం జేష్టోవిశేషంబశేషంబైయుండ దీపించుచున్న యదియు వెండియు॥ తే॥ లో
లలోచన మిసిమింతు రాలుగాక। వహ్నికీలలలో నిట్లు వన్నెచెడక। యున్నదివి
చాలచిత్రమోహో తలంప। వినియుఁగనియు నెఱుంగమివ్విధము నెచట॥ క॥
మామకనిశ్చలభూరిత।పోమహిమ మలమించి మిగులఁ బొలుపొందెనెయీ। భా
మినిపాతివ్రత్య।శ్రీ మహితగభీరగుణవిశేషములరయన్॥ క॥ విపదంధకారపట
లీ।తపనమయూఖములు పతిహితక్రియలెపుడుం।జలాపన్నికవియుచాలవె। యా
పరిమితాభీష్టఫలచయంబుల నొసఁగన్॥ క॥ కావునఁ బాతివ్రత్యక। లావిభము
చేతనీవిలాసినిధృతిమై। దావానలకీలావళి। నేవంతయుఁ బొందక లరె నెలమిఁ దొ
లంకన్॥ ఉ॥ ఇంకను పాయ మేదిగలదీ కమలాప్తకులావతంసమున్ బొంకఁగఁ
జేయ హేమగిరిఁబోలెడు ధీరత యంకురింపనే। యంకిలిఁబొంద కెట్టిభయదాప
దలైననుని స్తరించుచున్। శంకవహింప కుండెడి నిజవ్రతమీసతి కారణంబునన్॥
వ॥ అనిడోలాందోళితమానసుండై యమ్మునిపుంగవుండు వెండియుఁ గడంగి యం
[redacted]

తరంగంబునఁ జలంబుదలంబుగా నెక్కించినిజాకారంబు దక్కినవారలకెఱిఁగి
గోచరంబు గాకయుండ నక్షత్రకుంగదిసి యాలింగనాదిసంభావనంబులఁ బ్రీతు
నఁగావించి వాత్సల్యంబున నిట్లనియె॥ తే॥ వాసికెక్కిన నాశిష్యవరులలోన। నిగు
లమాన్యుఁగా నిన్ను మెలఁపినాఁడ। నాకుఁ బ్రత్యుపకారమొనర్చు వేళ। యిదియు
చూ నీకుఁ బరికింపసద్ధచరిత। ఉ॥ నీకపటక్రియామహిమ నేర్పదలిర్ప గజోకఁ జేసి
యా। స్తోకవివేకభూరమణుతో దుతఁగూర్చి చరింపకుండనీ। కోకకుచాశిరోమణి
నకుంఠితబుద్ధి నశేషధీరతా। శ్రీకమనీయభర్తృహితశీలను తంబెడవాపుచయ్యో
నక్॥ వ॥ అని బోధించి గాధినందనుండు తిరోధానంబునొందె తదనంతరంబ॥ తే॥
చంద్రమతిఁ జూచి పలికె నక్షత్రకుండు। తెఱవ భవదీయవిమలపతివ్రతాప్ర। భా
వమభినుతి సేయంగఁ బద్మజునకు। నహికులాధీశ్వరునకైన నలవిగాదు॥ క॥ తా
మరసభవునిసతి యొఱుఁగు। లోమజయు నరుంధతియును లోపాముద్రా। భూమ
యు ననసూయయుఁగా। కీమహిలో నీకు నెవ్వరీడు పురంధ్రుల్॥ ఉ॥ ఎట్టి తపం
బొనర్చెనో మహాంబరమేశుఁడు మెచ్చునట్లుగా। నెట్టివిశేషదానముల హీనతఁ
జేసెనొ యెట్టితీర్థముల్। మెట్టెనొ పుణ్యశీలమున మించి జగన్నుతిఁ గాంచినట్టి
ని। న్పట్టపుదేవిఁ గాఁబడసె భానుకులోత్తముఁడంబుజాననా॥ క॥ భీకర దావాగ్ని
శిఖా। నీకము పాల్పడక యుండ నిరుపమకరుణం। జేకొని నను బ్రోచితి కాం। తా
కల్గెన్నికుఁ బ్రాణదానఫలంబుల్॥ క॥ ఇందుకుఁ బ్రత్యుపకారము। పొందుగ నీకే
నీకు నొకటి పూనియొనర్తుం। జందనగంధి వినందగు। మందేతరబుద్ధిఁ జెందిమ
ద్వచనంబుల్॥ సీ॥ కౌశికమౌని పుంగవు వేఁడి యతని చేఁ గ్రమ్మఱ సామ్రాజ్యగరి
మ వడసి। శీఘ్రంబ మూర్ధాభిషిక్తుఁగా వింతు నీపుత్రుని జనవర్ణితచరిత్రు।
దోకొని మరలి సంతోషంబుతో నయోధ్యాపట్టణమునకు నరుగు దెమ్ము। విశ్వసిం
పుము దీయవిహితోపదేశంబు మృష గాఁదలంపకు మీననయన॥ తే॥ నానుడువు బు
ద్ధివినకయ మ్మానవేంద్రుఁ। గూడి వెనువెంట నరుగఁగఁ గోరె దేసి। జలజనేత్ర బ
హుప్రయాసములనొంది। తిరుగుచుండంగ వలయు దిగ్దేశములను॥ చ॥ కలఁగక
దావపావకశిఖానివహంబుల నార్చినట్లయో। నెలఁత యణంపశక్యమగు నేమ
దవాహితఫాలలోచనా। నలమునకంటె నుగ్రతఘనంబయి హాటకగర్భకైట
భా। రులదలఁకించు కౌశికుని రోషమహాశనవిస్ఫులింగముల్॥ తే॥ అదియునుం
గాక యోకురంగాయతాక్షి। నేఁడు మొదలుగ నింక నెన్నికకువాస। రములు పది
చికెక్కసంయమిప్రవరుతోడ। నవనిభర్త గుఱించిన యట్టిమితియు॥ చ॥ ముని
ఋణమేగతిఁ మొదలుముట్టఁగదీర్చెదరొక్క చిన్నముక్। జనపతిచేత లేదు జల
జాతదళాయతనేత్ర యెవ్విధం। బునసమకూడెడిన్ మితికిఁ బొంకఁగ నేరఁడొకిం

తన్మైనసీ। పెనిమిటియిట్టిశీలమునఁబృథ్విఁజరింపఁగఁబోల దేరికిన్॥ చ॥ అలుక
జనింపఁగౌశికమహాముని యేమతిపాటుభీమభం। గులఁజనుదెంచి మాధనము
గొబ్బనఁదెమ్మనియానఁబెట్టినం। గలఁగుచు సేయుపాయమును గానక నిన్ను సునీ
తనూజుఁగొం। దలమున విక్రయించు వసుధాధవుఁ డెవ్వరికైనఁ జెచ్చెరన్॥ తే॥
ఇంతవట్టు నునిశ్చయంబిగురుఁబోఁడి। నాకుఁజూడంగ నది గాన నాదు పలుకు। నమ్మి
మే తెమ్ము గ్రమ్మఱ నందఁనుండు। నీవు సాకేతపురికి రాజీవనయన॥ వ॥ అనిన న
య్యిందువదనమందస్మిత సుందరవదనారవిందయై కర్ణపుటంబులం గరకమ
లంబులు చేర్చి హారస్మరణంబు సేయుచు నమ్ముని తనూజుం గనుంగొని యస్తోకవివే
క విశేష భాషా కౌశలం బాదవ నిట్లని యె॥ క॥ సతికిహపర సౌఖ్యములకుఁ। బతియె
నిదానంబు చూవె పరికింపం గాఁ బతి నెడఁబాసి చరించెడు। సతికిన్ వృథగా వెస
కల సౌభాగ్యములున్॥ ఉ॥ కోరిక లెల్లఁ జాలనొడఁగూర్చు ప్రియుం బెడఁబాసి న
ట్టిపం। కేరుహపత్రలోచనకుఁ గీరము వైరము హార మెంతయున్। భారము మం
చి కప్పురపుఁబలుకులు ములుకులు పచ్చ వెచ్చశ్శృం। గారవనాంతిరాళశశికాంత
పు వేదులు సూదులారయన్॥ క॥ ఓముని రాజతనూభవ। సోముని నెడఁబాసియు
న్నఁ జూడందగు నే యామినియట్లు తలంపఁగ। భామినియును బ్రాణనాథుఁబాసి
న వేళన్॥ శా॥ వాలుంగంటికి నింటి యాతఁడు మనోవాంఛాప్రదానక్రియా। హే
లాలోలుఁడు నీలవేణికిఁ బ్రియుండే ప్రొద్దునాప్యాయర। త్నాలంకారము కాంత
కున్ మగఁడు నిత్యానందసంపాదియుం। కేలా వేయును జెప్ప నెద్దడయుఁ బ్రాణే
శుండ తన్వంగికిన్॥ ఉ॥ కావున నిత్యసత్యగుణగణ్యుఁడు పుణ్యుఁడితండు భర్త
యున్ దైవము కామితార్థ ఫలదాతయు నాకుఁ దలంచి చూడని। భావజమూ
ర్తి వైభవుఁ బాసి చరింపఁగ నెట్లు నేర్తు నే। నో వటువర్య యీ యనుచితోక్తు
లు పల్కఁగ నీకు ధర్మమే॥ క॥ గాధితనూజుని మాయాం। భోధిన్ మగ్నశ యే
లమునఁగెడి గిరిక। న్యాధవు సేవాద్రోణిక। స్సాధనముగ నిస్తరించు [illegible] షిలా॥
తే॥ ఇంద్రసన్నిభుఁడగు హరిశ్చంద్రవిభుని। ధైర్యగాంభీర్యశౌర్యసుస్థైర్యనై
భ। వంబు లెఱుఁగక విప్రలాపంబులరక। పలుకుచున్నాఁడవో వెఱ్ఱి బ్రహ్మచారి॥
సీ॥ అపర పద్మాసనుండగు కౌశికుండును నీవును నింద్రాది దేవతలును। మేలు మేలని
చాల మెచ్చి నుతింపనిశ్చలుఁడు హరిశ్చంద్రచక్రవర్తి। యార్తరక్షణశాలి వార
కెక్కిన మేటి మార్తాండకులకర్త మర్దితారి। నిత్యసత్యస్ఫూర్తి నిర్మలతరకీ
ర్తిఁ బ్రబలి హిమాద్రిజాభర్తకరుణ॥ తే॥ వడసి క్రమ్మఱఁ బాలించు ప్రాభవము
న వక్రమేమియు లేక భూచక్రమెల్ల। ననిననిది యంతయును నిక్కమనుచు ప్రేమో
పెమిగులనద్భుతమొదవంగ గగనవాణి॥ వ॥ అంతన మహీకాంతుండమ్ముదియుఁ

గనుంగొని యిద్దఱంబుమనకునిచ్చోట నాలస్యంబు సేయంబనికాదు పురోభాగంబున గవ్యూతిత్రమాత్రంబునంగా త్యాయనీకళత్రునివాసంబును కమనీయ సంపద్విలాసంబును కలుషలతావితానశితాసియునగు కాశీనగరంబు ప్రకాశించుచున్నయది అప్పురంబుప్రవేశించి కౌశికు ఋణవిమోచనోపాయంబుచింతింపవలయునని కాంతాసమేతుండై కొంతదవ్వరిగి ముందట॥ సీ॥ జాహ్నవీనిర్మల జలపరిక్షాళితబహులోకభీకరపాతకంబు। విశ్వనాథకిరీటవిధుకళాకౌముదీశముదయాచ్ఛాదితసౌధవీధి। కేశవస్వామ్యురోదేశప్రఫుల్లాబ్జవనమాలికాగంధవాసితంబు। కాలభైరవభుజాకలితఢక్కాభీలఢమఢమధ్వనిమహాడంబరంబు॥ తే॥ నిండుమతిదుండివిఘ్నేశుదండుభూమి। యన్నపూర్ణావిశాలాక్షులాటపట్టు। శ్రీకరంబైన వారణాసీపురంబు। గనియె వేడ్కహరిశ్చంద్రజనవిభుండు॥

వ॥ అనినవినికౌంతేయాగ్రజుండటమీఁది వృత్తాంతంబెఱింగింపుమనుటయు॥

మ॥ హితచేతోజలజాతసప్తహయసాహిత్యక్రియాంభోజసం। తతనిర్వక్రపరాక్రమక్రమణమంథగ్రావసంక్షోభిత। ప్రతిపక్షధ్వజినీధవప్రబలగర్వప్రాభవాంభోనిధా। నతనూత్నభ్రమచంద్రికావికచ కాంతాలోచనేందీవరా॥ క॥ శాండిల్యగోత్రవర్ధన। పాండిత్యాభరణదానపటవనవమార్తాండతనూభవవిభవా। ఖండలదుర్వారవైరిగర్వాద్రిపవీ॥ మాలినీవృత్తము॥ ద్యుమణివమలతేజాతోయజాక్షీమనోజా। శమితవిమతలోకాసాధురక్షవివేకా। కమలభవకులీనాకల్పవృక్షోపమానా। హిమగిరిసమధైర్యాయెల్లనామాత్యవర్యా॥ ❋

గద్య ❋ ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్రకౌండిన్యమునిచక్రవర్తి


గోత్ర సకలసుకవిజనానీకమిత్ర దేచయామాత్యకుమార వి

నయవివేకవిద్యాలంకారశంకరకవి నామధేయప్రణీ

తంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబను మహా

ప్రబంధంబునందు తృతీయాశ్వాసము.





శ్రీ ర స్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము - చతుర్థాశ్వాసము.

శ్రీచారుసదనపదసే । వాచరణనితాంతనియమహర్షితసిహా । రాచలక న్యావల్లభ । బాచయమెల్లప్రధానబంధునిధానా ॥ వ ॥ ఆకర్ణింపుము, అప్పాండవాగ్రజునకు మార్కండేయుం డిట్లనియె । అట్లు హరిశ్చంద్రుండు కాశికాపురరిబుఁ గనుంగొని తదీయపరిసరంబున । ఉ ॥ రంగదనేకనిర్మలతరంగ ప్రఫుల్లసరోరుహభ్రమద్భృంగఁదటద్వయీప్రబలదీపితపుష్పలతాకుడుంగఁబూ । తాంగజరథాంగకలహంసముఖాంబుపతంగజాహ్నవీ । గంగఁ బ్రియాతిరేకమునఁ గన్గొనియెం బ్రమదాంతరంగుఁడై ॥ ఉ ॥ వారిధికూమినీరాణిరీతివల్లభవైరికిరీటభాగమం । దారలతాంతమాలికజపంబుల పాలిటి వేల్పుటావుధా । శ్రీరమణీకుచాగ్రతటదీపితమౌక్తికహారవల్లిభా । గీరథి చెప్పనొప్పెసఁగుఁగిల్బిషభూజకుఠారధారయై ॥ వ ॥ ఇత్తెఱంగున నంబొల్చుచున్నయత్తరంగిణిం గనుంగొని నమస్కరించి ॥ శా ॥ తల్లీ మిన్నక నిన్ను నాడిన జనుల్ తారర్థిఁ గైవల్యభా । స్వల్లక్ష్మిం దగఁ జెట్టికొందురనినన్ వాంఛించి ప్రేమంబునం ధీల్లన్నిన్గొని యాడువారి కరుదే నిర్వాణసౌభాగ్యముల్ । కల్లోలాపహృతాఘపంక త్రిజగత్కల్యాణి భాగీరథీ ॥ తే ॥ జాహ్నవీనీదు జలములు సదమలములు । లఘువులును శీతలములుఁ దలంపఁ గ్రుంకు । లిడిన వారికి నల్లనౌ మెడలు దలలు । జడలుఁ గట్టులలాటంబులుడుకు నరుదు ॥ వ ॥ అని ప్రశంసించుచుం గదిసి భక్తితాత్పర్యవినయసంభ్రమంబులు మనంబునం బెనంగొను చుండ సుతసతీసమేతంబుగాఁ గృతస్నానుండై పరమధ్యానపూర్వకంబుగా మాధ్యాహ్నికక్రియాకలాపంబులు నిర్వర్తించి ముహూర్తమాత్రంబు తదీయసైకతక్షేత్రంబున వసియించి గమనాయాసంబు దొలంగుటయు నచ్చోటు వాసి వచ్చుచుం గాశీపుటభేదనప్రభావంబభివర్ణనాపూర్వకంబుగా వినిపింపఁ దలంచి యిట్లనియె ॥ శా ॥ ఏతత్పట్టణవైభవంబులమరన్ హేలావతీధాతకున్ । వాతోశ ప్రభుతారకాహితులకున్ వర్ణింపఁగా శక్యమే । చేతోజాతభయంకరుండు సుజనక్షేమంకరుం డిచ్చటం । బ్రీతిం గాపురముండు శంకరుఁడు మాబింబాధరా యుక్తుఁడై ॥ క ॥ పంచాస్యమధ్య యిచ్చటఁ । బంచత్వముఁ బొందెనేని పరికింపంగా । పంచమహాపాతకుఁడగు । పంచజనుండైనఁ బంచబాణారియగున్ ॥ సీ ॥ త్సాఘరంబులు పాఁతుగఁ దలంగనే వేళ నోలిన స్వస్తవాయువులు విసరు । ద్వాదశరూపములు ద్గాలియు । గమయూఖుఁడే వేళఁ బచరించునె డంభి అము । దుష్కరంబులుగాఁ గఁగులనదు [redacted]

బుధహేలావతారాభ్రజాలమే వేళ వర్షములు గురియు। భువనంబు లెల్లనంభోమ
యంబులు గాఁగ విషరాసులే వేళ వెల్లివిరియు॥ తే॥ జంతునివహంబు లే వేళ సమసి
పోవు। నట్టి దుర్గాంతభయదకల్పాంతవేళఁ। బోరయ దాపదవఱుమాత్రమును గు
రంగ। నేత్రయి కాశికాపురక్షేత్రమరయ॥ తే॥ ప్రసవకోమలి యీపురబాహ్య
సీమఁ। గోరి వసియించు చండాలకులజు నైనఁ। బోలఁ జాలఁడు నిర్జరపాలకుండు
గలవు ధర్మార్థకామమోక్షంబు లిచట॥ తే॥ వనజలోచన యుత్తరంబున నుదక్షి
ణమునఁ గొనియాడఁదగు వరణయు నసియు। గ్రతుభుగీశ్వరదిశ మణికర్ణికయు
ను బశ్చిమంబున దుండియుఁ బ్రణుతిఁ గాంచె॥ క॥ వారాణసి వారాణసి। వారాణ
సియనుచు భక్తివశుఁడైన నరుడం। భోముహామిత్రోదయవే। ళారంభంబునఁ దలం
పనణఁగు నఘంబుల్॥ తే॥ వనరుహాననవందారుజనమనోర। థార్థదము లైన బ
హుపుణ్యతీర్థములకు। రాజు శ్రీకాశికానగరంబు సకల। వేదశాస్త్రపురాణార్థ
విశ్రుతంబు॥ క॥ కమలాయతాక్షి యిన్నగ। రము పంచక్రోశములను రాజీవభ
వాద్యమరసదాసేవ్యంబులు। శమితాఖిలభయదకలుషసముదాయంబుల్॥ ఉ॥
పాత్రమహామతీప్రతిభవాయకమర్త్యుఁడు కాశికాపురీ। యాత్రకుఁ బూని భక్తి
నయిదాఱడుగుల్ గమనించిన నమ్మృగీ। నేత్ర యతండు గాంచుఁ దగ నిర్జరవల్లభ
తృప్తిహేతుయా। గత్రయపుణ్యపూర్వకము గాఁగ విశేషయశోవిలాసముల్॥
శా॥ తాత్పర్యంబున జాహ్నవీజలములం దానంబు గావించి తా। హృత్పద్మంబున
భక్తి విశ్వేశు న్మహాదేవునిం। సత్పంకేజనతామరుద్గిరిసుతాప్రాణేశు
బూజించు సం। విత్పారీణునకబ్బు నెల్లపుడు తత్స్వాముక్తిసామ్రాజ్యముల్॥ వ॥ అని
కాశికామాహాత్మ్యంబు వ్వారారోహకుం జెప్పుచుం జనిచని॥ సీ॥ కుముదమిత్రోప
పలగోపురంబుల చేత విద్రుమప్రాకారవితతి చేత। మరకతహరినీలమండపంబుల
చేత బహుశాతకుంభకుంభముల చేతఁ। జాలదీపించు ముత్యాలముగ్గుల చేతఁ గ
నుపట్టు పట్టుమేల్కట్ల చేతఁ। గమనీయపద్మరాగచ్ఛత్రముల చేత వృషరాజకేత
నశ్రేణి చేత॥ తే॥ మహితకర్పూరధూపధూమముల చేత। నవ్యమాణిక్యనీరాజన
ముల చేత। శంఖభేరీమృదంగఘోషముల చేత। వెలయు నవ్విశ్వనాథు దేవళము
గాంచె॥ వ॥ కాంచి యాసార్వభౌముండద్దేవతాసార్వభౌమునిం బ్రవిమలభక్తి
పూర్వకంబుగా దర్శించి సాష్టాంగదండప్రణామంబు లనేకంబు లొనర్చి చేదో
యి మొగిడ్చి వేదోక్తప్రకారంబున నిట్లని వినుతింపం దొడంగె॥ సీ॥ క్షీరాబ్ధిసంభవ
క్ష్వేళానలోగ్రకీలావళీ నిలకంఠాంజి రాయ। పవనాశనాధీశపర్యంకకంకప
త్రాస్త్రమితత్రిపురాసురాయ। మౌళీందుచంద్రికాజాలస్ఫురద్దేవనిమ్నగాకైర
వేందీవరాయ। పావనాచారసద్భక్తలోకానీకమానసాంభోజాతమధుకరా

య॥ తే॥ వసుమతీధరకన్యకావతంసలస్త। నాగ్రకాశ్మీరసురభిదోరంతరాయ।
మందిరాయితకైలాసకందరాయ। హస్తిచర్మాంబరాయ తుభ్యం నమోస్తు॥
క॥ నాదుమనోభ్రమరము నీ। పాదాబ్జమరందబిందుపానక్రియలన్। మోదంబం
దఁగఁ జేయుము। కోదండీకృతసువర్ణకుధరమహేశా॥ చ॥ అనుచుఁ బ్రియంబు
మీఱఁగ నియాత్మప్రదక్షిణమాచరించి మజ్జననముఁ ధన్యతఁ బొరసెఁ జంద్రకళా
ధరువిశ్వనాథుఁ బ్రా। వసమతిఁ గాశికాపురనివాసులఁ జూడఁగఁగంటి మంటిఁ జ।
య్యనఁ బెడఁబాపఁగల్గెను భయంకరకిల్బిషసంచయంబులన్॥ వ॥ అనిపల్కుచున
చ్చోటువాసి॥ సీ॥ నీలవర్ణాంగుఁ ద్రిశూలహస్తుఁ గాలభైరవుఁ జాలసద్భక్తిఁ గొ
లిచి। యన్నపూర్ణకు విశాలాక్షికాశ్రితదేవతాధేనువులకు వందనమొనర్చి। సిరి
బేరురంబునఁ జెలువొందఁ జేర్చిన కేశవస్వామికిఁ గేలుమొగిచి। ప్రత్యూహవా
ర్వాహపటలికా గంధవాహుని దుండివిఘ్నేశు వినుతిచేసి॥ తే॥ ప్రమదలీలలలో
లార్కుఁ బ్రస్తుతించి దండపాణికి సాంష్టాంగదండమొసఁగి। రూఢి వాసవభాం
డేశ్వరుని భజించి। యుపగతాఘంబు ముక్తిమండపముఁ గాంచి॥ వ॥ వెండియుం గ
ల్గువిశేషదేవతాస్థానంబులు దర్శించి కృతార్థుండనైతినని యొక్కరమ్యప్రదే
శంబు చేరియున్న నాసమయంబున నపాంగంబున నంగారకణంబులు రాలన్నృపా
లశిరోమణింగనుంగొని కపటక్రియాదక్షుండగు నక్షత్రకుండిట్లనియె॥ చ॥ ధరణిప
నేఁడు నెల్లియును దక్కువగా నెలనాళ్లునయ్యెనే। నరసితి లెక్కఁబెట్టితిమి యా
యము లేదొకవీసమైననే। వెరవుననింక మాఋణము వేగమెతీర్చెదొ కారమిన్న
కే। సురిఁగెదవో వివేకగుణశూన్యతఁ బొందియ సత్యవాదివై॥ క॥ భూదయితవిన
వెయాల। స్యాదమృతం విషఘటంచు నార్యజనంబుల్। మేదిని నెల్లెడఁ జెప్పఁ బ్ర। మా
దము మితిగడచెనే నివాసింద్రుని చేన్॥ తే॥ మనుజనాథవృథా ప్రయోజనమునం
దుఁ। దెలియనేరక యూరక దినదినంబుఁ। బ్రొద్దుఁ బుచ్చుచు మాయప్పు సుద్దియెల్ల
మఱచియున్నాఁడవిది భావ్యమా తలంప॥ చ॥ ఇఁక నొక మోటమాత్రనొకయిం
చుక నిల్పక క్రూరవృత్తిఁ గౌశికముని మీఁద నానయిడి చెచ్చెర నంగడి నడ్డపెట్టి పా
యక బహుబాధలం బొదలునట్లుగఁ జేయక మాధనంబు రా। దకట నృపాలయు
ష్మతగవాననుసిష్ఠుఁ జేయ నేటికిన్॥ ఉ॥ ఎంతయు దోషమయ్యె ముని యెప్పుడు వ
చ్చునొ వచ్చినప్పుడేఁ। గొంతయు స్వాపతేయమిదె కొమ్మని యియ్యక యున్న రో
షిత। స్వాంతుఁడగున్ మునీశ్వరుఁడు సంశయమించుకనైనఁ గల్గదా। కంతువిరో
ధికిం దరముగాదణఁపంగ దదీయకోపమున్॥ క॥ పితజపహోమనియముఁడ। నై
తిరిగితినిన్నుఁ గూడి యరకాసయినన్ జేతికి వచ్చినయది లే। దీతుదకుం గినుక వొడ
[illegible]మదిన్॥ క॥ ఇదె యిచ్చెద నదె యిచ్చెదఁ। బదపదఁడని యా సంభాషిప

లుదెఱఁగుల నా హృదయమునొప్పించితివిఁక । గుదిత్రోసెద సేదునిన్నుఁగొం
కకయుచటక్॥ తే॥ అదనుపదనసెకూర్చి మాయప్పఁదీర్చి। పొమ్మునీవన్నఁబోమె
య్యాపోయెమాని। బడలిజీతముపెట్టనిబంటనగుచు। వెఱచి నాకేలనీవెను వెంటఁ
దిరుగ॥ చ॥ నినుఁగినియంగఁజాలక వసిష్ఠవ గాధితనూజు మానసం। బున కెడనైె
లఘుత్వమునఁబొందఁగ నేటికి నాకు నీవసె । మన్నమున బుద్ధియూఁది యొక మా
గణముఁ జేసెదవంచునుంటిమ । న్నఁదొరిఁగించినీ దొరతనంబుడుపందడవి
తలంపఁగన్॥ వ॥ అనియిట్లుత్తైలంగునసత్యవ్రతకుండు పలుకు నిష్ఠురాలాపంబులు
బాణంబులంబోలె మనోఘాతంబు సేయుటయు నారాజన్యచూడారత్నంబు
వ్రీడాదైన్యంబులు ముఖారవిందంబునసందడింప నమందవ్యాకులత్వంబునం
బొంది పుత్రుండును గళత్రంబును దక్కఁ దక్కిన విత్తంబణుమాత్రంబునుం గల్గ
మికిఁజింతాఘనస్వాంతుండై చంద్రమతిం గనుంగొని యేమియుం బలుక నేరక
యూరక బిట్టు నిట్టూర్పులు నిగుడ్చుచు నానతశిరస్కుండైయుండుటయు నవ్వి
ధంబు నిరీక్షించి యాపురంధ్రీశిరోమణి యింగితాకారభావజ్ఞతావిశేషగుణధు
ర్యయు సవినయవివేక గాంభీర్య భాషాచాతుర్యయునై జీవితేశ్వరుం గనుంగొని॥
ఉ॥ సండిన వేడ్కలోకములు సత్యము సన్నుతి సేయ ధారిణీమండలమెల్ల నేలినస
సమగ్రయశోవిభవుండవీవుమా । త్రాండకు లేశమూధునివిధంబున భ్రాంతివ
హించి చింతనై। నుండుట పాటిగాదు ధృతియుల్లమునస్వలసిల్లఁజేయుమీ॥ ఉ॥
మిక్కిలిదీనతం బొరయ మీకిది యేటికి నేడు నెల్లియుం। దక్కువ చూచినన్ మితిది
నంబుమహీరమణాగ్రగణ్య యీ। యక్కలకేయుపాయమున నైననువిత్తముఁ
గూర్చికీర్తిఁజెం । పెక్కఁగమానివర్యుఋణమిప్పుడతీర్చుటమంచిదారయన్॥
తే॥ మోసమగునప్పుదీర్పకమున్న యొక్క । గడియతడవైనమితిసరిగడచెనేని।
క్షితితలేశ్వర నిన్ను బొంకింపఁబూని । కంకణముగట్టుకొన్నాఁడు గాధిపట్టి॥ చ॥
పలుమఱుమిమ్ము నివ్వటువుపాయక్కయుగ్రతఁబల్కు నిష్ఠురో । క్తులకు నోకింత
యైన మదిదుఃఖముఁబొందకుఁడీతఁడెన్నిభం। గులఁగడమానసీయఁడుతగున్న
నకితనియాజ్ఞ సేయనో । జలజసఖాన్వయాభరణ సత్యవచోవిభవప్రతిష్ఠకై॥ ఆ॥
పార్థివేశ యడిచిలి పాలు ద్రావించిన। చందమీమునీంద్రసందనుండు। కినిసిఋణ
ముదీర్పుమనిమిమ్ము మాటికిఁ బరుషభాషణములు పలుకు టెల్ల॥ శా॥ రూపంబుల్
తగుతోఁటలుం జెఱువులుంగుళ్లున్ ధరన్నిల్పఁగా। నే పుణ్యంబొనగూడు మత్యా
లకు ధాత్రీశాన్వయ గ్రామణీ। యా పుణ్యంబు రయంబ ప్రాప్తమగు నిత్యస్ఫూర్తి
మై సత్యభాషాపారీణులకున్ వివేకము మదిన్ సంధిల్ల నూహించినన్॥ ఉ॥ కావు
నసత్యవాక్యగుణగౌరవసంపదలేకమాత్రము। [illegible]

త్వముఖీమణిఁగనిత్యకీర్తిమహా। రావళులందిశాజలరుహారిముఖీకుచకుంభపాళి కల్। శ్రీవిలసిల్లుచుండఁగయిసేయుము రాజులుసన్నుతింపఁగన్॥ తే॥ అర్థమునకి ష్టపడొందుపాయంబులేదు। వినుముధీరతతోననువిక్రయించి। తీర్పుసగమైననేడుగాథేయురుణము। కడమకొకకొయుపాయంబుగలుగునెల్లి॥ వ॥ అనవుడు నంతరంగముననంములు నాటినకంటెదుఃఖము। బ్బినవెఁగడొందిభూవిభుఁడు ప్రేమునఁజంద్రమతీసతీమణిం। గన్గొనిపల్కెనశ్రువులుకన్నులఁగ్రమ్మఁగఁబ ద్మగంధియిట్లనుచితరోషభాషణములకట్టపలకఁగనీకుఁబాడియే॥ క॥ దురి తంబుగట్టుకొంటివి। హరహరవినరానియట్టియతిపరుషవచ। స్ఫురదగ్నిశిఖలు నాక। మఱరంధ్రవిపినములఁజొనిపినలినదళాక్షీ॥ చ॥ ఇలఁబరికించినంబతులకె ట్టిప్రయాసముఁబొందిరైనఁగాం। తలదగుభంగిఁబ్రోచుటయెధర్మము లేమ లవిక్రయించిరో। జలరుహనేత్రభర్తలకుజన్మసుఖస్థితిఁజెందియుండఁగా। సలిమలవేణులిందులకునందులకుంబరభోగహేతువుల్॥ క॥ కులశీలరూపగుణ ములుఁగలిగినసతిభార్యయగుచుఁగనుసన్నలని। చ్చలు మెలఁగనుండుపురుషుని। కొలువముచెలువమ్ముగంధసింధురగమనా॥ క॥ సతినమ్మి బ్రతుకఁబూనెదు। పతి కంటెఁద్రోసకారిపరికింపఁగనీ। క్షితిలోనలేఁడునావుడు। ధృతిమెఱయఁగన పుడుసాధ్విన్నృపుకిట్లనియెన్॥ ఉ॥ అంచితసత్యవాగ్విభవయాపదఁజెందినవిత్త మెల్లవఁజించికులాంగనంగరుణఁజేకొనఁగాఁదగుభార్యనైనని। ర్వంచనవి క్రయించియనివార్యవివేకశౌధురీణతా। భ్యంచితవృత్తిభర్తకునుప్రద్రవ ముంబెడబాయఁగాఁదగున్॥ క॥ భూవరవివరింపఁగభా। ర్యావిక్రయపాతకం బునైననుబాయంగావచ్చుఁగానిమిమి। ధ్యావాగ్దోషంబుఁబాయఁదరమెవ్వ రికిన్॥ తే॥ అనృతభాషణుకంటెదోషాధికుండు। సత్యవాచాన్వితునికంటెనిత్య సుకృతి। వెతకిచూచినఁబొడమఁడుర్వీతలేశ। పవనభుక్స్థానవామరభువనముల నః॥ క॥ దారసుతాదులమోత్తము। గోరెదువారలకుఁదగదుకూడఁగననివి। స్తా రమతిసూరిజనములు। ధీరతఁదన్మోహలతలఁద్రెంపుదురనఘా॥ మ॥ ప్రతికూ లోక్తులుపల్కఁగావలదుభూపాలాగ్రణీయిత్తఱిన్। ధృతిఁజిత్తంబుననిల్పిది గ్భరితకీర్తిస్ఫూర్తితోఁగూడిసూ। నృతవాక్సంపదఁబొందుభూజనులుఃవర్ణిం పంగనామీఁదిమో। హతమఃపుంజముబాపుచిన్మయవివేకాదిత్యబింబంబుచేన్॥

వ॥ అనిదండప్రణామంబులాచరించి కరకమలంబులుమొగుడ్పుటయునగ్గంధగ జగామినింగనుఁగొనివసుంధరావల్లభుండుల్లంబుననొక్కింతధైర్యంబవలంబిం చియిట్లనియె॥ తే. ప్రసవకోమలివిన్నునాడుభయదమగుచుఁ। బేర్చుకార్చిచ్చుబ్రా రఁగఁబంపినవిశేషదోషకారికిఁగఠినచిత్తునకునాకు। నిష్కృతిదెంపుసేయుట

యెంతకైనన్॥ శా॥ ఏణీలోచన నానిమిత్తమున నీకీపాటు పాటిల్లెనే। క్షోణీనాథు
ల రాణివాసములు జత్కుఃకౌతుకావాప్తిని। శ్రేణీలాలితహర్మ్యవాటికలలో శ్రీ
దాసీశేషంబులం బ్రాణేశాన్వితవై నిరంతరసుఖప్రౌఢిన్ వినోదింపఁగన్॥ తే॥ సక
లరాజన్యకన్యకాజనములపుడు। నీకుఁ బరిచర్య సేయుచు నెమ్మిఁ గొలుతు। రత్త
లేక్షణ యిపుడు నిన్నొక్క ఱునికి । దాసిఁగా విక్రయింపంగఁ జేసెనజుఁడు! ము॥
తనుమధ్యన్ హరినీలవేణి బిసహస్తం బక్వబింబోష్ఠిఁ జం ।దనగంధిం బికవాణిఁ బి
నకుచం గాంతామణిరత్నంబు నా। కనుసన్నన్ మెలఁగంగ నేర్పుగల రాకాచంద్ర
బింబాననన్ ।నినుఁ బాపెన్ విధి నేఁటితోఁ గలువకంటీ నిర్దయస్వాంతుఁడై॥ తే॥ తరు
ణి నామాట కడు గెంటుఁ దాటవెన్నఁడు। పతివ నామానసమునఁ బాయక వసింతు।
వింతి నాకన్న పెన్నిధి వెన్నఁ జూడ లలన నాపూజ్యసామ్రాజ్యలక్ష్మి వీవు॥ సీ॥ మంది
రారామసీమంబులై విలసిల్లు భయదాటవులు పద్మపత్రనయన। కనకహర్మ్యం
బులై కనుపట్టు సానువద్గహ్వరాంతరములు సింహమధ్య। పట్టెమంచము మీఁదిప
ఱుపులై శోభిల్లుఁ బూరిపానుపులు కర్పూరగంధి। శాల్యోదనంబులై చవులు పుట్టఁ
గఁ జేయు శాకపాకాదులు సదమలాంగి। గరిమ నినుఁ గూడి చరియించుకతన నాకు
నిందుబింబాస్య యిన్నాళ్లకిపుడు నేఁడు। పొగడఁదగు నాదు రాజ్యవిభూతులెల్ల।
నేలయుఁ బెడఁ బాసిపోవుట యెఱుకపడియె॥ క॥ ఏణాక్షి నిన్నుఁ బాసినఁ। బ్రాణం
బులఁ బాసినట్లు భవదీయగుణా। క్షీణప్రతిభావిభవము। ద్రోణిక గా నేఁ దరింపు
దున్ విపదబ్ధుల్॥ వ॥ అని చింతాపరంపరాయత్తచిత్తుండై యున్న యానృపోత్త
ముం గనుంగొని వెండియు బ్రచండకోపంబునం దాపసకుమారుం డిట్లనియె॥ శా॥
ఆలస్యం బొనరింప నేటికి నృపాలా తెమ్ము మా సొమ్ము స।త్యాలాపంబులు నిల్పదేని
మతిమోహంబి వ్వేడ్కన్ మానుమీ। జాలిం బొందెదవాలి నమ్మి టకుసంసారంబు
పై భ్రాంతి నో। యీలాగుల్మన మెచ్చు గావు తుది నిన్నింతైనఁ బోనిత్తునే॥ క॥
ఇకఁ గలువకంటి నమ్మక। తకఱాన సెలవుఁడుగల దెతరిరంపఁగనీ। యకఁట యకధ
నము గూర్పఁగఁ। గ్రక్కున నంగడికి రమ్ము కాంతయు నీవున్॥ ఉ॥ పోయిన యంతవ
ట్టునకుఁ బోకడ పెట్టుము శీఘ్రవృత్తిమై। నీయుడు రాజబింబముఖి నేటికి నూరక
మాటిమాటికిన్। మాయలు సేయ నీకుసదిమానవనాయక హేయమైనగా। ధే
యుని తోడ నొక్కమాటి తెంపున నాడుమ సత్యవాక్యముల్॥ వ॥ అని కేలు గేలం గీలిం
చి తివిచియనుద్యోగించుటయు నమ్మునికుమారునిష్ఠురవచనంబులకుం గలంగి యా
య్యాదిమ చక్రవర్తికులాంగనా విక్రయార్థంబఁ బట్టణ విపణిమార్గంబున
కుం జనుదేర నయ్యవసరంబునఁ బౌరజనసమాజంబులత్యంత సంభ్రమంబున నం జ
ను దెంచి। సీ॥ ఆజానుదీర్ఘబాహాదండయుగళంబు మేఁగుసానకుఁ బోలు నేత్ర

బుఁ బ్రాభాతజలజాతపత్రనేత్రంబులుఁ జాలవెడల్పైనఫాలతలము। నాకాశ
మణిబింబనికాశతేజంబుఁ గంబుబిబ్బోకంబుఁ గలగళంబుఁ । బద్మరేఖాస్ఫూర్తిఁ
భాసిల్లుపదములు సింహంబుఁ దలపింపఁ జేయు కటియు॥ తే॥ కలిగి యొప్పారి రెండ
వకైటభారిమాడ్కి నున్నహరిశ్చంద్రమనుజవిభుని। నని ఋషిగణములు విలోక
నమొనర్చి। యుల్లమున సమ్మదంబున వెల్లివిరియ। ఆ॥ ఇమ్మహానుభావుఁ డెవ్వఁడో
యెఱుఁగంగఁ బోలదధికతుహినజాలపిహిత। కమలసఖుఁడు పోలెఁ గానంగన
య్యెడు। నెచటి నుండియొకో యితని రాక॥ చ॥ శిరమునఁ బూపచందురుఁడు చే
న్నువహించిన మేరుధన్వియో। యురమునఁ గౌస్తుభంబు చెలువొందిన యిందిర
ప్రాణనాథుఁడో। కరమునఁ శైలభేదియగు కైదువ యున్న శచీకళత్రుఁడో। తిర
ముగ నీతఁడంచు వినుతించిరి హంసకులావతంసమున్॥ వ॥ ఇట్లు వినుతించి యతని
పిఱుందం జనుదెంచు నాత్రైలోక్యసుందరియగు చంద్రమతిం గనుఁగొని॥ సీ॥
అరుణాబ్జచరణకాహళజంఘ కదళికాస్తంభోరు పృథులినతలనితంబ। యావ
ర్తనాభి పంచాననమధ్య చక్రస్తని బిసహస్త కంబుకంఠి। బింబోష్ఠి దాడిమీబీజ
రదన చారుతిలప్రసూననాస యిందీవరాక్షి। కాముకభ్రూయుగ కైరవాప్తశక
లఫాలపుష్కరానీలవేణి। తే॥ మత్తగజయానచంద్రికామందహాస। ప్రవిమలస్వ
ర్ణకేతకీప్రసవగర్భదళతనూవర్ణ పరిపూర్ణధవళకిరణ। వదనయీయంతి
చెలువంబు వశమె పొగడ॥ చ॥ అనికొనియాడుచుండ వినరయ్య కృపామతిఁ బౌరు
లారస। జ్జనసుతకీర్తులార గుణసాగరులార మదీయమైనవ। ర్తనము సమస్త
ముం దెలియదాఁచక చెప్పెదనంచుఁ బల్కె। ట్లిజననాయకాగ్రణి ముఖాంబురు
హంబున దైన్యముబ్బఁగన్॥ తే॥ జలజహితవంశజుఁడను త్రిశంకుధరణి। జానిసుతు
డ హరిశ్చంద్రజనవిభుఁడను ద్రుహిణనిభుఁడగు గాధిపుత్రునకు ధాత్రి। దానమిచ్చిన
వాఁడను వారమహిమ॥ చ॥ అనిమిషలోకవర్ణితమహామహిమాస్పదమూర్తియైన
యి। మ్మునికులచక్రవర్తికటమున్న దక్షిణార్థము ప్రేమమిత్తు నే। నని యొడఁబడ్డవి
త్తమునకర్థినుపాయము లేమి నీవధూ। జనమణి నమ్మఁ బూనితిని సత్యముఁ బ్రోవఁ ద
మనంబు గొల్పుమిఁకన్॥ మ॥ అత్రిసమానులు విసుధాంశుకులీనులు మన్మథద్వేష
న్మిత్రనిభార్థవంతులున మేయబలాఢ్యులునైన బ్రాహ్మణ। క్షత్రియ వైశ్యశూ
ద్రకులసంభవులార మదీయభార్య స। త్పుత్రవతిన్ ధనార్థిని యిపోకఁ డఁబెట్టె
దరందు విల్వఁ గున్॥ సీ॥ నిద్దంపు నునుమించుటద్దంబుఁ బ్రహసించుముఖమండలము
గలమోహనాంగి। వెలిదమ్మితేకులవిభ్రమంబుల గెల్చు కన్నులుగల కలకంఠకం
ఠి బూవుగుత్తులతోడఁ బోరాడు న్యోవత్కుచద్వయము గలమ్రుగరాజమధ్య। గొంద
మతు మెదలకుఁ గొందఘటింపఁగఁ జాలు కుంతలంబులుగల గురునితంబ॥ తే॥ బ్ర

చ్చి పగడంపుఁ డీఁగకు హెచ్చు జూపు। కె.పువా తెఱఁగల రాజకీరవాణిఁ। బ్రబల
తిఁ గాంచిన పాలిభాగ్యలక్ష్మి। విక్రయించెదఁ గొనరయ్య వేగవచ్చి॥ క॥ కులసతిన
మ్మెడు వేఁదుఱు। గలడే యని పరిహసింపఁ గావలవదు నా। పలుకులు వినినసుఁగృ
పతో వెలయఁగ రక్షింపరయ్య వేడెద మిమ్ముల్॥ వ॥ అనియత్యంత దైన్యంబున నం
గులాంగన విక్రయంబు గావించు నా చక్రవర్తిఁ గనుంగొని పౌరజనానీకంబు
లు శోకాతిరేకంబున॥ చ॥ అకట వెడంగు గాఁడె ధరనారయ నీనరనాయకుండు
కో। శిఖుక పటంపు వాగురలఁ జిక్కి యొకింత మెఱుంగ లేకక। ల్పకనిభ దానవిస్ఫు
రణఁ బాయక సర్వమహీతలంబునూ। రకయొసఁగంగ నేటికి విరక్తి జనింపఁగ వే
గిరించుచున్॥ క॥ అదియును గాక కులాంగన। సుదతీరత్నంబు నమ్మజూపుచు నున్నా
డీ దెయ్యాతని బుణముననై। వెదకినధర లోన సిట్టివేఁదుఱు గలఁడే॥ తే॥ కొంత
పాత్రపుటీవి గాకింత లేసి దలము తప్పి వచ్చియూపు లుత గు నెయియ్య। ఇచ్చి మఱికో
లుకొన లేక యేపుదఱిఁగి। పోవఁ దెగడ రెజనులు దుర్బుద్ధి యనుచు॥ క॥ దారసుత
యుక్తముగ సం। సారంబంతయును విడిచి చరియించు మహా। వైరాగ్యనిధియొ
యీవసు। ధారమణుఁడు ధరణి యెల్లఁ దపసికినొసఁగన్॥ ఉ॥ ఇంకొక నాటి మే
లునకు నిప్పటి సౌఖ్యముఁ బాసి యెంతయుం। బొంకము తూలియుండుటయు బు
ద్ధియొకో పరికించి చూచినన్। శంకయొకింత లేకయతి సాధ్విసరోరుహపత్ర నే
త్ర నేణాంకముఖిన్ విలాసవతి నమ్మఁగఁ బూనె వివేకహీనతన్॥ క॥ నాలుక యొ
ట్టాడెనొ యీ। నీలాలక విక్రయింపఁ నృపతికి మోహాం। బేలీలనుడిగె ధైర్యం। బేలా
గునఁ బాదుకొనియె హృదయములోనన్॥ ఉ॥ ఈ యెలదీఁగఁ బోడిఁ గృపయిం
చుక కల్గక విక్రయించుట। న్యాయము మేదినీపతికి నారయ నక్కట యెంత కల్గి
నం। బాయక స్వాపతేయమొక భంగి మహింబడయంగ వచ్చు గా। కే యెడనైన
నిట్టి శరదిందుముఖిం బడయంగ వచ్చునే॥ వ॥ అని పలుకుచుండ వెండియుఁ గొంద
ఱు లోకో భిన్నరుచి యను వాక్యంబు నిక్కంబు గా సిట్లనిరి॥ ఉ॥ ఈరవివంశదీపకు
ని నేటికి నేరములెన్న భూపతుల్। ధారుణి దొల్లి విప్రులకు దానములియ్యరొ వి త్త
మెల్ల మహో। దారతతో నొడంబడరొ దర్పమునం జలపట్టియీగతిన్। ఘోర
విపత్పరంపరలఁ గుందఁగఁ జేయరు గాక క్రూరతన్॥ క॥ కడుభక్తి మ్రొక్కఁ జను
చో। గుడిమీఁదం బడినయట్లు కువలయపతికిన్। బడిబడి దానములియ్యఁ। దొడిబడఁ
గౌశికుని చేత దొసగులు దగిలెన్॥ సీ॥ కాపట్యమును దీర్ఘకోపంబు గర్వంబు యతి
తుల కేటికి మహీపతుల యెడల। నలఘువివేకశూన్యులు భూమి దివిజులు విపరీత
ము లీవిరివృత్తులెల్ల। విశ్వసింపఁగ రాదు వీరి వెయ్యైన నత్యంత మాయావాదుల
రసి చూడ। నుపకార మొనరించిన పరమపుణ్యులకపకార మొనరింతురదను వేచి॥

తే॥ బలిదనుజుఁ జేరి వామన బ్రహ్మచారి। మును పదత్రయమాత్రంబు భూమి వేఁ
డి। పిదప నాతని బంధించి పెంపుడించి। మూని త్రొక్కఁడె పాతాళభువనమునకు॥
చ॥ అరయఁగ శ్యేపాదివసుధామరివర్గము జామదగ్న్యుచే। ధరణితలంబు
సర్వమును దంచితలీలఁ బరిగ్రహించి యా। నిరుపమదానకల్పకమునీంద్ర ధి[illegible]గ
మునందునైన నుస్థిరముగ నుండనీక యతిశీఘ్రముగన్ వెడలంగఁ ద్రోయరే॥ ఉ॥
ఇన్నియు నేల కౌశికమునీంద్రుఁడు దొల్లి వసిష్ఠుని టచి। ష్టాన్నముల భుజించి
తుది వాతని కగ్గొనరించెబూని నే। డిన్నరనాథుకోత్తమునవీనవితీర్ణనిధా
ననిత్యస। త్సన్నుతుఁ జాలులాఘవము నొందఁగఁ జేయుచునున్నవాఁ డొగిన్॥
తే॥ అనుచుఁ బలుకుచునుండఁగ నందులోన। నొక్కకొంద ఋపాణిపయోరుహ
ములు। కర్ణపుటములఁ జొచ్చి దుఃఖము జనింప। విశ్వనాథుని కాశికావిభునిఁ దలఁ
చి॥ క॥ విత్తము గలదని నరనా। థోత్తమ కామినులఁ గొనఁగ నుచితంబగునే యొ
త్తిలి వారల నుడికపుఁ దొత్తులఁ గానేలఁ జాలుదురె మన బోఁటుల్॥ క॥ మన మె
క్కడ నివ్వనజాలుదురె మన బోఁటుల్। క॥ మనమెక్కడ నివ్వనజా। ననమెక్క
డ గర్వమున ధనంబిడి తెగువం। గొన నెక్కడ వరవృదుగాఁ। బనిఁగొన నెక్క
డఁ దలంప భావ్యంబగునే॥ ఉ॥ కోరి తలంప సింహమునకున్ వటిసింహమెకాక
దండమె। పారఁగ జంబుకంబపనె ఘటిపరీతసమస్తధారణీ। భారము పూ
నికీశ్వరమఁ బాయనియాతని కెంతుఁ బ్రాపుకా। శీరమణుండు దేవగణసేవ్యుఁ
డు శంభుఁడు గాక మర్త్యుఁడే॥ వ॥ అని యుగ్గడించుమునకిచ్చెలువవిలువం గర్త
వ్యంబు కాదని పురజనంబులు నిజమందిరంబులకుం జనిరంత॥ సీ॥ గాధినందనుని చే
బోధితుండై శైనైశ్చ కటమున్న యుప్పాకి నరిగి। వికృతమహాసురవేషంబు గై
కొని కపటవృత్తిక్రియాకిపుణుఁడగుచు। గణనసేయఁదరంబుగాని సమగ్రసంప
దగల్గియును భవింపఁగలేక। పచ్చపైకంబైన వెచ్చంబు సేయుట స్వప్నంబునను
గాని వార్షిగాఁగ తే పడ్డికషు వెక్కసంబుగా పొడ్డి పెకుక। చోటుల బుణంబు
లిచ్చి నిష్ఠురతఁ బూని। కాలకౌశికుఁడను పేరఁ జాలు దీవ। భావ పెల్లనుదనయందు
బాదుకొనఁగ। ఉ॥ ఈభువిఁ బాముకుం బలియునీగకు గాటును నీకవెంత యున్।
లోభపరాయణాత్మకులలోన బ్రసిద్ధుఁడతండనంగనిం। ష్ప్రాభవవృత్తిఁ బూని
కలుషంబున కోడకమానసంబునం। దాభయమేమియు న్నగ్రతర దానములొలిఁ బ
రిగ్రహించుచున్॥ తే॥ మెలఁగువాఁడంగ డికివచ్చి మేదినీశు। మాటలాలించి మిగు
ల సమ్మదమొందె। దమ్మఁడిక నేడు నా చేతఁ దగులువడియె। గౌశికుని ప్రీతినొం
దింపఁగలిగెఁ బాకు। సీ॥ ఎదురవ్యోనాడఁ బోయి నతీర్థ మద్భుతమావహిల్లంగ
నీయవసరమున। గపటకృత్యంబు బుకల్పించి వెలపించి బెదరిపోవంగఁ జేయు

దున్నపాలు! గా దేని మదిలోనఁ గరుణారసము పుట్టు నుచిత వాక్యంబు లనూఁ
డెంధి! వక్రించి కులకాంత విక్రయించు తలఁపు సర్వంబు నుడుపుదుఁ జతురలీల॥ తే॥
నంతలో వేఁడు నెల్లి యనరిగె నేని! కడచు మితి బాఁకు పౌర యుభూకాంతు నడు
వు! నలుచుఁ గృతనిశ్చయుండయి యాతఁడంత! నృపశిఖామణి ముందఱ నిల్చుట
యును॥ సీ॥ దేవురించు చువా జెదే ఆమ మొగమునఁ బడఁబాఱు మం డెకిబడుగుతో
డలుఁ బాలు పేది మెదుకకంపున నీరు సిగయున్న బల్లమీసము లి నుబిల్లి కండ్లుఁ జిం
బ్బోతు గడ్డంబుఁ జెడ్డచూపులుఁ జాలఁ జివికిన కోలయుఁ జింపిగోచుగుఁ! బాఁచదో
వతులు ౧ బంచాంగమును ఫాలతలమునఁ బట్టైవర్ధనముఁ గలిగి॥ తే॥ ముష్టిమెత్తి
నధాన్యముల్ముడిచినట్టి! ముఱికిబట్టలు మూపు పైదఱచు వ్రేల! సేవ మొనరించు మా
యావహీను పర్వుఁ గాలకౌశికఁ బూచె భూపాలకుండు॥ వ॥ చూచి యతని యా
ఱుతం బెనంగొని యున్న యజ్ఞోపవీతంబు లకతంబున వహీ దేవురింగా నెఱింగి కర
రారవిందంబులు మొగిడ్చి వందనంబుఁ జేసి వమందహాసంబొనర్చి యా రాజమం
దారునకు నతండిట్లనియె॥ తే॥ నీదు వంశంబు నడకయు నిశ్చయము గఁ! దెలియునం
దాఁక నాశీర్వదింపరాదు! మాకు నెఱుఁగంగఁ జెప్పుమా నీకులంబు! వర్తనంబు ని
జంబుగ వలయుఁ దెలియ॥ క॥ ఎవ్వండ వీవు నీవా! రెవ్వరు నీనామధేయ మెయ్యది
మిగులన్! నివ్వటిలుచులుకం దనమున! నివ్వనితన్ విక్రయించె దేయకట-అకటన్॥
సీ॥ వివరింపబడి కాఁడవు వ లేను వ్వాఁడవ వయవస్ఫురణ చేసదటు గల్గి! కూలిప
నల్ సేయు హాలిక వృత్తికినోపు దువీకృత్యముచితమగునె! దూరదేశము పోయి
ఘోరమార్గంబున బలిమిమైఁ దెచ్చిన పరవధూటిఁ! గలుషంబునకుఁ దలంకక భా
ర్యయని బొంకి విక్రయించుట మాకు విశదమయ్యె॥ తే॥ ఆ రెకులు చూచి రేని మహా
ప్రమాద! మీవిలాసిని విడిచి నీ వెచటికయిన! వేగ నుఱుము కాదేని విశ్వసించి!
పూని నా యుపదేశించు బుద్ధి వినుము! ఉ॥ బాసి సెగాఁగ నీ వికచపద్మదళేక్షణ దా
ర వాసిస! ష్మానము మీఱ నాకొసఁగుమా భవదీయకృతాపరాధముల్! పూనిక
నేను గైకొని ప్రభుత్వము గాసఁబడఁగ నిల్చిరె! వానికి లోఁగ కెంతియొరవచ్చినఁ
గాక్రైదని న్నుఁ గూరిమిన్! క॥ అని యీగతిఁ బల్లఱవులు! గొనకొని యఱవంగ విప్ర
కులజుని తోన! మ్మనుజేంద్రుఁ డధిక ధైర్యంబు వనిట్లని పలికె శంకపొందక తెలివిన్,
మ॥ అవివేకంబున విప్రలాపముల నేలా పల్కెదీలాగునన్! రవివంశుండఁ ద్రిశంకు
నందనుడనే రాజ్యంబు పాలించుచో భువిలో నెన్నఁడు ఘోరవాక్యము వినన్ భూ
దేవ యిన్నాళ్లకున్! జెనసోఁకెన్ మదిలో నసహ్యముగ నీ చేతన్ మహాదోషము
ల్! చ॥ అతిశయరోషసంయుతమహాహిభయంకరమండలాగ్రఖం! డితరిపుదంతి
కుంభతటనిర్గలమౌక్తికరాజిఁ బూనియా! యితజయలక్ష్మికిన్ బరిణయాంగము

గాదల బ్రాలువోయు పాత్రత గల క్షత్రవంశజాకరంబులు హాలికవృత్తి కోర్చునే
చ॥ భయమునఁ బొంది దైన్యమునఁ బాఱుఁడు వచ్చి మఱుంగుఁ జొచ్చినం దయఁజాలు
కొత్తఁగా నభయదానమనూనము గాఁగ నిచ్చి ని శ్చయమతితోడ బ్రోచుట దియ
క్షత్రియధర్మము గాక నాకు ని న్నియును బరిత్యజించి మహి నిర్జరు చాటున నుండ
బాడియే॥ క॥ ఆలాగున జరియించిన నేలా ధరియింపవిల్లు నిషువుల పెల్లున్ వాలు
కరవాలు నసువుల కీలు ఘనశ్రీలు విమలకీర్తుల మేలున్॥ క॥ బిట్టుదను మోవవచ్చిన
పట్టున ధైర్యంబు వదలి పలుమఱు మిగులన్ రట్టు పడితమకిమదిలో నట్టిట్టనె నేసిరు
వ్వరానరి వారల్॥ సీ॥ సర్వసర్వంసహా చక్రంబు గాధినందనునకు నేర్పడ దారబో
సి యాజటిలోకబిడౌజునకట మున్న యజ్ఞకారణము నెయ్యమున నియ్య కొనిన
విత్తమునకు వనజాయతేక్షణ విక్రయింపంగ నుపక్రమించి నాడ హరిశ్చంద్ర నా
మధేయాంకుఁడ నీలీల దుర్భావ లేల నీకు॥ తే॥ మిన్నకుండుము కాకున్న మెలఁతఁ
గొనఁగ జాలితివయేని హేమనిష్కములు కోటి జట్టిగా నిచ్చి మన్మనస్తాప మెల్ల
బాపికొనవొమ్ము విప్రయీషద్మముఖిని॥ ఉ॥ నావుడు బ్రాహ్మణుండు నరనాథునకి
ట్లనుఁ గొంత సత్యవాచావిభవంబు గానఁబడెఁ జయ్యన నెయ్యెడ మాకుఁ గర్ణసౌ
ఖ్యావహమయ్యె నీ వచనమారయ నీకు నభీష్టసిద్ధియౌ భూవర యింత దైన్యమున
బొందఁగ నేటికిఁ జక్రవర్తికిన్॥ చ॥ వినుఁడిక నొక్క బుద్ధి పృథివీతల నాయక నా
దువాక్యముల్ మనమున వేఱ యొందుఁగ దలంపకు పౌరులు గేలి సేయనం గనఁ
గొనరయ్య యంచు నధికంబగు దీనత వాడవాడలన్ గొనకొని పల్కుచుండుటిది
కూళతనంబు తలంచి చూచినన్॥ క॥ రేయును బగలును నయమున బాయక యడి
యాసఁ జూపి భ్రమయించుచు నా నేయెడల నప్పుదీర్పక త్రోయుట నేజాణత
నముతుదిఁ బరికింపన్॥ క॥ గాసిలి యప్పుల వారలు తీసినకొట్టులను గలవెధ్యతిఁ బ
రికింపన్ వేసరి పలుమఱు నడిగి ప్రయాసమున కునోడి తారెయరుగుదు రెందున్
క॥ నేర్పున నప్పులుగొని తుదిఁ దీర్పక దక్కించుకొనెడి తెరువులు నేసి నేర్పఁడ జె
ప్పెద నువినుమ వార్పతికులతిలక మిగుల వనువు పడంగన్॥ సీ॥ తన భూమి వదలక
ధనవంతులగు వారి ముంగ్లను నెడ తాఁకు చెల్లి పొద్దుఁ జేరిమి ధ్యానమసాక్షము
ల్ సేయుచుఁ బ్రియములు నయములఁ బెక్కు చూపి విశ్వాస మొదవించి వృద్ధికిఁ జడి
యక తఱుచు పూఁటలును బత్రములుఁ బెట్టి యధిక విత్తముఁ గొని యరిగిన పిదపఁ
గొన్నాళ్ళకుఁ దనవర్తములు తెలిసి॥ తే॥ యంగడికిఁ దెచ్చి కోపించి యానవాడిచి
యడ్డ పెట్టినఁ దలఁకక యానమీఁద నిలిచి మానంబు సిగ్గును నెఱు విడిచి యుఱక
మిసిమింతుఁ దును గాక యుండవలయు॥ శా॥ ఈరీతిన్ దల ఆఱు చేసికొని వారే
మన్న మాటన్ నోరొక్కింత యనెత్తకున్నఁ గనిముందుఁ డీఁ కడీఁకస్త

సీ॥ జేరెఁ విత్తముపోవఁగాక మరలఁ జేకూఱు నేయింక నేలారోఁత ల్వలదం
చూఁబోదు నృపాలా తారెఁకౌశ్యాన్లకుఁ॥ క॥ ఇమ్మహీనసత్యవాక్యం బమ్మయి
తాఁ గెడి నెవలవదణు మాత్రంబుఁ। నెమ్మనమున శంకింపఁగఁ బొమ్మీ సతినమ్మవల
దుబొంకిసఁజాలుఁ॥ ఉ॥ ఎ త పెనఁగిఁ గృహిణియిప్పటికమ్ముడువోదు నాకు
పాయాంతర మేమియుంబొడమదర్థముకూడదుకల్లలాడిఁ। బంతము తూలె
నంచుమతిఁ పలుకకమిన్నకయున్నవిన్ను। భూకాంతవధింపఁగాఁజను నెకౌశిక
మానికినింతయేటికిఁ॥ వ॥ అనుట యీదరహసితవదనుండై హరిశ్చంద్రుఁడద్ధరి
త్రీదేవునింజూచి నీవంటిలోభగుణవర్తనులకు నేతత్ప్రకారంబులు పన్యసింపంద
గుఁగాక, మాకుఁబొందువడునే, నీవింక నేమియుంబలుకక తలంగి చనుమనిన
కాలకౌశికుం డమ్మహీపాలుని సూనృతాలాపప్రభావంబునకు మనంబున న
త్యాశ్చర్యంబునొంది యిసమీకన్నపాలా నీకు నీయుపాయవిమోచనంబునకును
పాయంబులు గల్పింపంగోపించెదవని మఱియును॥ శా॥ భార్యం బోకడఁ బెట్టి నీవు
మఱిదాపం బేమియుఁ లేక గాం। ధైర్యంబొందఁగనున్నవాఁడవటయో పృథ్వీ
శమా కేటికిఁ। ధైర్యం బెంతయు వీటఁబుచ్చి వగవఁ దరిఁగంచి నీమీఁది తా। త్పర్య
స్ఫూర్తిని బుద్ధిఁ జెప్పిన విరుద్ధంబయ్యె నీకింతయుఁ॥ తే॥ అనుచు నడిగిన విత్తంబు నా
క్షణంబ। యిందమని మైఁడిటంకంబు లెన్నిపంక। జాప్తవంశజునకు నిచ్చి యమ్మహీ
సు। రాధముఁడు మానసమ్మున నగ్రోధమెసఁగ॥ క॥ ఆననపంకజసౌరభ। మానెడి
యలులనఁగఁ బొల్చు నాచంద్రమతీ। మానవతి కురులు వేగన। హీనమతిం బట్టితిగి
చెనెంతయు బలిమిఁ॥ తే॥ కొంతదవ్వీట్లు తిగుచుక ఘోరభంగిఁ। బుండరీకంబు ధే
నువుఁ బోలెఁ బోవ। దూడకైవడిఁ జనితల్లిఁ గూడ ముట్టి। యాఁగి వాపోవు సుతులో
హితాస్యుఁ జూచి॥ మ॥ ధరణీనాథుఁడు దుఃఖితాత్ముఁడగుచుం దైన్యంబుతో గద్గద
స్వరవాక్యంబులఁ గాలకౌశికుని దుష్టస్వాంతు వింబలెఁ భూ। సురగోవుం గొని
క్రేవుబాపుదురె నానుసూనుం గొనుండి చ్చేదస్న। రదిందుప్రతిమాన సుందరతనూ
సౌభాగ్యసంపన్నునిఁ॥ తే॥ జట్టిపనికి హేమనిష్కములు కోటి। తెచ్చి యిమ్మనట
యీ ధరిత్రీసురుండు। భానుకులమణిఁ జూచి భూపాల నీదు। పలుకనికరంబ యిం
కొకటి పాటి వినుము॥ క॥ ధేనువుఁ గొనుచోఁ గ్రేపును। ధేనువుతో విలువలోనిది
యకాకమహీఁ। ధేనువునకుఁ గ్రేపునకును। నానాయక వేఱు వేఱు జట్లుం గలవే॥
వ॥ అనుటయుఁ గాలకౌశికునకు నమ్మహీపాలుం డిట్లనియె॥ తే॥ ఇంక నో విప్రదుః
ర్భాషలెల్ల నుడిగి। నాదు వేఁడిన విత్తమంతయు నిచ్చి। సుతసమేతంబు గా నీ ప్ర
సూనగంధిఁ దోడుకొనిపొమ్ము కాదేనిఁ దొలఁగు మీవు॥ వ॥ అని యివ్విధంబున నమ్మ
హీసురుండును నవ్మానవేశ్వరుండును గలహింపన తత్రత్యుండు నిరీక్షించి యోవ

సంధరాధ్యక్షమీకిరువురకుఁ బరస్పరాక్షేపంబులఁ గోపంబు లేమిటికి మదీయవా
క్యంబులు ప్రియంబులగు నేని మీకిరువురకు మనంబు లైక్యంబుఁ బొందునట్లుగా నే
ను మధ్యస్థుండనై యథావిధిఁ దగవుఁ గావించెద వినుండనియమ్మహీపాలకుం జూ
చి· సీ॥ ఈచంద్రబింబాస్యనీ భూసురేంద్రునకీవు మొదల విక్రయించు వేళ। నీవిల్వ
లోని వాఁడీనందనుండు గాఁడు వేఱె పుత్రునికి నివిలువ వలయు।నని తేటతెల్లఁ గాన
వ్వాడ వివరించి పలుకక తోడఁబడఁ బడఁతి నతని।కమ్మితివటు గాన నాత్మజసహితం
బు కాలకౌశికునకీ కాంత దక్కు॥ తే॥ ఇంక నీవేమి పలుక నన్నృపవరేణ్య। పనికిరాదు
గతోదక బంధనంబు వలవదిఁక ననియద్ధరావరుని తోడ।వడుగు చెప్పిన పాడిక్కిఁ గ
డఁకఁ బొదలి॥ వ॥ కాలకౌశికుండత్యంత కుతూహలావేశంబున సపుత్రకనుఁ గదియఁ
దిగిచి యుపగూహనాది సంభావనంబుల నాదరించినం గనుంగొని యా రాజపు
రందరుండు తన డెందంబున॥ తే॥ తగవు ధర్మంబు విడిచి సత్యంబు వదలి।యితఁడు పి
లువని పేరంట మేగుడెంచి।పాఁడి జెప్పెదననుచు దబ్బరలు పలికెఁ। గాలకౌశికున
కునిచ్చకంబు గాఁగ॥ తే॥ కరుణవర్ధించి మృగశాబకంబుఁ గ్రోలు। పులికి నిచ్చినయ
ట్లయీ పువ్వుఁబోఁడి।విక్రయింపంగవలసెఁ బృథ్వీసురునకుం।దర మెఱుఁగేరికిఁ గడ
వంగ దైవఘటన॥ మ॥ అని చింతించుచునున్న భూరమణు దీనాకారమీక్షించియ।
వ్వనితారత్నము ధైర్యమెంతయు నిజస్వాంతంబులో నిల్పి నం।దనుఁడుం దానును వ
చ్చి పాదములమీఁదన్ వ్రాలి శోకంబునం। గొంకుం బల్కక ఘనబాష్పబిందువులు
దృక్కోణంబులం జాఱఁగన్॥ శా॥ ఓ ప్రాణేశ్వర యో గభీర జలధీ యో ధైర్యహే
మాచలా।యో ప్రాలేయమరీచి రూపవిభవా యో రాజచూడామణీ। యో ప్రత్య
ర్థిమదేభపాటనహరీ యో నిత్యసత్యవ్రతా।యో ప్రాభాతదినేశ తేజ నిను నే యో
జం బెడం బాయుదున్॥ శా॥ దీపింపంగ నొనర్తు వెల్లపుడు నర్థిన్ మన్మనోమోదము
ల్।కోపం బింతయుఁ జూపనోపనొడు దువ్వెక్కల్ నేరముల్ గల్గినన్।నాపూ
ర్వంబగు కర్మమెట్టిదియొ సంతాపంబు పాలం బడన్।బాపెం దైవము నేటితో దన
నునీ పాదాంబుజద్వంద్వమున్॥ క॥ కౌశిక సంయమి మాయా।పాశంబుల చేతఁ గ
ట్టుపడితిమి మదిలో।లేశము ధైర్యము వదలకు। మీ శాశ్వతకీర్తి సత్యమే యొసఁగెం
జుమ్మీ॥ క॥ క్షితినాథ యతో ధర్మ। స్తతో జయ యటన్న పలుకు సకలపురాణ స్మృ
తులు దెలుపంగ వింటిమి। సతతము సుకృతంబు నిలుపు సదమలబుద్ధిన్॥ మ॥
మకరగ్రస్తుని హస్తిరాజు ననుకంపాబుద్ధి సంశుద్ధిఁ బా। యక రక్షించిన లీలనో
ధరణీపాలాగ్రేసర నిన్నుఁ గాఁ।శిక మౌనీశ్వర పీడితున్ గుణనిధిన్ జేపట్టి రక్షిం
మన। ర్థిన్ మారీరమణుండు చక్రధరుఁడెంతే వత్సలత్వంబునన్॥ శా॥ శ్రీకం
ఠుండు పినాకపాణి గిరిపుత్రీవల్లభుం డాతతా। ఘౌకేళీనిపుణుండు బాలశశిరే

ఖామాళి వేదాద్రిసీ । మాకంఠీరవమూర్తిన్ శంకరుఁడు నీ..ంకారసంప్రీ
తితో । నీ కాశీపురవిశ్వనాథుఁడు నీకిచ్చుఁ జనోభీష్టముల్ ॥ వ ॥ వినువా
నోమ్మఫలంబునన్ మగుడ నీకిశ్వభరామండలం । బనివార్యస్థితిఁ గీరివై భవ్యఁడ
వైయాచంద్రతారార్కమిం । పునఁ బాలింతువు దమానిసూను డీపుడీ భూదేవ
పత్నంబులా । డైనటుంచుం బరితాపమందకు మునీ డెందంబునం దేమియున్ ॥ క ॥
నీరజబాంధవుఁ బొడిచిన । ధారాధరశతులయట్లధరణీధవ నిం । డారఁగ నిన్నుఁ బొ
డిచిన । భూరివిపత్సముదయములు పోఁబారి బాయున్ ॥ తే ॥ మమ్మెమ అఘ మునస
త్యంబు మఱవ కెపుడు । నినుమృషావాదిఁ జేయుదునని చలమున । గాధినందన డొ
నరించుకపటకృత్యములకు జలవంబునొందక నిలువుమధిప ॥ వ ॥ అని వెండియుఁ
బ్రాణేశ్వరుచరణారవిందంబులకు వందనం బొనరింపనస్నీలవేణిఁ గని కాలకౌ
శికుఁడత్యంతరోషావేశంబున ॥ తే ॥ కపటములు వన్ని యిపుడు నన్ గన్న మొఱఁగి
సురుఁగ జూచెద వేమఱంజుమ్ము నిన్నుఁ గనికరము మానసంబునఁ గదియనీక । దా
నిఁ గాశేసి యేఁబుదు వానియడుఁ గి ॥ వ ॥ అనియు కాలకౌశికుండు ॥ తే ॥ తిరిగి యిం
టింటముష్టి యెత్తినయనేక । ధాన్యముల మూటలన్నియుందనదు మూఁపు మీద
నున్న తొలఁగించి మిగులబరువు । గాఁగ నాలేదు తల మోపు గట్టి పెట్టి ॥ తే ॥ వేగ
మింటికిఁ బదపద జాగు మాని । నీటు సేయక నడువుము నెలఁత యనుచుఁ గుంభిని
నురఁడదలింపగొడుకు పెట్టఁ బట్టుకొని చాలదురవస్థతోట్టుకొనఁగ ॥ చ ॥ బడిబ
డిఁ గన్నులదొరఁగు బాష్పజలంబుల చేమరోజముల్ । దడియఁగ గండపాళికలఁద
ట్టపుఘర్మకణంబు గబ్బనె న్నడుమసియాడఁగొంకుచు మనంబున నార్తజనై
కరతుణుక్ । మృదునిదలంచు దుంజనెకొ మీనవిలోచన జేరిచూచుచున్ ॥ వ ॥ కాశి
కాపురవీధులం దోలంగక సందడిగొను పురంధ్రీజనంబులు డెందంబుల వగలం
బొందితమలో నిట్లనిరి ॥ చ ॥ కలితశిరీషపుష్పమునకంటె మృదుత్వముఁ గల్గియున్న
దీలలనశరీరమిట్టి శశలాంఛనబింబవిభాస్యనకటా । తలపయి మోపు మోవ
నిటు తామరచూలియొనర్చె నాత్మను । మ్మలికము లేక యీ బరువు మానవతీమణి
యెట్లు పూనెడిన్ ॥ క ॥ సంపూర్ణపూర్ణిమా శశి । సొంపు దలపింపఁ జాలు సుకు
మారతనూ । సంపదగలయీబిడ్డఁడు । కంపింపక యెట్లు నేర్చు గమనింపంగన్ ॥ క ॥
ఈవిప్రుఁడతికలుషావహావతఁనుఁడు ఘోరతరహరవీరన్ । దావిలి
చినిగ్గయుండై । కావించుచున్న వాఁడు ఘనతరబాధల్ ॥ ఉ ॥ ఈతని విప్రుఁ గాఁగ
విధి యెట్లు సృజించెనో లేశమాత్రమున్ । భూతదయాది వేషమును భూసుర తే
జముశాంతభావమున్ । బూతచరిత్రమున్ సుకృతబుద్ధియు లేదు తలంచిచూచి
నన్ । వీతవివేకులోకులకు నావను...చరూపకు రాఘవెంతయున్ ॥ వ ॥ అని యిట్లు

గుసఁబౌరవిలాసవతీజనంబులుతన్నునుపలంభింపనక్కుఱ్ఱఁభూసురుండు కోపించి
నిజకరావలంబితయష్టిదండంబునఁ బ్రచండంబుగా నప్పుండరీకలోచనలంగ
దిసి ప్రవేసినం గలకలం బెసంగఁగలంగి చనుచుండిరి అప్పుడు ధూర్తవిప్రాంగనా
ప్రేరితులై బ్రహ్మచారిజనంబుల కాఱ్ఱల కౌశికుం బాదిరి॥ సీ॥ కరయష్టిదండమొ
కఱ్ఱఁడు తీసిపోవై చెనంజకొకఱ్ఱఁడు సిగ గుంజియడిచె। నొడిసి గడ్డముపట్టియొ
కఱ్ఱఁడుయ్యాలలూఁగెఁ జెదరక దోవఁడిఁ చెనొకఁడు। తఃలియొకఱ్ఱఁడుజన్నిదం
బులన్నిదంబులన్నియుఁద్రెంచి వేసనాతపత్రంబు విఱిచినొకఁడు। కినిసియొకఱ్ఱఁ
డుపుచ్చుకొని మొఁబంచాంగంబు వేకిలఁబడఁద్రోచెనలుకనొకఁడు॥ తే॥ ఓఁగు
కఱ్ఱలను సికొల్పెనొకఱ్ఱరుండు। పెనగియొకఱ్ఱఁడు పట్టె వర్ధనము నాఁకె। ను
మిసెనుప్పున మొగముపైనొకఱ్ఱరుండు। బెట్టునవ్వుచు దవుడలఁగొట్టెనొకఁడు॥
వ॥ ఇట్లు బహువిధంబులం బిఱుపీఁకులు సేయుఁ బ్రహ్మచారిజనంబులకుఁ బ్రియంబు
న వందనంబొనర్చి నాకుఁ బ్రియంబుగా నీభూదేవునిం బ్రోవందగునని పలుకు
చంద్రమతిం గనుంగొని తదీయగంభీరభాషణంబులకు నక్కుఱ్ఱభూసురకుమారు
లనురాగసంభరితాంతరంగులై॥ ఉ॥ ఓతరలాక్షి ధర్మగుణయుక్తచరిత్రవు
గాననీమనః ప్రీతిగనీమహాత్ముని సపేతవివేకు సిఁగ్రూరభాషణుక్। ఘాతకలోక
వర్తనుని బాధయొనర్పక సతర్పపారసా। స్వీతుల నైభయంబుడిపి నేటికిఁగా
చితిమీవు వేఁడగన్॥ తే॥ అనుచు బ్రహ్మణబాలకులరుగుటయును। గొంతభయమే
దిపిప్రిఁడయ్యెంతిఁజూచి మొట్టకేలకునొయ్యనీ రెలుఁగున। బలికెనవివేకపరు
షభాషలుచెలఁగ। ఉ॥ కొంచకనన్నుఁబట్టుకొని క్రూరతనూరకయీసురేగిబా।
ధించుచునున్నయావడుగుఁద్రిమ్మరులంబురియారెక్కల్విను। ర్కించిమహోగ్ర
తంబొదివిశీఘ్రమయందఱ నేప్రదూలదం। డీ చకయుండనీకుఁదగునేయిటు
వాంద్రుఁదొలంగఁబంపగన్॥ వ॥ అనికినిసిపలుకుచు మెల్ల మెల్లనఁజనిగృహప్ర
వేశంబు సేయునెడఁబుఱోభాగంబున। సీ॥ పల్లచింపిఱితలఫాలంబునుడియును
ముడిబొంమలునుజప్పిముక్కుఱ్ఱదొప్ప। చెవులుఁబిల్లి కనులు జెకిఱ్ఱటిపుళ్ళిపిరిగొగ్గి
పండ్లునుముదికోతినుఖము। కొంగమెడయునిడుగూఁ వీఁపునొఱగుపోయిచి
లొండియుబొకిఱ్ఱ ఱొమ్ము। నింకుడుఁజన్నులువంక చేతులుగడివలమైనగానుగ
వంటినడుము॥ తే॥ దొడ్డికాళ్లునునల్లనికొడ్డయొడలుఁ। గలిగియత్యంతనీరకసా
క్షారనైన। కలహకంటకినవ్విప్రకాంతఁజూచి। భయముఁజనియింపధారణీపా
లుదేవి॥ వ॥ బిడాలంబుం గనుంగొనినకీరకిశోరంబునుంబోలెఁదల్లడిల్లుచున్నన
ప్పల్లవాధరిం గనుంగొని యిది యెక్కడిమిటారిం గొనితెచ్చి తివనితుటాతంప్ర
మాటలాడుచుమగండునుందానునుగచాకచిం గడంగి॥ చ॥ పొరిఁబొరినిషుర్చకి

యలఁబూని పెనంగుచున్న ధారణీ । సురమిథునంబుఁ జూచి ధృతిసొంపు దలి
ర్పఁ బతివ్రతాగుణ। స్ఫురణము గానిపింపఁగ వచోనిపుణత్వము మీఱఁ బల్కెనం।
బరమణివంశభూషణుని పట్టపుదేవి వివేకమేర్పడన్॥ చ॥ కలరె ధరిత్రి వాలునను
గండుపనిక్రియ దారుణోద్ధతిన్ । గలహము నన్పు వారలి దికల్మషకృత్యముగా
డె చూచినన్। గెలనికి మెచ్చుగాదు పరికింపఁగ సిగ్గొక లేశమాత్రముం। దలఁపరు
వాడలోపలి జనంబులు నారెకు నవ్వుచుండఁగన్॥ తే॥ మగఁడు దను మొత్తఁ దాను
నేమాఱు మొత్త। రాజముఖి గ్రామసూకరమై జరించు । భర్తఁ గోపించి మఱియె
న్నిపల్కినేని। వలదు ప్రతిభాషణంబులు వనజముఖికి॥ చ॥ కలశభవాత్రిగౌతము
ల కాంతలు భర్తృపదాబ్జసేవని । మ్మలతర భక్తిఁ జేయుచు సమస్త జనంబులు
బ్రస్తుతింపగా। వెలసిరి గానభామలకు వేఁడ్కఁ బతిప్రియహేతుకృత్యముల్। స
లుపుచునుండఁగా వెలయు సంతతముం గడుఁ బ్రేమతోడుతన్। సీ॥ కుసుమకోమ
లులకు గుజ్జుమామిడిపండు ప్రాణనాయకు పాదపద్మసేవ। శీతోదరులకు నఱచే
తిమాణిక్యంబు ప్రాణనాయకు పాదపద్మసేవ । కీరవాణులకు ముంగిటిపెన్ని
ధానంబు ప్రాణనాయకు పాదపద్మసేవ। కుటిలకుంతలులకుఁ గొంగుబంగారం
బు ప్రాణనాయకు పాదపద్మసేవ॥ తే॥ వలవదే నోములును నోమ వనరుహాక్షు। ల
కు మనోహరు పదకమలంబు లెపుడు। ముదముతోడ భజించిన నదియె చాలుఁ। దల
చి చూచిన నభిమతార్థంబు లొసగ॥ తే॥ అనుచు బెక్కువిధంబుల మనుజవిభుని వ
నిత పల్కు సతీధర్మవాక్యములకుఁ। గనలి మోమున నరుణిమ గ్రమ్మ విప్రు। నెల
తె భీషణ గార్దభ నిస్వనమున॥ ఉ॥ మించిన కాలకౌశికుని మీఁది మహోగ్రహమెల్ల
భూమిభృ । చ్చంచలనేత్రపై నిలిపి చాలఁగ నిష్ఠురభాషణంబులన్। గొంచక ప
ల్కెఁ గన్గొనల గోపహుతాశనకీలలుబ్బ వ। క్త్రంచరిపోలె జూపు నకు దారుణలీల
భయంబు జూపుచున్॥ తే॥ తగవు జెప్పంగ నిన్ను బ్రార్థన యొనర్చి। యెవ్వరి
చటికి దెచ్చిరో చివ్వలాడి నీవు చెప్పఁగ యుండిన నే మెఱుఁగమె। పుడమి వర్తించు
ముఁగనాలి నడతలెల్ల॥ చ॥ పతిహితచర్యలీకరణి బాయక నీవుపదేశమియ్యఁగా।
సతతము నింక నే నొనర్తు చందమున స్వహరించుదాననే । యితరుల యట్ల నెప్పు
డొకయించుక నేపు సమస్తకార్యసం । గతులను లెస్స చేసెద నుగ్రకర్కశనే
టికి వేగిరింపగన్॥ తే॥ నన్ను జెప్పంగ నెఱుఁగవు మున్ను నీవు। మృత్యువై నను వెఱ
చు నాయెదుర సిల్వ । నిరుగుపొరుగుల వారికి నెల్లి జుకక। యెదుర నాయిల్లు వే.
యును నేల ముంక॥ చ॥ ననుఁ గనుఁగొన్న యప్పుడ ఘనంబగు భీతి వడంకుచుందు
నా। పెనిమిటికిన్ భయంబుడిపి బీరము నెకొన మాఱు మొత్తనా। యనసమక
టి తెచ్చి కలహంబున కుంబుదికొలిత తంచు భూ। జనసుతపుణ్యశీలయగుచం। దను[illegible]

తిందలపట్టి యీడ్చుచుఁ॥ క॥ వ్రేసిపదతాడనంబుల। వాసిం దూలంగించి నొంచి వదలక మఱియుఁ। గాసింబెట్టుచు నుడిగవు। దాసింగా నేలుచుండె దయలేక నృపా॥ వ॥ అట హరిశ్చంద్రనరేంద్రుండు పురంధ్రీరత్నంబు విక్రయంబు గావించి నవిత్తంబు సమస్తంబును సమర్పించుటయు నగ్గౌని యమ్మునికుమారుం డత్యంతసంతుష్టదంబున నా సార్వభౌముని నాశీర్వదించి॥ తే॥ కౌశికుని యాజ్ఞ వెంటఁగదు బ్రయాణమున జనించిన వాసరంబులకు నెల్లి। బత్తె సెలవయ్యె ధారుణీపాలయిపుడు। నీవు నా కిచ్చిన ధనంబు నేటితుదకు॥ చ॥ ఇనకులవర్య కౌశికమునీంద్రుఋణంబును వేగదీర్చను। మ్మని చిసమగ్రసూనృతమహత్త్వము జెందుము నీవు నావుడుఁ జనపతి సవ్వియుట్లని యెజయ్యనయ్యన జూచి పల్కులుం దనతలయూచుచు మిగుల దైవము చేతఁకు చాత్మ దూఱుచుఁ॥ తే॥ నిన్న నామీఁద దయవు కాసఁగనొసఁగి। యనుపుచోసి బత్తెమమ్ముచు గాధి తనయుఁ డేమియు నాతోడ ననఁగ లేదు। పాడియే నీకు నను నేఁడు బత్తెమడుగ॥ క॥ సారంబైన వివేకవి। చారంబింతయును లేక సారెకు నాపై నూరక మిథ్యావాదము లీరీతింబలుక భావ్యమే మునితనయా॥ క॥ నావుడు సత్పుత్రకుఁడో। భూవర నీ వెంటనన్నుఁ బత్తెం చుత జిక్క। భావించిన నన్నడగ్గఱ। రావించిర వాస్యవాక్యరచన చెలంగన్॥ క॥ దినమును నీ చే బత్తెముఁ। గొనుమని కౌశికుఁడు చెప్పెఁ గోపంబేలా। మను జేశ యేను మిన్నక। పసివడి నీ వెంటఁ దిరుగ బంటనె చెపుమా॥ సీ॥ ఆతపశీతవాతములకంజక నేనిను గూడి పర్వత। వ్రాతములెక్కి వాహినుల వారణ దాఁటి మహాటవీస్థలుల్। భీతి తొలంగి చొచ్చి కడుబేలతనంబు ఎడస్సితిన్ ధరా। త్రీతలనాథ నాకు వల దే దినబత్తెము మాత్రమియ్యఁగన్॥ ఉ॥ సంతత వేదపాఠమును సంధ్యయు వ్రేల్మియు నుజ్జగించి నే। నెంతయు మూఢవృత్తి ధరణీశ్వర పాపము గట్టుకొంటి నీ। చెంత వసించి కౌశికుని శిష్యులలోపల నేటిదాఁక నిశ్చింతమతిన్ యథావిధిగఁ జేయుదుఁ దప్పక నిత్యకృత్యముల్॥ సీ॥ విను నృపాలక యూళ్ల వెంబడి దేవర గుళ్ల పంచలఁ జేరి కుతిలకు డీచి। యడిగి తెచ్చిన నీరసాన్నముల్ భుజియించి బడలితి నెంతయుఁ బదను చివిసి। యెంచంగ నేటికా మంచి తంసంబీవ మెఱిఁగెద వని యుంటి నిచ్చలోన। నేనొందిన ప్రయాస మెఱుఁగంగ లేవైతివించుకంతయును సిం కేమి యనఁగఁ। దార్మిదిగ నాడియలుక మైత్రరువు కాని। చేతలన్ని యెఁబలిమాఱుఁ జేసినీదు। వాసియు దుపకమొగ మోటవలని మూర్తి। నూరకుండినన పరాధమొద వెనాకు॥ ఉ॥ నావుడు భూమిపాలుఁడు మనంబునఁ గోపము సంభవింపఁగా। నా పటుధూర్తుఁ జూచి వసుధామరయీగతి నిష్ఠురోక్తులే। లావచియింపనీకు మొదలన్ దినబత్తెము నేనొడంబడన్। నీవు గురుప్రయోజనము నెమ్మినొనర్పఁగ వచ్చితి మైయిన్॥ క॥ ఎల్లెడఁ బరదేసులకును। గుళ్లుం బంచలు నుర చ్చ కొ

ట్టంబులునం। గల్గుచు గాక తలంపఁగఁ। జల్లనినున్నంపుమల్లసాలలుగల వే॥ ఉ॥ నీకి
టువన్నె దూఱఁజను నేపలుచోటుల నీరసాన్నముల్। గాక సుఖప్రకారమునఁగ
ల్గగ నేర్చునె పాయసాన్నముల్ । చేకొని యిండ్లవెంటనిరసింపఁగ బిచ్చము లెత్తు
వారికి । య్యాకరణింపఁ గావల దెయోపిక గల్గిమనంబులోపలన్॥ క॥ అమృతము
ద్రావినవానె।దమకంబునఁగిని సిపిషముఁద్రావినరీతిన్। మన తమును మేలు గా
విం। చిమ ఱేమిటికిప్పు డెగ్గు చేసెదవనఘా॥ సీ॥ పరుషభాషణములు పలుమాఱుప
లుకక మెల్లియు నేఁడు సహింపుమాత్మ।నరసి నే నేయుపాయంబునైననుమితిలో
నఁ జెల్లింతు మీధనంబు। నిప్పుడిచ్చినవిత్తమప్పులో పలిదియ కాఁగఁ గైకొను ముని
షట్పటబుద్ధి। ననఘ నీచిత్తంబు హర్షించునట్లుగా బత్తెంబు నిత్తు నే పాటి యైన॥
తే॥ దొలుతఁ గౌశిక సంయమీంద్రుని ఋణంబు। మొదలు ముట్టఁగఁ దీర్చి యాముని
కుమార! కీర్తిఁ బొందెదనుఁ గటాక్షింపవయ్య। కరుణ యుల్లంబులో పలనిరవు
కొనఁగ॥ వ॥ అనిన మందహాసంబు చేసి యమ్మునినందనుండు నృపసంక్రందనుం జూ
చి॥ క॥ భూపాలయిపుడు రొక్కము। చేపడిన ధనంబు విడిచి సీమాంతరముల్। నీ
పజ్జఁ దిరుగుచుండఁగ। నా పాపమె యింత యేలనలి పెట్టంగన్॥ తే॥ క్షితితలేశ్వర
నన్ను నీ చేత హాతిఁ। బూని వధియించి మఱి కొనిపొమ్ము ధనముఁ। బచ్చపైకంబు నిం
దులో వెచ్చపఱుప। నెన్ని చెప్పిన మాటలింకేటికనిన॥ ఉ॥ ఓపరమేశ్వరా యనిప
యోరుహబాంధవవంశవర్ధనుం। డాపరుషోక్తికిం గడుర యంబున వీనులు మూసి
యాత్మ సం। తాపము నొంది యివ్వధుగుదానతి పాతకుఁడిట్టికట్టిఁడిం। జేపడెము
న్నుగాధనము చేరునె క్రమ్మఱ నాకు నేమియున్॥ క॥ ఏపగిదిఁ దీర్తునిఁక నేఁ। దాపస
వరుఋణము నిజము తప్పక యుండన్। నా పలికిన మితిదినముల। లోపల నెసమస్త
జనములుం గొనియాడన్॥ వ॥ అని చింతాక్రాంతుండై యున్న యమ్మహీకాంతు
నింగనుంగొని కపటక్రియానిపుణుండగు నక్షత్రకుండిట్లనియె॥ క॥ ఊరక చింతించు
చును। వీరీతిం గదలకున్న నృపమావిత్తం। బేరీతి వచ్చు వేగమ। రారమ్ము ధనమ్ము దెమ్ము
రసికత వెలయన్॥ సీ॥ అనిన నిట్లని పల్కె నవనీకళత్రుండు నక్షత్రకుని యాననంబుఁ
జూచి। మునిపుత్ర యేనొనర్చిన యపరాధముల్ పెక్కులుగల వేల పేర్కొనంగ।
నరవిందలోచన నిమ్మినవిత్తంబుతోడఁ బడ సర్వంబు దొరకె నీకు। మునిఋణంబిఁక
దీర్చుకొనదగు స్వాపతేయంబునకొండు పాయంబు లేదు॥ తే॥ కాన వేగంబ నన్ను
గింకరునిఁ గాఁగ। వీటిలోనెవ్వరికి నైన విక్రయించి। నిరవశేషంబుగా నప్పనేటితో
డ। నంతయును దీఱునంత ద్రవ్యంబుఁ గొనుము॥ వ॥ అనుట యునట్ల కాక యని సమ్మ
తించిన నక్షత్రకుండవ్వసుంధరాధ్యక్షుని దక్షిణహస్తంబు నిజపుస్తక సూత్రంబున
బంధించి॥ తే॥ రమ్ము నీవనినికొంపపోయి నెమ్మనమ్మున। శంక యేమియు లేక యాసార్వ

భౌముఁ బట్టణములోన విక్రయింపఁగఁ దొడఁగెఁ బౌరజనహాహారవంబులు ప్రబలు
చుండ॥ సీ॥ క్ష్మాచక్రమెల్ల విశ్వామిత్రమునిశిఖామణికి నర్పించిన మంచి దాత। నేమదీ
వులను విజృంభించి బహుజయస్తంభముల్ నిల్పిన శౌర్యశాలి। బేతాళుఁడను పేరి
భూతంబుఁ దెగటార్చి మునుల భయంబు మాన్పిన మహాత్ము నిత్యసత్యవ్రతస్తుత్యు
డై కీర్తివిస్ఫూర్తిచే వెలసిన పుణ్యమూర్తి॥ తే॥ నరకులవార్ధిపూర్ణేందుఁడగు త్రి
శంకు కూర్మిపట్టి హరిశ్చంద్రజనపాలుఁ డేఁడు. విక్రయించెద నడిగిన విత్తమొసఁగి। గ
రిమఁ గొనరందు పౌరలోకంబులార॥ వ॥ అని యిప్పగిదిఁ బట్టణవిపణిమార్గంబు
లనమ్ముసమయంబున నటమున్న జపతపస్సామర్థ్యంబున విశ్వామిత్రుండు మణిక
ర్ణికాకాశికటంబునందొక్క పితృవనంబుఁ గల్పించి సమవర్తిం దలంచిన॥ ఉ॥ దం
డము కేలఁ బూని జలదప్రతిమానతనుప్రభావళుల్ మెండుకొనంగఁ గింకరులు మి
క్కిలి భక్తిభజింపఁగాఁ గృతాంతుఁ డీరుఁ దెంచి తత్పరతఁ ధూర్జటిసన్నిభుఁడైన
మౌనిమార్తాండున కెంతయుం దృఢతరంబగు భక్తి నమస్కరించినన్॥ క॥ కౌశి
కముని వైవస్వతు। నాశీర్వాదంబొసర్చి యాదర మొదవ। వేషంబాదవఁగ నిట్లను।
వైశారద్యానవద్యవాచాగరిమన్॥ సీ॥ మార్తాండనందన మన్ననఃప్రీతిగా నీవు మ
హాద్భుతం బావహిల్ల। మాయాశ్వపచవేషివై యతివేగ నీ పురిపరేతనికేతమునకు
నాథ। పశ్యంబుగా కొని నిత్యసత్యమునకై నాకొడంబడిన ధనంబు లేమి। నమ్ముదువో
యెదు నాదిత్యకులవార్ధిచందుఁడు హరిశ్చంద్రసార్వభౌము। విలిచి హుంకారమెల్ల
నుబ్బిటఁ గలిపి కింకరుఁగాఁగ నేలి నిశ్శంకలీల। ననుదినంబును హేయంబులైన పను
లు। సేయనియమింపు ధైర్యంబు చెదరనంచు॥ వ॥ అనిన నట్లకాక యని యాతుఁడంబ
సీ॥ నడునెత్తిఁ గొప్పుఁ గర్ణములఁ గీలించిన తెల్లని చూడుసుఁ జెందిరపుబొట్టు। మొల
గా సెఁబోసిన ముణికి పాఁతయును నడుము బిగించిన నరపవాలుఁ దలనిట్టున
ట్టు గావ్వలసి యొల్లమి గాఁగఁ బెనఁచి మట్టిన కావిఁ బ్రేలికయును। బైఁ ద్రిప్పి కప్పిన
ప్రాఁదోలు హాయయుఁ జేనున్న నీలయష్టియును గలిగి। కోరిపసరపునంజుట్టి గుది
యుఁగల్లు। బుంగయును బూని తనమేని పొలసుకంపు। లలముకొన వీరబాహు ను
నాహ్వాయమునఁ గపటచండాలవేషసంకలితుఁడగుచు॥ మ॥ మదిరాపానవికా
రచేష్టలఁ గడున్ మిత్తిల్లి క్రొత్తుల్లుడై। యెదురుందన్న నెయింక లేక మిగులన్ హే
యంబు వాటిల్లఁగాఁ। బదముల్ తొట్రుపడంగఁ జొక్కుచు మతిభ్రాంతిన్ బడం
జాలుచున్। గుదిగొంచున్ వెడపాటఁ బాడుచు మరుక్తుల్ ప్రేలుచున్ సోలుచున్॥
తే॥ మొగము మైఁ జిమ్మచీఁకటి ముడివడంగ। మాటిమాటికి మీసాలు దీటికొనుచుఁ।
జని యెసఁబళిసంబళి యనుచుఁ బంకజాప్తకులపుంగవుఁ డున్న చంగటికిని॥ వ॥ ఇ
[illegible]

బ్బిబ్బిలగు పలుకులిట్లనియె ॥ తే ॥ ఓరియోరింత పొద్దువా యొద్దగదల । కుండి యుడిగంపుఁ బనులు సేయుచుంటి మింక । చెలంగ మెలఁగెద వేని యీ చెలుత బాఁపఁ । దడికినఁ తధనంబు నేఁడ దీయుకిత్తు ॥ వ ॥ అనుటయుఁ గోపారుణితలోచనుండయి భూపాలుఁ డా చండాలుఁ జూచి ॥ శా ॥ ఓమాలదురాత్మ నీచనములో నాక్రొంత యుంత కల్లే । కీరీటంబు దురహంకృతిఁ బలుకన్నో రెట్లాడె రా నీకు నా । హా రాజీవసఖాన్వయుం బిలువనీ వర్హుండవె పాప్మునం । జేరం రాకుము మద్యపానకృతదుశ్చేష్టావికారంబునన్ ॥ ॥ ఏనెక్కడ నీ వెక్కడ । మానికు మారునకు నిష్టుతికడుం బొడలం । గానొసంగెదు ధనమెక్కడ । హీనకులుండ తొలఁగుమని యిట్లను వాఁడున్ ॥ సీ ॥ దండహస్తుండనై తప్పులారసి మనుష్యుల నెల్ల శిక్షింతు వలసినట్లు । యనిమిషులకునై నఁ గినియంగ రాదు చాయెడ నీకు నిట్లుల హేయ పడఁగఁ । జంపాలుఁడని సారె సారెకు నన్ను నీవిసడించుట పాటి యే తలంప । ధరనుతిగన్న మీ తండ్రి వంశమునకు నాదు వంశమునకు భేద మెద్ది ॥ తే ॥ మునిశిఖామణి బుణ మెల్ల మొదలు ముట్ట । నేన తీర్చెద నెవ్వఁడనైన నేమి । దురభిమానంబు మాని యీ దొసఁగు వెడలఁ । గోరి నా చేత విత్తంబు గొనుము వేగ ॥ క ॥ ఇంత దొరవరుస వాఁడవు । పంతంబుననుండ కేల ప్రాభవ మెడలెన్ । వంతం బొందుచు నో భూ । కాంతా యివ్వడుగు చేత గాసింబడఁగన్ ॥ క ॥ పలుమఱు నీతో నాకున్ । కలహింపఁగ నేల ధనము గలవారికి దా । సులు లేరె యరసి విడిచిన । దొలఁగుము చెప్పకుమ నీ మదోద్ధతనంబుల్ ॥ వ ॥ అని హరిశ్చంద్రనృపుండును నాచండాలుండు నుం బట్టి యాడనట్టియెడం గదిసి నక్షత్రకుండు ॥ మ ॥ మును నాతో డుతవు నీవు పలికిన క్రమంబు గాదె భూపాల యె । వ్వాకైనన్ ననువిక్రయింపుమని గర్వస్ఫూర్తి వర్జించినీ । వన వేయాగతి నేటికిన్ దిరుగ సత్యప్రౌఢిం బో నాడి యీ । తని హీనుండని మాటిమాటికి నిందల్పలుక నీకేటికిన్ ॥ క ॥ ఇతఁడెవ్వఁడైన నేమగు । క్షితినాయక ధనము మాకుఁ జెల్లించిన వా । డతగిన మాన్యుఁడు తలపగ । నతి వేగమ విత్తమునకు వారు పిఁకఁజెప్పుమా ॥ శా ॥ ఈ చండాలుని చేత మా ధనము నేఁడిప్పించెదో కాక నీ । వాచాడంబర మెల్ల మాని యనృతవ్యాపారనిష్ఠలుండవై । యాచంద్రార్కము ధాత్రిపై నిలుచు సత్యస్ఫూర్తి వర్జించెదో ధీచాతుర్యము మీ ఱనిందొకటి నర్థింబూను మా చెచ్చెరన్ ॥ మ ॥ వినుమీ నాదు ప్రతిజ్ఞ [illegible]రకొకటి యీ విత్తంబుకున్ రెట్టియి । చ్చిననాఁడొక్కనికమ్మని తనికిసిన్ శీఘ్రంబ నేనమ్ముదున్ । బెనఁగొన్నట్టి చలంబుతోడ ననుచున్ బృథ్వీశ్వరుం బలుకగా । విని చండాలుఁడు సంతసిల్లి పలికెన్ విప్రోత్తముం జూచుచున్ ॥ తే ॥ అవుర మెచ్చితినో బాఁప [illegible]

లుండనియితండున నన్నేవగించి । పలికెనాయాత్మకదియంపములికియయ్యె॥ ఉ॥ నీబుణమెల్ల దీర్చియవనీపతిఁగింకరుఁగాఁగ నేలుదున్ । గోనముని నీదుచిత్తమున కున్ మితియెయ్యదియన్న సమ్మదం । బారఁగఁబలెక్ మానినుతుండంత్యజుఁగ న్గానియింతవట్టునీ । పేరుఁగఁజేసి నాయదికి బ్రీతియొనర్పుమునీవు దాతవై॥ తే॥ జనుఁడుదంతావళము నెక్కి చాలఁ గిక్కి । గగనతలమున కైరత్నమెరిగిపోవ । వై చినంతయుబోడవు ద్రవ్యంబుఁదెచ్చి । రాసిగాబోరిమాకిమ్ము రాజుఁగోనము॥ క॥ నావ్రదునంత్యజుఁడిట్లను । సివడగినవిత్తమెల్లనేనీకిత్తున్ । వేవేగయడుగుతిరుఁగ క । యోవమగజనించెశంకయొక్కటినాకున్॥ క॥ తనదేశంబెడఁబాయక । జను లెయిఁగగ నాలుబిడ్డ సంసారముగ్గినవాఁడఁగాకయొంటిరి । సనుమానము లే కనమ్మనగునే నాకున్॥ చ॥ పగలును రేయుఁదత్పరతఁబాయకనాకుఁడిగంబుసే యుచున్ । దగవరినైను దాజ్ఞగుఁటి వాఁటకయుండఁగఁబూటఁ యెద్దినే । వ్వగ బారలంగనోపనోకవంకకితండుతొలగిపోయినన్ । మిగులఁబ్రమాదమౌఁ బిదపమిన్నకయేగతివిశ్వసింపుదున్॥ వ॥ అనినఁదాపసకుమారుండమ్మహీపా లుంగనుంగొనిసేవింపుతంగునకు సంమతంబగునట్లుగానంమబలికి మాధనం బుసమస్తంబునుద్వరితంబ తెప్పించి యిప్పింపవలయునని బహువిధంబులమనం బునొవ్వఁబలికి నెవ్వగంబెట్టునవ్వాడుగుసిద్ధురకృత్యంబులకుంగలంగి హరిశ్చం ద్రుఁడెవ్విధంబుననైనఁబూని యీతనివిత్తంబొక్కచిన్నంబునుంకడమకాక యుండసమర్పించినేటితోడనకౌశికునిమాయాపయోరాశియుత్తరింతునవనిశ్చ యించివీరబాహుఁజూచియిట్లనియె॥ క॥ నామీదనవిశ్వాసం । బేమిటికనుమా నముదుగు మేసూనృతవా । చామహీనిల్వఁగోరిథ । రామరునకుదక్కనాఁడన మ్మఁదుపోవన్॥ క॥ జననీజనకులుసత్యం । బునుసుజ్ఞానంబువినయముని ధైర్యం బున్ । పనయుఁదుమిత్రుండును నా । కనుజుఁడుసుకృతంబుశాంతియాలుదలంపన్॥ ఉ॥ వాసరవల్లభాన్వయుఁడవజ్రితదోషుఁడనవ్వభూముఁడన్ । భూసురసూ నృత ప్రతిభఁబాయఁగజాలక చేరినీకునే । దానుఁడనయ్యెదన్ వినుమితప్పనిమా టయనాకుఁబూఁటయీ । భూసురబాలకాగ్రణికిఁబొందుగనింముధనంముస ర్వముఁన్॥ చ॥ హృదయములోపలన్ గపటమించుకయేనియుఁలెప్ప కెంతయున్ । సదమలభక్తియుక్తినిశంబును బాయకనీదు సేవసే । యుదుమఆసేయకుండి నమహెూగ్రితనాదుశిరంబుదుంచిన । పదములమీదనిల్పెదను బాలసుధాకరవశా ళిసాక్షిగన్॥ వ॥ అనియుంమహీపతియతులప్రతిజ్ఞావచనంబులుపలుకుటయు విశ్వసించివీరబాహుండు నిజానుచరవ్యూహంబుచేత నగణితంబుధనంబుదె

గువో। ముంచి ప్రియ మెలర్ప వచ్చి వినతుండగు చున్న గుండె నన గాక యరచు
నై। కౌశికమునీంద్రసుతుండు కుతుక మొదవ॥ వ॥ సంకల్పసిద్ధియగుం గాకయని ప్రి
యపూర్వకంబుగా నాశీర్వదించిచనియె నంత గాంతేయాగ్రజుం డటమీఁది వృ
త్తాంతం బెట్టిదని యడుగ వినుటయు॥ శా॥ సాధుస్తుత్యచరిత్రబంధుజన తాస్వర్యా
జగాంభీర్యవా। గ్బాధుర్యాపరిణామ్య తాంబునిధినైర్మల్యోర్మిసంఘాతది। క్స్నాధ
వ్రాతసుధామయూఖోజ్జ్వలయశస్సౌభాగ్యయోగ్యక్రియా। బోధానందమయాం
తరంగ పురజిత్పూజాకళాకుంభజా॥ క॥ ప్రతియుతజనసంరక్షా। చతురమనీషావి
శేషసాగరతనయా। సతతావాసీకృతదృ। క్ప్రతపత్రసుమిత్రజైత్రశౌర్యాటో
పా॥ వనమయూరవృత్తము॥ ఉల్లసితకీర్తిమహిమోన్నతదివాక। స్సల్లజమహావి
భవధర్మగుణభాషా। వల్లభసుధామధురవాక్చతురయాడూ। రెల్లనన్న పాలస
చివేంద్రరుచిచంద్రా॥ గద్య ॥ ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్రకౌండిన్య
మునిచక్రవర్తిగోత్ర సకలసుకవిజనానీకమిత్ర దేచనామాత్యకుమారవినయ
వివేకవిద్యాలంకారశంకరకవి నామధేయప్రణీతంబైన హరిశ్చంద్రోపాఖ్యా
నంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము. ॥

శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము- పంచమాశ్వాసము.

శ్రీరూపధృతివితీర్ణ। స్వారితవారిరుహనాభశంబరవిద్విషన్ముని। శావల్లి
యా। దూరెల్లామాత్యబుధపయోజాదిత్యా॥ వ॥ ఆకర్ణింపుము పాండవాగ్ర
జునకు మారకుండే యుండిట్లని యెనట్లాశీర్వదించినపుత్రకుండమ్మహీకళత్రుని౦
జూచి॥ తే॥ ఇనకులాధీశ విభు[illegible]యకొనిన। విత్తమంతయు నేడు ప్రవేశమయ్యె
శంకరుండు విశ్వనాథుండు సాక్షి గాగ। నిలుపుకొంటివి సత్యంబు నిత్యముగను॥ క॥
అనిహస్తాహస్తంబొప్పన చేసె మహీశు వీరబాహుననకుఁ దనూ। జని తాతిహే
యకారణ। ఘనదుర్గంధాత్తమత్సకావ్యూహునకున్॥ సీ॥ ఆసమయంబునందా
కాశపథమునవసించి సర్వగీర్వాణవరులు। కరుణాకటాక్ష వీక్షణములజూ
చుచునత్యంత వాత్సల్యమంకురింపఁ। జండాలగృహమునను౦డునన్నాళ్లకునాకి
లిడప్పలు లేకయుండ। శీఘ్రంబ చండాలసేవానివృత్తిగావరమువిచ్చిరి మహీవల్లి
భునకు॥ తే॥ నంత నిజమందిరమునకరుగఁదలఁచి। వీరబాహుండు కడునహంకార

ళిం:పదముకన్నులనిండారఁబొదివికొనఁగ। క్షత్త్రకులపుంగవునియెడశంక లేక॥
క॥ తన చేతిమాంసభారం।బును మదిపూర్ణకలశమును జతనమునఁ। గొని రమ్మని
యదలించుచుఁ గనుఁగొని ధరణీకళత్రు కరముఁ గిచ్చెన్॥ వ॥ ఇచ్చినం బుచ్చుకొని
హాహాప్రాచ్యంబు లేని మచ్చికం దరణీకులపుంగవుండు తరంగంబున నొక్కింత హే
యతం బొందక లజ్జింపక వానిపజ్జనతదీయపూర్వకింకరులఁ గూడి చని చని ముంద
టం॰ సీ॥ బహువిధపశుకళేబరసమాకీర్ణంబు దుర్గంధలహరికానర్గళంబు। ప
లలభక్షణకుతూహలపారమేయంబు కాకగృధ్రనికరకలకలంబు। మక్షికాచ్ఛా
దితమాంసతోరణరాజిచర్మాస్తరణార్ద్రచర్మపటలి। ప్రబలవిట్చ్ఛేనఘుర్ఘు
రధ్వానపూర్ణంబు సవిధశ్మశానభాగసంభృతాస్థి॥ తే॥ వారుణీపానకృత్యదు
ర్వారజనిత।మదభరాలసచండాలమండలేత। రేతరానర్గళకలహసంజాతరవ
ము। గని మొమాతంగవాటమును జనవిభుఁడు। చ॥ కనుఁగొని చొచ్చి ధైర్యగుణగౌ
రవము ల్చెదరంగ నీక నె। మ్మనమున నేవగింపక క్రమంబున నంత్యజునింటికేగి వాఁ।
డనుదినమున్ మదోద్ధతినహంకృతిఁ జెప్పెడునట్టి కష్టపుం।బనులొడఁగూడఁ జేయు
చును బార్థివసత్తముఁ డుండె భృత్యుఁడై॥ వ॥ వీరబాహుండును బ్రతిదినంబును
గృతాపరాధంబు లెన్నుచు నొకయుపాయంబుం గాంచి సూనృతజ్ఞానంబు వద
లవీని ప్రతిజ్ఞాభంగంబు గావించి గాధినందనున కుమవస్సంతోషంబొనర్తునని శ్చ
యించి యొకనాఁటి నిశాసమయంబున నధ్వాగణీపశీయయూగపీఠంబునఁ జరణం
బులు చేర్చిన నతండంతఃకరణంబున భక్తి చిప్పిల్లఁ బదంబులొత్తుచున్న మందం
బుగ నంగనుం గొని॥ తే॥ ఓరి నీమీఁద విశ్వాస మొదవె నాకు। నేనొనర్చు ప్రయోజనంబీవు
సేయు। నేఁడు మొదలుగ నాయాజ్ఞ వాఁడవగుచు। వినుడు చెప్పెద నీకుఁ దత్వము
దెలియు॥ క॥ ఈవీటి పరేతక్షితి। నావశమై యుండుఁ గొన్ని నాళ్లుగ బ్రీతిన్। నీవ చటి
యాధిపత్యము। చేవం గైకొనుము సంఘటితకార్యుఁడవై॥ గీ॥ వినుము నీ నామధే
యంబు వీరదాసు। వదలకేఁ బాల్చు నీ ముద్ర గుదియఁ బూను। మనుచుఁ దన చేతికిచ్చి
న నాదరమునఁ బుచ్చుకొని వేడ్క రంజిల్ల వచ్చి యెదుర॥ వ॥ అత్యంతభక్తియుక్తిం
బగుపరేతనికేతనంబు నిలోకించి కించిన్మాత్రంబున జిత్తంబున భీతిల్లక ప్రవేశించి
యమ్మహీవల్లభుం డహీనధైర్యంబున నిజకృపాణప్రభావిభాసమానుండై నా
నాభూతవ్రాతంబులం గూడఁ తలిడంబట్టి కొట్టి యిట్లని నాం॥ సీ॥ అనుదినంబును మీర
లత్యంతసంభ్రమంబున నేగి వీరబాహుని గృహమునకు బగలెల్ల నడిగపుఁబనులు
సేయుచు రాత్రిఁ గడఁకనీభవభూమిఁ గాచికొనుచు। నస్మదీయంబైన యాజ్ఞను
ల్లంఘించిన డబితి రేని దండనమొనర్తు। నిస్వామ్యంబులెను గాఁ బంతటనుండియు మీకు
[illegible] రాదు॥ తే॥ హీనకులుఁ డని యానకమదీశ్వరునకు। నాయురారో

స్యపుత్రపౌత్రాభివృద్ధి నొందుమట్లుగ నాశీర్వదించిరందు। మోదమున బ్రహ్మరా
జుసముఖ్యులౌర॥ వ॥ అయ్యయిత్రైంగుఃభూతసంచయంబులనియమించి సమీపవ
ర్తియగు సమున్నతమూర్తియగు నగునొక్క వేతాళుం బిలిచినీ వింకమదీయకింక
రుండవై యచ్చోట నొక్కమంచె పెట్టించుమనుటయు నట్లకాక యానికృతనమ
స్కారుండై యతండరిగి యతిత్వరితంబున సముత్తుంగమ్మణిమయవేదికాబంధురం
బు నూఘనశిలాస్తంభసంభృతంబునుంగా మంచె గల్పించి వచ్చెయు. దనివిన్నవింప
నప్పంచజనాగ్రగణ్యుండమ్మంచెపై నిలిచి విపక్షహరణదక్షంబగు నిజభుజాకౌ
క్షేయకంబు సహాయంబుగా మహాశౌర్యంబునఁ గావలియుండె నంత నక్కడ॥ సీ॥
అతిదైన్యమతియగు నాచంద్రమతి యునసర్వంసహాసుధాశనుని యింట। హంస
నారియనెడునభిధానమువహించి దాసియై మెట్టి విలాసమెడలి। చెందినవగను
దాసీనకృత్యంబులనిత్యంతదీనత యావహిల్లి। తనలోనఁబలుమాఱు దైవంబుదూ
లుచుఁ గొమరుని దానునుని దుమ్మబడలి॥ తే॥ పొడము వాఁకలిడప్పులకడచి పడక।
కలవాకంటకిమనను రామెలఁగుచుండ నరిగె ద్వాదశమాసంబులంతనొక్క। నా
డువిప్రుండు రాజనందనునిఁ జూచి॥ సీ॥ ఓరోరి లోహిత యీరీతి రేయును బగలును
బానిసఁబాసి రాక। యేపని చేయక యిట్టుండెదవు నిన్నుఁగనఁగొన్నఁ గోపంబు
గదురవు నెన్నఁ। యని చిన్నకూఁకటిఁ బెంచిన జడపట్టి గుంజియీడిచి చెంపఁ గొట్టి
తిట్టి। నేఁడు మొదలుగాఁగ నీవింక నిత్యంబు నీయీడువడుగుల నెమ్మిఁగూడి॥ తే॥ య
రుగఁ దుదయించు తఱి నరణ్యమున కరిగి। కుశసమిత్పర్ణఫలములు గొంచు రమ్ము।
కడుఁ బ్రయత్నముతో ననినుదువుట యును। దైన్యమునఁ బొంది యేడ్చుచుఁ దల్లిఁ
గదిసి చెక్కునఁ గవ బాష్పబిందువులు గ్రమ్మఁ బదంబులమీఁద వ్రాలుచుండ నఁగిను
కన్న హీనసురుఁడదల్చిన నిష్ఠుర భాషలెల్లఁ జెప్పినవిని యాత్మలోనఁ గడు ఖేదవహిం
చుచు నాతఁడు నాదవ్యమై। తనయుని జంకఁ బెట్టుకొని తామరసాననచింతనొందు
చు॥ చ॥ అకటకటా విహీనదయవర్యకు నిన్నును జూచి కాలకౌ। శికునకు దోషభం
గఁబని చెప్పఁగ నేరతి జిహ్వ యాడెఁగా। నకు నిపుడీవు పోయి వనమంబున షైత్యము
ల్పనేర్తునే। వికచపయోజతుల్యముఖవిభ్రమభానుసమప్రభానిధీ। క॥ జనపాల
తనయ యెంతయు। వినయంబున శిరికొల్వవిహారించెదు నీ। కనయము నొకవిప్రా
నము। కినుక కులోపడఁగవలసెఁ గింకరవృత్తిన్॥ సీ॥ అనపాయభాగ్యరేఖాన్విత
మైనట్టి రాజముఖీశిరోరత్నమునకుఁ। బుట్టక ప్రాతరంభోజబాంధవ తేజపట్టి
నాకేటికిఁ బుట్టితయ్య। నిమిషార్థమైన నినుఁ బాసి మదిలోనఁ దాలిమినిలుపం
గఁజాలనేను వనమునకేగఁ తిఁబనువుదుఁ గౌశికుమాయని నేమియుఁ జేయఁగల
దొ॥ తే॥ యరయ నిది యెంతపనియైన నమ్యోఁ గాని। యోసరిలవచ్చునే మనకొడ

యుఁడైన। బ్రాహ్మణుఁడు కోరి చెప్పిన పనుల కెల్లఁ। బూని వేగఁ బయనరుగ్క మాన
రాము. వ॥ అని యత్యంత చింతాభరంబునం జెందియు స్వరఁ ధీరచిత్తంబతి ప్రయ
త్నంబున సకల దేవతా ప్రార్థనంబుం జేసి వియచ్చరనిశాటపన్నగ భూతదుష్ట
మృగపక్షి వ్రాతంబులవలనం గుమారునకుఁ బ్రాణభయంబు రాదవకుండునట్లుగా
నాశీర్వదించి యభిమంత్రించిన దక్షిణకరంబున నొక్కరక్షాబంధనంబొనర్చి యను
పుటయుఁ గాననంబునకు నస్తానవతీసూనుండగు నుద్యోగించు సమయంబున॥
సీ॥ చలముకోపము మానసంబులో దళముగా గాధినందనుఁ డహంకారలీలఁ। దన
మంత్ర సామర్థ్యమునఁ దత్కౌశిక్యపన్నగ రాజు నాకర్షణంబు చేసి। దత్క్షతమైని
పుతకుక మా కొక్క హిత కార్య మొనరింపు మతిశయముమగ। సార్వభౌముఁడు హ
రిశ్చంద్రుఁడ పెంధతీపతి పూని యీ డేర్పమతిఁ దలంచి॥ తే॥ విదిత సత్యంబు నిర్వ
హించెదంటంచుఁ బ్రతినపట్టుకయున్నాఁడు దృఢతర లిర్వ నెత సినవృతంబు లాడిం
పవను వుడక। వెంపు వెదకుచున్నాఁడ వినుము నేను॥ చ॥ బహువిధమాయ లెల్ల
డింబన్న సూనవిపత్పరంపరా। సహితుఁ జేసి ధైర్యగుణ సాహసముల్ తొలఁ
గంగఁ జేసియా। మిహిరకులేంద్రు వాక్యములు మిథ్యలు సేయఁగఁ బూని నాఁడనో
యహివరయిక నిప్పుడు సహాయము గావలయుం బ్రియంబునన్॥ క॥ భవదీయవి
షాగ్నులచే నవనీధ్రము లైనఁ బగులు నారసి చూడన్। భువిలో పలఁ దక్కిన మా
నవులకు నిలువంగ వశమె నాగకులేంద్రా॥ ఉ॥ కావున నామనఃప్రియము గానతివే
గమునీవు పోయి తద్భూవర పుత్రు నిస్వపిన భూమికిఁ బోయిన లోహితాస్యునిన్।
జీవము పోవునట్లుగ నశేష విషానల భూతకృతి స్ఫుటా। రావమహోగ్రతం గతి
చిరమ్మనిపంచినఁ దక్షకాహియున్ సీ॥ పని పూనియప్పుడ చనియల్లపిత్రువనసీ
మా సమీపంబు చెలువు ప్రభాంత। వటమహీరుహము నవల్మీకరంధ్రంబు శీఘ్రంబ తా
బ్రవేశించియుండఁ। వదనకరాలముగాఁ గదనశిష్య వితతులఁబోధించి పలికెన గ్గా
ధిసుతుఁడు। వటుశిఖామణులార వారక మీ రేగిన్ రాకుమారునిఁ గూడి విపినభూ
మిఁ దే గలయఁ జరియించి వాని నేకరణినైనఁ బూని ప్రేరేఁచి తోడాకఁ పోయి
తతు। కాహి వల్లభు క్రూరవిషాగ్నిశిఖల। పాలుగాఁ ద్రోచిరఁడని పను చుటయు
ను॥ వ॥ అత్యంత యంబునఁ జని లోహితాస్యునిం గనుంగొని॥ ఉ॥ ఓన్నప పుత్రమ
గ్గ నిమోగముం జని యేము నిత్యముఁ గాననభూములన్వలయు కాయలుపం
డ్లును దర్భలిధ్మములన్। మానఁగఁ గోసి తెత్తుము క్రమంబున నీవును మమ్ముఁ గూడిర।
మ్మా ఖిలంబు చూపెద ముమక్క వతోడుత వాని యిక్కువల్॥ వ॥ అనియొడఁబఱి
చిమ్మహీవరకుమారునిం దోడ్కొని చని కాననమార్గంబులు దాటి సితప్రదేశం
బులఁ గొంత దేశముననో విహారంబులు సలిపి వివిధమధుర ఫలంబులు గగ

ర్మంబుఁ దృణంబులునుం గోసి మోపుకట్టి శిరంబునం బెట్టి చనుమనుటయు॥ చ॥ పొ
డవగుడప్పి చేమిగులఁ బొల్పతికుత్తుక యెండుచుండఁ బె । ల్లుడుగక ఘర్మబిం
దుతతుల్ కరుట మోమున నంకురింపఁగా । వడఁకుచుఁ జిన్ని చుంచుఁ జెలువం
జెడ లంగఁబడాంబుజాతము । ల్లడఁబడ దేహమంతయుఁ గళంకమునొందుచు
ధూళి ప్రబుంగఁగన్॥ సీ॥ నడచి బిట్టలసన్నగమున్న యావస్త్రి మొదల నొయ్యనతల
మోపుఁ జేర్చి । డప్పికినిచటి తటాకతోయంబు ద్రాగోలి రాకొమరుండు కొంతదడ
వు । తద్వటచ్ఛాయ నిద్రాముద్రితాత్ముఁడై పవళించి సహచర బ్రహ్మచారి । లెత్తిఁ
గింప మేల్కని యింటఁ కమ లచితనను చునాకులు గోయునను వెదకి॥ తే॥ యొ
కరుపాదంబు పుట్టపై నసిచి యొండు । పాదమవనీరుహంబుపై నూఁది త్రొక్కి ।
క్రిందికొమ్మకు మెల్లన కేలు చాఁచి । యందికొనకోయఁ బూనుననవ్యవసరమున॥
మ॥ ప్రళయారంభకృతాంత భీకరకరాబద్ధస్థూలపాంశబుతో । దులదూఁగంగ
లయాకృష్ణఁ బాదివి వాతూలాశవస్వామినా । లరులు పెల్లార్చుచుఁ బట్టలో వెడలి
యుగ్రస్ఫూర్తి మైఁ గోపమ । గ్గలమై పర్వఁగ రాసుతుంగతి జెప్పా తాకారంబు
తోరంబుగన్॥ ఉ॥ భూతలనాథనందనుఁడు భూరివిషానలకీలలుబ్బసం । జాత
శరీరవేదనకుఁ జాలక ధారుణిమీఁద వ్రాలి లా । లాతతినోరఁ గ్రమ్మ మిగులన్ స్మర
ణాతతమూర్ఛనొందె హా । మాతయటంచుఁ దత్క్షణమున స్త్రీయురూపతినైన్ర
యంబునన్॥ చ॥ నిజవిషవహ్ని చేతనవసిద్ధములైననునీలు సేయువా । భుజగవి
భుఁడు ఘోరమణుపుత్రుని జంపఁగనోపఁడయ్యెబం । కజనయనాశిరోమణియు
గల్మషదూరయునైధరిత్రిపై । సుజనతఁ గన్నతజ్జన నిశుద్ధపవిత్రచరిత్ర మెట్టి
దో॥ వ॥ ఇవ్విధంబున మూర్ఛిల్లి నమహీవల్లభుతనయునింగనుంగొని యకుర
మారులు మహాద్భుతంబునం బొంది॥ ఉ॥ ఈవసుధేశనందనుఁడహీంద్రమహావి
షవహ్నికీలలన్ । జీవములందొలంగ కవిచిత్రగతిన్ ధరళంబు క్రింగిమా । ర్భావ
శుడైన హేమగిరి చావుసిరూపునున్నవాఁడమై । చేవయు మోముకాంతియు
ను జెన్నతియుండ దొకించుకేనియున్॥ తే॥ రాజువాలదు చరణపంకజయుగం
బు । హస్తతలములు కెంజాయలడఁగిపోవు । కాదు వేఱొకరూపంబుకన్నదో
యి । యొడలిలోఁ బ్రాణములు దాఁగియుండఁబోలు॥ తే॥ కొడుకువలకేల నెంత
యుఁగుశలనియతి । యమరసిరత్నగ బ్బెడుసమయమునను । దెలివి నేమని యాశీ
ర్వదించినదియొ । తల్లిలోకైకవినుతకాంతామతల్లి॥ వ॥ అనియతితత్వరితంబునం
బురంబునకుం జనిమిథ్యాతర్కరవంబున నవ్యాతర్క మార్తాండకుల చక్రవర్తి దే
వికిం దెలియ నెఱింగించుటయు నష్మెయుంగుంబోఁడి కాదంబినీగర్జానినాదంబు
విన మరాళియు నిషాదకోదండమౌర్వీనాదంబు విన సారంగియు దాశరథి

శాపాతురరవంబువినిన పికాంగనయుబిడాలరవంబువినిన బాలశుకీయుగం తీరవంబుకంఠశబ్దంబువినిన కరిణియునుంబోలె నుల్లంబునఁదల్లడిల్లిహాకుమా రయనిఖండిత కదళీతరుకాండంబుచందంబున మహీతలంబునకువ్రాలిమూర్ఛ ల్లికొండొక సేపుచేష్టావిహీనయైయుండి యెట్టకేలకుందెలిసిబెట్టువగంబొం ది బాష్పజలధారాపూరంబులఁ జాలిండ్లతోప్పఁదోఁగ నేడ్చుచుఁ దనలోనిట్లని యె॥ తే॥ అక్కటా రోహితాస్య బాలార్క తేజ ఘోరశోకంబుచేసినన్నుఁగుం దఁజేసి తేమిసేయుదు నాకుదిక్కెవ్వరింక నెట్లునినుఁబాపెవిధికృపయింత లే క॥ క॥ పతిఁబాసియునీకతమున మతిలోదుఃఖంబులెల్లమానిచరింతుక్ ధృతి యాత్మనిలిపియుఁకనే గతిఁగడతుక్ శోకవార్ధి కడముట్టంగక్ ॥క॥ భీకరపూ త్కారంబున నాకాకోదరముగవియనప్పుడుమదిలో నేకరణిఁదల్లడించితో రాకానీహారకిరణరమ్యశరీరా॥ వ॥ అనిశోకించుచుమహీకాంతుకాంత పయిం గినిసివిప్రవనితయిట్లనియె॥ తే॥ తొలుతఁబుత్రుండెచటికోతొలఁగఁబెట్టి యడ విలోఁబాముమూరొన్నదంచుమొఱఁగి కల్లనేడుపులేడ్చుచుఁగపటవృ త్తి వెదకినందుననురుగఁజూచెదవునీవు॥ క॥ నాముందఱనెటకరిగెదవీమాయ లుమాకుఁదెలియునిన్నియునినునే నేమఱుదునెనీకంటెను నేమించినజాణను మ్మునెలఁతలలోనక్॥ తే॥ కొడుకుఁబాములుచుఁదలచుచుమగకట్లు మిగుల శోకంబుఁబొందుచుమున్నకున్న సేవగావించుపనులెల్లనెవ్వరికఁ జేయువార్ లురారంముశీఘ్రముగను॥ వ॥ అనియుత్తలంగునంబనుషంబులగు దురాలాపం బులుపలుకనకాకాలకౌశికునియాలింగనుంగొని యాలీలావతియాఱనిదుఃఖా బులోలోనడంచుచు॥ సీ॥ అంతయీవేళనన్ననుకంపఁజూడంగ్రదగుజిత్తమున నొంతతలఁపుమాని నాకుమారుఁడుకాననంబులోవిషమెక్కియేరీతినున్నాఁ డోయెఱుఁగరాదు తెప్పించియౌషధంబిప్పించిపుత్రదానముసేయవలయు బున్యంబుమీకు నని వేఁడికొంచుదైన్యంబునపదుగులపైఁబ్రాలిలేవకపలువరిం పఁ తే॥ గొంతకనికరమాత్మనంతనుమునోదఁ గలహకంటకియిల్లఱెనికలు వకంటి తలపదంబుననొక్కింతతొలఁగఁద్రోచి పలికెఁగఠినకఠోరసంభా షణములు॥ ఉ॥ బాలురయేడ్పుమాన్పటకుఁబండులుదెంపనిపంచినన్మహా భీలభుజంగసంఘములు పెల్లగనుండెమపుట్టలెక్కగా నేలభవత్తనూజునకు న్నేమొనరించినయట్టిదేమియా పాళముదప్పఁగ్రొవ్వినయభాగ్యులకూరకయే డ్పువచ్చునే॥ తే॥ ఒడలెఱుంగకతినిమసరుఁజికివాఁడు కాపరముపట్టియున్నాఁడు గాకపుట్ట లెక్కఁబోవంగనేటికినింతలోన నట్లుకాఁదగువానికినడలనేల॥ తే॥ కాననంబులఁబుటలలోనఁదిరుగు పన్నగంబులకెలవాగ్బంధనము సేయఁద

గుణాకర! నీవేమి చేసినట్టి తప్పులోగొన్మహాయంచు దయదలిర్ప। చ॥ పతివ
లు నే పలుకంగ బలుకమిన్నకయేల కెంచితివి। యలఁగవడఁజేయునట్టి ప
నల్పయునుంగొంటి గాకయుండవి। శ్చలమతితోడఁ జేసిమతిసత్యగనీసుతు చా
తఱయంతయుం। దెలియకపోయిన వావుడుసతీతిలకంబతిశోకచిత్తయై।
మీఁదిమేమియును నాఁటిమాటలు పలుకంగలేక ధీరతనట్లకాకయనచు। బాము
ను కసందెజామువోయిన దాకవరవ్రమపనుఖుసర్వంబుఁదీర్చి। యలసియుఁ
సువకయదెంచిభక్తితోనో ... చరణంబులొత్తుచుండ। బెట్టుగఁబలుమా
టినట్టూర్పులిచ్చుచుభీకరంబుగగుఱుపెట్టుకొనుచు॥ తే॥ జెమట చేనవయవము
లం జెమరింపగఁ దఱచు దుస్స్వప్నములమణితడబడంగఁ గలవరించుచునొడలె
ఱుఁగక సెలవుల జొల్లుకారంగ బ్రాహ్మణిసుప్తిఁబొందె॥ వ॥ అప్పుడప్పల్లవా
ధరచరణంబులు చెప్పుడు గాకయుండఁగనదలి సదనంబు వెలువడి నిజహృదయా
భ్యంతరంబునం బొదలు శోకధ్వాంతంబునకుఁదోడు బాహ్యతిమిరం బసహ్యం
బై పొదివికొన బ్రహ్మచారులు చెప్పిన చొప్పునఁ బతిభక్తియే తనకు సహాయంబు
గా మహాధైర్యంబువంజనివటభస్మపుంజంబునకై చరణంబులువల్మీకంబునకై శి
రంబునుం గావ సుందరంబడికించి మస్మిలితనయనుండై విచారదూరమ్మానసుండై
యూరకయున్న నిద్రించువిధంబున నున్న గారాబుకుమారు లోహితాస్యుఁగ
న్గొని॥ తే॥ తరుణియార్వంగ జాలకతన్నణ బ। ధరణిపైఁబడిమూర్ఛిల్లి దైన్య
మూఁది కొంతవడికింతఁదెలిసినిజాంతరంగ। భరితశోకాగ్నికీలలు ప్రజ్వరిల్ల॥
హా సుకుమార హా వరగుణాకర హా చిరపుణ్యశీల హా। వాసరవల్లభప్రకటవంశ
మనోహరకీర్తిమూర్తికా హా సరసీరుహారిసదృశాంగవిభాసితలోహితాస్య
నీ। బాసిచరింపనోపనను బాయఁగఁబాడి మొనీకు నకట యూ॥ సీ॥ మొలకనవ్వుల
నునుముద్దులనీ మోము గూమిఁ గ్రొత్తింపఁగన్గొనకయున్న। నమృతంబు చిలుకుని వి
మలవాక్యంబులు వీనులుచల్లగా వినకయున్న। సంపూర్ణపూర్ణిమాశశిఁబోలు నీ
మేను చెలువారఁ గౌఁగిటఁ జేర్చకున్న। నిరుపమానములైన నీ చిన్నిచెక్కులు ప్రేమ
తోఁ గదిసి చుంబింపకున్న॥ తే॥ నిమిషమాత్రంబు ప్రాణముల్నిలుపఁజాల। నేనుజ
నుదెంతు నెటఁబోయి తేతెనూజ। చేరి నాతోడ నొకమాట చెప్పవయ్య। పలుమఱు
నునిన్నుఁబిలువంగఁబలుకవేల॥ క॥ రాహుగ్రహముఖకబళిత నీహారమరీచికరణి
నీవదనము క్రూర। రాహీంద్రవిషానలకీలాహతిచేఁ జెలువుదఱిగె ననుఁగుఁగుమా
రా॥ ఉ॥ బాలిక లూఁచుచుంగదిసి పాడఁగ మేడలలోన రత్నశో। భాలలితంపుఁబట్టు
య్యేలలపై సుఖముండెడు నీవు నేఁడు హా। నేల్మనరణ్యమధ్యమున నిర్భరలీలల నిద్ర
బోయెదా। భీలసృగాలరావములు పెల్లుగ నాలెడను పుత్రులఁగనె॥ వ॥ అనితనూజు

వృనింబాయుంజాలక మోహపరవశత్వంబున నక్కునం జేర్చి పేర్చుశోకోద్రేకంబు నంగటకటనిన కాకోదరంబుం దలంచి॥ ఆ॥ వక్రగతిని యెప్పు మనవతిఁ గాంచు రంధ్రముల్ వెదకుచుండు మిగుల విషము గురియు। నోరఁబడఁగఁ బెట్టు నో యన్న యేమందుఁ। జిఱ్ఱుబుస్సు మనెడి చెడుగుఁబురుగు॥ క। ఏమందు నిన్ను లోహిత। యేమందు మానుషంబునకు నెవ్వరితో। నేమందు నిన్నుఁ గాచిన। పామందే కూడియుండెఁ బాపపు విధియుఁ॥ వ॥ అని యక్కుంభీనసంబు నుపలంభించి యారంభోరువు హృదయాంభోరుహంబుం దనకుం దాన యూరడించుకొని ధైర్యవివేకంబుల నలవరించి యొక్క కపీనికింబు స్వలోకప్రాప్తియగునట్లు గా నుచితసంస్కారంబు లొనర్చి కలుషాకంటకి మేలొనరక మున్న రయంబున జనిసముచితకృత్యంబు లొనర్పందగు నిచ్చోట నాలస్యంబు కర్తవ్యంబు గాదని పట్టిం దనయూఁపునం బొట్టుకొని కొంత దవ్వు చని పరేతనికేతనంబుం బ్రవేశించి యందు భూతప్రేతపిశాచ శాకినీ ఢాకినీ బేతాళకలకలస్వరంబుల నతిభయంకరంబౌ దవనా రుద్రభూమిం దన పాతివ్రత్య ధైర్యంబులు సహాయంబులు గాఁ బుత్రుని డించి దందహ్యమానంబులైన శుష్కకాష్ఠంబులు కొన్ని గూర్చి పుత్రునందు నిడి యుంగలంబు తగుల్పం బూని పూనలేక శోకావేశంబున నిట్లనియె॥ సీ॥ మాతామహుండను మాతామహీయుఁ జేయుఁ గారామునగ్గొనఁ గానవైతి। వానందమున నెత్తి యుమిలి ముద్దాడు మేనమామల నేలు గానవైతి। కరిమనకునఁ జేర్చి శిరము మూర్కొను తండ్రి కౌఁగిట మెలఁగఁ గనఁ గానవైతి। వుత్సంగమున నుంచి వాత్సల్యమున జాదిగ్గె సేయు మోహంబుఁ గానవైతి॥ తే॥ పరిజనంబులు సఖులును బ్రమదమెసఁగఁ బూని యొనరించు ప్రియములు గానవైతి। చుట్టముల కెల్ల వెలివడిరట్టు పడిన। నాకు జనియించి యిట్లయితి వేగమార॥ తే॥ ఇవ్వసుంధరలో పల నెన్నఁదగిన। భాగ్యసౌభాగ్యవతులైన పడఁతులుండ। సకలదుర్లక్షణములకు సదనమైన। నాకు నేటికిఁ బుట్టితి యోకుమార॥ వ॥ అని యిత్తెఱంగున॥ ఉ॥ పంచమనాదయుక్తిఁ బికభామినిఁ గూయు తెఱంగు దోఁప నా చంచలనేత్ర హస్తజలజంబులు మోమునఁ జేర్చి యేడ్చె నేత్రాంచలబాష్పబిందునివహంబులు దోఁగుచు నురోజకుంభము లుల్లంచు సదోఁగు పద్మముకుళంబులతో దుత జెల్మి సేయఁగన్॥ వ॥ అయ్యార్తరవంబు విని హరిశ్చంద్రుండు మహాశ్చర్యంబునం బొంది యీయర్ధరాత్రంబిచ్చట నేకతంబ శోకించు వనితాస్వనంబు వినంబడియె నిస్సందేహంబుగా నగుంగొనవలయునని ముద్రగు దియ భుజంబునం బూని కరఖడ్గంబు కటిబద్ధాంబరంబునఁ గీలించి కులకుధరశిఖరంబుననుండి మహీమండలంబులకు లంఘించు పంచాననంబునుంబోలె నారాజపంచాననంబా మంచె పైనుండి వసుంధరకవతరించి మెల్లన చనుదెంచి॥ సీ॥ నిబిడశోకారుణనేత్రకోణంబులబలు

మాఱుదొరంగెడు బాష్పములను । జెక్కుపైఁ జేర్చిన చిగురు కెంగేలును వట్టిపోయి
నయట్టి వాతెఱయును । వేఁడిమైఁ బఱుమాఱు వెడలు నిట్టూర్పులుఁ గొదకొని వెక్కి
ళ్ళ కుత్తుకయును । గడుఁజిక్కి చిఱుగా విడిన క్రొమ్ముడియును నవసిరజోళిప్తమైన
మేనుఁగౌ తే దొలఁగిపోయిన చక్కఁదనము లిన పటము మిగుల వాడిన మోముఁదమ్మి
యును గలిగి । దీనదశనున్న చంద్రమతీపురంధ్రికఁ గట్టెదుర నిల్చి నత్యంతకరుణవొడమ
లి । చ॥ నిలిచిన భీతియున్న వడఁకుని ప్వెఱపాటును భూరిలజ్జయుం । గళవళమున్ జ్ఞం
పునధికంబగు శోకముఁ బొందికుందుచుం, దొలగినపయ్యెదన్ వలుదతోరపుఁ జన్ను
లుకప్పుచున్నయా । నలినదళాక్షిఁ జూచి నరనాయకవంశలలాముఁ డిట్లనున్ ॥ సీ॥
ఈనట్టనడురేయి యీరుద్రభూమిలోఁ బెనుచీఁకటి నేవిధమున । నొక్కరుంతశశం
కింపకున్న సాహసురాల వేటికి వెఱపుసికిత్తెఱఁగున । నేకారణమున నీకిట్టి దుర్దశ
వచ్చె నెఱిఁగింపవలయు నాకిప్పుడంబు । నీభర్త యెవ్వఁడు నీ నామ మెయ్యది యె
చ్చోటవసియించు వెవ్వరు నీవు ॥ తే॥ బాలుఁ డేటికి మృతిఁ బొందె వాలుగంటి । యని
నవదనాంబుజమువంచి యశ్రుధార లొలుకఁ గద్గదకంఠియై పలికె ధరణి । కాంం
తుమానసమున కనుకంపవొడమ ॥ ఉ॥ ఓనరలోకవంద్య వినుముజ్జ్వలభూరిక్రృ
పావిధేయనే । నీనగరంబులో నొకమహీసురపుంగవుమందిరంబునన్ । దాసినై
వృత్తునసుభర్తఋణంబునకై ధనార్థినై । మానితసత్యవాక్యయతిమానక
లోకడ వెట్టెఁదాలిమిన్ ॥ తే॥ నాదు నామంబు వినుము చంద్రమతి యనఁగ । మారుఁడీ
తఁడు భూమిబృందారకుండు । కోరి పుత్తెరఁగా సమిత్కుశఫలార్థ । మడవికేఁ
తెంచి ఫణిదష్టుఁ డగుచు నీల్గె క॥ మీ రెవ్వరనఘ సత్కృప । నారని నాదుఃఖ మెల్లనడ
ఁగమదిలోఁ । గోరి ప్రియంబు జనింపఁగఁ । జేరంజనుదెంచినట్టి సిద్ధాగ్రణివో ॥
తే॥ కాక బహుభూతనివహములకు దిసికొలువ । భీతిఁబుట్టించు నేతత్ప్రేతభూమి
షి విహరించుచుండెడి భూతపతివో । యానతియ్యంగవలయు దయానిధాన
న॥ చ॥ త్వరితమమత్కుమారునకు వార్యకృపస్విషవైద్యమిచ్చియో । చిరతరపుణ్య
క్రమ్మఱ సజీవునిఁ జేసిమదీయమానసాం । బురుహము సమ్మదస్ఫురణఁ బొందఁగఁజే
యుము మహానుభావ । త్వరమతిబుత్రదానసుకృతంబు సమస్తమునీకుఁ గల్గెడిన్ ॥ వ॥
అనుటయు నమ్మందగమన ప్రియవచోవిశేషంబులవలనఁ దనకులాంగనయగుటయు
కల్గంబుగా మనంబునం దెలియక సందేహంబున నారాజపురందరుండు వెండి
యుం జంద్రమతిం జూచి ॥ తే॥ పంకజానన నేభూతపతియుఁ గాను । దురితహరుఁ
డైన యట్టి సిద్ధుండఁ గాను । దగిన విషవైద్యమంత్రతంత్రముల నెఱుఁగ । బాలుప్రా
ణంబుమ్రుగిడింపఁజాల నేను ॥ సీ॥ వనజాక్షి యిప్పరేతని కేతనక్షోణి తనగుత్తగాఁ జే
సికొనివసించు । చండాలకులపాలకుండు నాయేలిక వీరబాహుండను పేరివాఁడు

సదయుండై యీముద్రగుదియ నా చేతికిచ్చి యీతఁడు నన్నుఁ జటనుండఁ బనిచి
ననుండుదు భక్తిమీఱఁగఁ దదాజ్ఞాయత్తచిత్తుఁడనగుచు నెపుడు॥ తే॥ వినుము నా
నామధేయంబు వీరదాసు। నేనెఱుంగక యుండఁగ నీకు సివ। సట్టఁడు రేయి వచ్చి
యీపట్టిఁ దెచ్చి। యిచటనుసు పంగఁబాఱ వేయి గుడి బోడి॥ సీ॥ ఆఁడుదానవు
గాననను కంపజనియింపఁబలె పోక్తులను నేమి పలుకనోడి। యూరకయుంటిఁ ద
క్కొఱుని నెవ్వనినైన శిరముఖండిరితుఁ గాత్తేఁ యుకమున। సౌదపేర్పఁదగునంత
చోటికి నొకమాడ తెచ్చి నాకిత్తు నమ్మ కంటి। యీ చొప్పదప్పక యియ్యఁగవ
లయును దొరకక యుండినఁ దొలఁగపొమ్ము॥ తే॥ మాటలింకేల యిచ్చోట మసలితే
ని। యంత్యజాగ్రణిమత్స్వామి నైన వీర। బాహుపదముల యాన యోధామయు
నిన। మిగుల శోకంబు నిగుడ నమ్మగువ పలికె। చ॥ పరహితమూర్ఘ వర్తన శుభంక
రనన్నొక కొంత నీ దయా। సరణిఁ గనుంగొనన్వలయు సరిపదగల్గిన దాని వాలెని।
ష్ఠురగతి మాడవేఁడెదవు చూడఁగ నేనిరుపేదరాలనై। వ్వరుమతిదిక్కు లేరుతగ
వాననుశోకపయోధి ముంపఁగన్॥ క॥ శ్రీలుకదైవాఅజలధి। వేలావలయిత ధరిత్రి
విమలయశుండై। యేలు నృపసూతియడుగెడు। నేలకుఁబాత్రుండు గాఁడె సికిటు
తగునే॥ వ॥ అని మఱియును॥ మ॥ అకటా చేరెడు నేలకుం దగఁడె సప్తాంభోధి వేష్టి
భవత్సకలద్వీపకలాపధూపము ఘటాంచత్పద్మరాగోజ్జ్వల। ప్రకటానర్ఘ శిలా
గఘశత్కరిణశుంభత్స్వాదుఁడైనట్టి రా। జకుమారుండని యేడ్చెఁ గన్నుఁగవ
శ్రులాకల్పలై పాఱఁగన్। చ॥ ఇదురు మెఱుఁగు నిబ్బరపు గుబ్బలపైనయనాంబు
పూరముల్। చెదరఁగ నేల యేడ్చెదవు చెల్వ దురంత విషాద వేదనా। పదళితమా
సంబున ను వేమఱు నాయువు శాశ్వతంబె సం। పదలుస్థిరంబులే పాక్షము దఁ
టఁదరంబె యేరికిన్॥ వ॥ అనినఁ జంద్రమతి యిట్లనియె॥ ఆ॥ సుజనవినుతగోరుచుట్టు
పైరోఁకటి। పోటునాఁకినట్లపోతలంప। మొదల శోకజలధి మునిఁగంగ నందు పై
నీవు పల్కినట్టి విష్ణురోక్తి॥ మత్తకోకిల॥ ఓ మహాత్మ కమ్ము దూఱఁగ యుక్తమే ప్రవ
రింపమీ। రేమి సేయుదు రయ్య మాటికి హెచ్చు కౌశిక మౌనిమా। యీమ యుంబయి
వెంట వెంటన హర్నిశంబులు బాయక। ద్ధామశక్తి నిరాదుకమఱ ము దాయ కైవ
డినుండఁగాన్॥ వ॥ అనుటయున వ్వాక్యంబులాకర్ణించి హరిశ్చంద్రనృపపుంగ
వుండంతరంగంబునం గలంగి యుక్కిరింగనయున మదీయభార్యయగునని యంత
లోనందన మనంబు ముగుడందిగిచి కొనినిశ్చయంబుగా నెఱుంగకి త్తెఱంగు నందలఁ
పేలపు బ్లైనొకో యని పశ్చాత్తాపంబునం బొంది యమ్మందగమనం గనుంగొని మఱి
[illegible]॥ చ॥ హరపదపూజనుం దొలఁగిఁ యంత్యజుఁ గొల్చి కులాభిమానమౌల్ సరి
[illegible] రముగునలకాటికి దిక్కా

ముపచ్చిన కష్టబుద్ధికిం గరుణ దలంప నెక్కడిది గంధగజేంద్రసమానగామినీ॥ ఉ॥
అళికులవేణి వీఁడు చపలుండు విపరీతమహీశలేశుఁ డై యలరున్న పాలశేఖరుని యా
త్మభవుఁ డంటివి మున్ను నీవు తత్ప్రకులసతి వింత కైన్యమునకుం బని లేదొక మాడమా
త్రమునం గలుగదె నీకు నిట్టు పలుకం దగునే విపరీతవాక్యముల్॥ క॥ మాడకు మిక్కిలి
యడుగము చేడియ మత్స్వామి మున్ను చేసిన మేల్ జాడగ నడపఁ గదగు మొగ
మోడం గా రాదు మాకు మొగి నెవ్వరికిన్॥ తే॥ నీకు మతి యొండు పాయంబు లేక
యున్న నెలఁత మాకిచ్చు మాడకు సెలవు గాఁగ నెమ్మిఁ గైకొని మేదిని మ్మనీదు కం
ఠసూత్రమున నున్న మిను కైన శోక ముడిగి॥ చ॥ సరసిజనేత్ర జీవితము సత్యము గా
దు శరీరధారికిన్ మరణము నిశ్చయంబు పలుమాఱుఁ గుమారునిఁ జూచి యేడ్చిన
న్మరలునె వీని ప్రాణములు మంగళసూత్రము వంచనమిచ్చి నీ వరసుతు నిందహించు
మగువా యన మూర్ఛిలి శోకమగ్నయై॥ వ॥ తెప్పిరిలి యప్పలుకులకులికిపడి య
మ్మత్తకాశిని చిత్తంబున మత్పాతివత్య విశేషంబువం జేసి మదీయగళంబుననున్న
మంగళసూత్రంబు మనుష్యుల కెన్నండును లోచనగోచరంబు గాదు గా
వున నిమ్మహానుభావుండు హంసకులావతంసంబగు హరిశ్చంద్రనరేంద్రుండు సం
దేహంబు నంబొందవలదనియా రాజపురందరుం డున్న దురవస్థకుం దనయంత
రంగంబునం గలంగి యుక్కరంగనయునతన్నుఁ దానె యుంగక మహీతలంబునకు
వ్రాలి యొకింతసేపునకు ధైర్యంబున నెట్టకేలకుం దెలివినొంది॥ తే॥ ఓహరిశ్చంద్రసీపు
త్రుంలోహితాస్యుఁ జేరిచూడుము మున్ను నీ యయోనుపీతిని ద్రఁ జెందిన కైవడి నేఁ
డు దీర్ఘనిద్రవోవుచు నున్నని జేంద్రతేజ॥ వ॥ అని పలికి ప్రాణేశ్వరుచరణకమ
లంబులకు నమస్కరించి కరంబు శోకంబున నిట్లనియె॥ సీ॥ పృథుశిలాస్తంభసంభృ
తమైనయీ మంచె నవరత్నసింహాసనం బెనీకు నరశిరః కలితబంధురకపాలంబు
లు మంగళాచారకుంభము లెనీకు ఘూకాంగనాముస్థూలకేశంబు లురమణీయ
మగు చామరము లెనీకు భ్రాంత బేతాళజంబుకని నాదంబులు కవిగాయకప్రసంగ
ము లెనీకు భీకరచిత్రమహాస్మశానోపకంఠ శాకినీలోకభయదస్మశానభూ
మి సకలరాజ్యరమానివాసం బెనీకు సత్యగుణసంపదభిరామ సార్వభౌమ॥ సీ॥
గుమిగూడియున్నయీ కోలవిదయ్యంబులు పంజులవార లె పార్థివేంద్ర దారు
ణఘోరవధ్వనికంచుకవ్రాతసాంద్రహుంకారమే సార్వభౌమ ప్రీతి జేరి భజించు బే
తాళనివహంబు మంత్రిసందోహమే మనుజనాథ సందడి సేయు పిశాచములు నృ
గంపుటశివలె భానుకులావతంస॥ తే॥ రుద్రభూమియయోధ్యయే భద్రమూర్తి
మంచె సింహాసనమె జగన్మాన్యవీర్య తోడరి దైవంబు నేమనిదూఱుదానఁ గటక
టా యో హరిశ్చంద్ర కాంతిచంద్ర॥ శా॥ ఆ భాగ్యోన్నతి యా సమగ్రవిభవంబా రా

జనసంఘాతనూ। శోభాడంబరమాభుజాబలక శాస్త్రోమంబులాప్రాభవ[illegible]। బో
భూమీశ్వరి యెంతటిబో యెనిది దానో హెూమహాశ్చర్యమిం। కేభంగిందరియుప
తు వెళ్లిగోసి పెల్లే తెంచుశోకాంబుధిక॥క॥ వైణికకరనఖముఖరిత।వీణానాదము
లు వేడ్క విని యెడునీవో।ప్రాణేశ యెట్లువినెద క్షీణశివారవము చెవులుచిందఅ
వోవక వ। అని బహుప్రకారంబులుశోకించు నాతలిరాకుబోడింగనుంగొనిన్యు
ష్టహీకాంతు డుమార్గాగతుండైకొండొకసేపునకుం దలిసి ధైర్యంబుతూలి
బుత్రశోకంబునంగుందికుమారునియ శేషవయోరూపగుణవిశేషంబు లంకించు
చున్న జీవితేశ్వరునింజూచివివేకంబుమీఅనూకడించిచంద్రమతియిట్లనియె। చ॥ఈ
నకులసార్వభౌమమనమిద్దఅమున్న్ధృతిదూలియిూగతిక। ఘనతరశోకవహ్నిం బ
డి క్రాగుచునుండుటబుద్ధిగాదునె। మ్మనమునదాల్మి నిల్పుడీక మానుడుదుఃఖ
ము వేకువయ్యె బ్రా ద్దునుబసలేదుకుకుటశతుల్వెసగూయగజొచ్చె నెల్ల
డక॥ తే।ఇచటదడయుంగరాదు వాకినుడుపూర్వ।గిరికినేతేకమున్నసత్వరమ
యరిగి।సమయసముచితకృత్యముల్సలుపకున్న। నలుగునామీదమిగులబ్రాహ్మ
ణుండుగృహిణి॥ తే తనయుపైబహ్వమోహాలతావితాన। మాత్మసుజ్ఞానమయ
నిశితాసిడగోసి। యానతిండింకనేమిసేయంగనుచిత। మనిననూహించితగవరి
యగుచున్నవుడు। సీ ఆకాంతతో డనిట్లనియెనో రాకేందుముఖిస్వామికార్య[illegible]
బుముఖ్య రి ట।సేలికమనమునకెడసీసత్యముదప్పియుప్పనికొడబడనెట్లువ[illegible]
నికనోండుమాసినిస్నేహినయట్టిధాత్రిదేవునడిగివేరీశనైన। మాడయొకట
దెమ్మునసలకవేగంబతగవ్రనౌచిత్యంబుదలపుమనిన॥ తే॥బ్రాణవల్లభుస[illegible]
ప్రభావమునకు మిగులనచ్చెరువందినమ్మీననయన। యాత్మ[illegible]కడనిడి
యప్పగించి।యధికభక్తిప్రణామంబులాచరించి॥ తే।మఱలిపుర[illegible]వీధినేగడుత[illegible]
నెజిన్గి।కపటకృత్యధురీణుండు గాధిసుతుడు।నృపవధూటినివధియింపను[illegible]
యొకటి।యాత్మలోపలయోచించెనద్భుతముగ॥ [illegible]॥తత్క్షణంబయొకట తస్క
రుంగల్పించి।యార్యవినుతశీలయైనయట్టి। జనవరేణ్యుదేవిసమరాంపందగునుపా
యంబుగ అపియరుగుమనిన వాడు॥క॥ మొలనీలికానెయనుబద।ములనోర
చ్చు లుధగించిముచముదబిర్పక। సెలగోలయుములుబంతియు, బలపముగ త్రి
యుచబూనిపటుసాహసియై॥ సీ॥ఆవారణాసిపురాధీశునగరిలోభీకరంబుగ
గన్నపెట్టిచొచ్చి।భర్మహామాణిక్యతరనిర్మితమణిమయడోలాగ్రమునసుఖ
లీల నాడి।ప్రక్కనిద్రితుడైనరాకొమరునిజేరిబిగియారగుత్తుకపిసికికెడపి।త
[illegible]కంఠహస్తన్యస్తమణిమయాభరణముల్గయికొనిభయములేక॥ తే॥వెడ
[illegible]

మీఱ[illegible]త్రైకదసఱరుఁడు కపట। మృదుల గంభీర వాచాస మేతుఁడగుచు॥ క॥ ఎటకే
ఁగెదవి పెను చీఁ। కటి నొంటి మెయి నున్న తాంగికల తెఱఁగెల్లం। దటుకనఁ జెప్పుము
నా వ్రుడుఁ గుటిలాలక వానిఁ జూచి గురుతర భీతిన్॥ తే॥ వంతఁ బొందుచుఁ దన దువృ
త్తాంత మెల్ల। నెఱుఁగఁ జెప్పుట యును మృషాకృప దలిర్ప। నాస హోదరి వీవు కాం
త్తాలలామ। యేడ్వఁగా నేమిటికి నీకు నివ్విధము వ॥ సీ॥ అని పలికి తన చేతి మను జేం
ద్రసుతు పొన్నులన్ని యాముకి కట్టియం దియిచ్చె। వాసమయము భయంకరా
[illegible]ంబు యముకింకరుల మించు నట్టివార। లవ్వేటి తలవరులత్యుగ్ర కరవాలహస్తు
లై పదపదండను చునిగిడి। చేదివిఁ యులు పూని చెచ్చెర నే తేర వారికం బెను మున్ను
చోరకుండు॥ తే॥ దొంగఁ బట్టితి రండని సంగతిగను। దలవరుల లోనఁ గలసియ త్త్రలి
రుఁ బోఁడిఁ బట్టికొని భూరితర ముష్టిఘట్టనముల। పాలవఱుచు చునత్యంత భయద
భంగి॥ క॥ కొనిచని వేగ మభీషణుఁ। డను తలవరి ముందఱఁ బెట్టయద్భుత మడరం। గ
నుఁగొన్నాఁడీ తొడవులు దర్శనముగ నిడె దొంగచవి యెసాహసలీలన్॥ ఉ॥ అంత
టభీషణుండు హృదయంబున రోషకృశాను లీలల। త్యంత సమగ్రమై పెరుగు నత్తు
లఁగె పుజనింప మేదినీ। కాంతుని రాణివాసమున కల్మష పావనశీలఁ జూచి యో।
యింతి నృపాత్మజున్ శిశువు నెట్లు వధించితి సాహసంబునన్॥ తే॥ కాంత యిటువం
టబిడ్డ లఁగన్న కడుపు। గాదు నీకు నొకింతయుఁ గరుణ లేక। యిట్టి పాతకమున కొ
డిగట్టితేల। చిత్రమయ్యెను మానుసీ చేఁతఁ దలఁప॥ వ॥ అని పలుకుచు నమ్మహీకాం
తుని సమ్ముఖంబునం బెట్టిన నతండు॥ చ॥ కలుష విహీనఁ జంద్రమతిఁ గన్గొని పల్కె న
కటకటా। నెలఁత మహోదురాత్మకుఁడు నిదయుఁ డెవ్వఁడు నిన్నుఁ బంపెని। ట్లులుక
ను [illegible] మని యాభరణంబుల వాంఛనీ మది। గలిగిననిత్తునిందుకయి గా
సిపు తువ[illegible]పనేటికిన్॥ ఉ॥ పున్నమచందమామ సరిపోలెడుచక్కని పట్టిఁ బట్టి
సం। పన్న మహోగ్ర సాహసము పర్వఁగఁ జంపఁగఁ జేతులాడెనే। యొన్నఁడుని
ట్టి పాతకము లెచ్చట నే[illegible]ధరిత్రి మున్నుగ। న్గొన్నది లేదు నీకత నఁ గ్రొత్త లుపుట్టె
ను హోగ్రక మక్కముల్॥ క॥ పురులకం బెను సాహస। మిరుమూఁడు గుణంబులర
య నెకుడు బింబా। ధరలకు నని యెదు వాక్యము। తరుణి వివరింప నేఁడు తథ్యం బ
య్యెన్॥ చ॥ అని ధరణీశ్వరుండు హృదయంబున శోకము పొంగ భీషణుం। గనుఁగొ
నిదీఁ జూచిన నఘంబొదవుం గడు వేగ బాలఘా। తిని దలఁ ద్రెవ్వ నేయుమని తెంపు
నఁ జెప్పుము వీరబాహుతోఁ। గనికరమింత యున్ని లుపఁ గావలదియ్యెడ వేయునే
టికిన్॥ తే॥ ఇంకఁ బత్యుత్తరంబు నీ వెఱ్ఱి యైనఁ। బూని చెప్పితి వేని సాయానసీకు। నిది
యమ్మాటికిని సెల వేగుమనిన। నట్లకాక నిభీషణుండనుమతించె॥ తే॥ అ[illegible]ం
[illegible]

యుంగని చ్చెవరము తగదు చింతింపనింక డెందముననసుచు॥ చ॥ తెలివిఘటిల్ల నెం
తయు నధీరతతోఁ దలవంచి యేమియుం। బలుకక మైవడంకఁగను బల్మఱు మిన్నక
నేలవ్రాయుచున్। నిలిచి కృశాపరాధకరణిన్ధరణీపతి మోలనుండె వ్యా। జలజ
ముఖంద్రిలోకనుతు సత్యధనుం బ్రియురాలిందలంచుచున్॥ వ॥ అంతటఁ బ్రభాతసమ
యంబగుటయు॥ శా॥ సత్యశ్రీనిధి నేఁడు। కష్టము హరిశ్చంద్రక్ష్మానాయకుం। డ్ర
త్యంతస్థిర రాజ్యపీఠమును దంబందంగ సిరీశనా చిత్యంబొప్పఁగ నెక్కె నన్నగ
తినక్షీణప్రభాస్ఫూర్తినా। దిత్యుండయ్యుదయాద్రినెక్కె ధరణీదేవోత్తముల్
లోఁ గ్రక్కఁగన్॥ వ॥ అంతట నాభీషణుండగ్యాంతరోషంబునఁ గాంతాశిరోమణి
యగు చంద్రమతిం దోడ్కొనిపోవంగదిసి రాజవీధిం బౌరకాంతాజనంబులుగ
నుఁగొని॥ తే॥ కటకటా చిన్ని నెత్తురుగందు రాచ। పట్టిచకొని పాపనిబట్టి చంప।
నే చిన్నుత్యుస్వరూపమై యెచటనుండి వచ్చెనీపడుచులతోండియుచ్చటికిని॥ క॥ పొ
దిగిళ్ళలోన బిడ్డల। ముదమున నిడియాదమఱచి మందటిరీతిం। గొదకొన్ని నిద్రింపఁగ
రా। దిదినిగులఁ బ్రమాదమయ్యెఁ గనిప్పిటన్॥ క॥ ధరమీఁద వాఁడు దొంగలు। ప
రికింపఁగ లేరు తొల్లి పన్నిదమునకుం। గర మాశ్చర్యము గాని। పురిలోనంగలిగి రిట్టి
బూమెలుగల వే॥ చ॥ కలుషము బాలఘాతకము గాదని యాత్మనొకించుకేనియుం
దలఁకక యిట్టి సాహసము దారుణలీలనొనర్చెనింకనీ। యిలఁ టువంటి వారలకు
నెల్లభయంబుగ దీనినిదణ్డయున్। వలయువధింపదోష కులవంబునం జెందదు భూ
మిభర్తకున్॥ వ॥ అని పలికిన వెండియుఁ గొందఱుదనలోనిట్లనిరి॥ క॥ ఎంతయు ప
రాధమొదవిన। నింతింజంపంగఁ బాడి నేపరికింపం। గొంతదయ సేయుద్దగు భూ
కాంతునకు వివేకబుద్ధికలిమిదలిర్పన్॥ క॥ సొమ్ముకు చోరుండఁగ సహసొమ్ముకయొక
చోటనుండు నరులకు నెపుడు। న్నెమ్మదిఁ బరికించి వివేకమ్మునఁ దెల్పిమంగవలయు
గల్ల యథానిజమున్॥ మ॥ జలజాతాక్షి కిశక్యమే మనమునం జర్చింపనిర్భీతిఁగో। ద్ర
లఁఘించి కవాటముల్ దెఱచి చండస్ఫూర్తిమై సుందుకుకకొలవాకట్టిన్ని పావరో
ధగృహాభాగంబు ప్రవేశించిని। శ్చలతన్సాహసలీల రాకొమరునాశ్చర్యంబు గా
జంపఁగన్॥ సీ॥ కపటమార్గమునఁ దస్కరుఁ డెవ్వఁడో దోషకారియొకడు
తెంపుగానుపింప। శిశువుఁ జంపి తదీయచిత్రభూషణ రాజిఁ గొనిపోవఁ దలవరు
లూడఁద ఱుమఁ। బొదివిన భయమున ముదితపైనుచ్చంబు గాఁగనాతోడవులు
కట్టివైచి। చొప్పుదప్పక వాఁడు సురిఁగిననపరాధ మెల్లను దానవహించియాత్మ
తే॥ సిగ్గుపకి రాజసభలభాషింపనోడి। లేనిదొంగతనంబు దాఁబూనియాత్మ
... నూక్కింతయును శంకనూననీక। పోవుచున్నది కాఁబోలు బొబ్బ్వాబోడి॥
[illegible]

నిపోయి మహానాయకుండా నతఁ డచ్చిన విధంబు తెలియం జెప్పి యప్పుడతని నొప్ప గించుబు చేసి భీషణుండు మొదలగువారలుం దానును నిజగృహంబునకరిగె నట వీరబాహుం డును నిజాధీశ్వరునాజ్ఞోల్లంఘనంబు చేయుందలంకి రయంబున నత్యంత క్రూర వృత్తులును భయంకరకరవాలహస్తులును నగు నిజకింకరులం గనుంగొని మీరిక్కడ కుం గూడి మందగమనసమందగమనంబునం బరేత నికేతనంబునకుం గొనిచని యచ్చటం గదలకున్న వీరదాసుని చేతికిమ్మచ్చకంటి నిచ్చి చంపింపుండనుటయు వా రును బట్టుకొనిపోయి చంద్రమతిం దోడ్కొనిపోయి వీరదాసుని ముందఱం బెట్టిరి॥ క॥ క్షి తివరునకాంత యనుదమ। పతియగు నవ్వీరబాహు పంపున గడున। ద్భుతముగఁ జెప్పిన నడివిని। ధృతిదూలి కలంగియులి కెదీనాననయై॥ క॥ మిగుల వెఱఁగంది హాహా। జగమున నెవ్వారలింక శక్తులు విధి చేం। తగడవ ధైర్యమునిలుపంగఁ। దగునుల్లము లోనవగవఁ బొదగదిరించు కొయుఁ॥ చ॥ అరుసిర ణాంగణంబునఁ దృణాంకుర సంగత వక్త్రులన్నయా। కరమతులన్ని రాయుధుల గర్వము సర్వము నుజ్జగించుచుఁ। శరణము వేఁడు వైరులను సారెకు ప్రేమతిఁ బ్రోచు నేను నీ। వరుణఁ గృపాణధా రఁగులకాంత వధింపఁగ నెట్లు పూనుదుఁ॥ క॥ ఈ హరిణనయనఁ గొడపిన। స్త్రీ హత్యయుఁ గొడపకున్న నీశ్వర స్వామి। ద్రోహంబును బాటిల్లెదు। నూహించిన [illegible]కు వెద్ది యుచితము చేయుఁ॥ వ॥ అని బాష్పపూరితనేత్రుండై మొగంబు వంచి యున్న యన్నరేంద్రునకుం జంద్రమతి యిట్లనియె॥ క॥ ఓ వసుధాధిప శేఖర। యీ వెఱగని ధర్మమార్గ మెందును గలదే। భావింప ధైర్యమెడలక। కావింపఁగ [illegible]యు స్వామి కార్యం బెపుడుఁ॥ క॥ ఊహించి చూడ స్వామి। ద్రోహము మితభా రమును [illegible] గరుత్మ। ద్వాహానునితోడ సిస్సం। దేహంబునఁ బలికె ధరణిదేవి ప్రియుఁడా॥ వ॥ అదియునుగాక రాకొమరునఁ గ్ర కుజం బెమహోదు రాత్మురాత్రి ది [illegible]మనిందం బొందితిని రేశ్వర కావున నింక నన్వధిం। పందగుఁ దలంచి చూడ మాత్రమునొండు తలంపుమానుఁడీ। హృదయములో పలంగరుణ యేటికి నిల్పెద [illegible]ట్టుపలుక [illegible] మానవులు దేవతలనువిస్మయములొందవ। నిచట నచటను బో గడు హీతలేశ। శంకఁ బొందక మిగులనిశ్చలతం జెచి। తెంపున మిఱఁగఁ దెంపుమా నీయుశిరము। వ॥ అని యమంద ధైర్యంబునం జంద్రమతి ప్రాణేశ్వరుపదంబుల కె ఱఁగి ముదంబునఁ గృతప్రదక్షిణయై కరకమలంబులు మొగిడ్చి దరహాసవికాసం బులు వదనంబునం బ్రకాశింప నిరంతర రక్తపంక సంసిక్తంబై చూపట్టు వధ్యశిలో పరిభాగంబునం బద్మాసనంబునం గూర్చుండి మార్తాండమండలంబు పైజూ చి [illegible] త్రిజగన్నాథ లోకైకవంద్య యో నీరజాప్త। నాకుఁ గృపతోడ జన్మజన్మము లయందు సతతసంశీలుండగు హరిశ్చంద్రనృపతిఁ। ప్రాణనాయకుఁ గానొనర్పు

గవలయా॥ వ॥ అనియత్యంత తాత్పర్యంబున నాదిత్యుం బ్రార్థించు ప్రాణవల్ల
భునుల్లంబునం జేర్చియుండుటయు నవ్వాలుగంటెం గనుంగొని మహీపాలు
డు తదీయ ధైర్య వివేకంబులకు మనంబున విస్మయంబునం బొంది సకలజగదై
శ్వర్యంబుగా నిశ్చలత్వంబునం గదిసి సింధువేలావలయిత వసుంధరాభారభర
ణసామర్థ్యంబునం బొప్పు వామేతర భుజాదండంబునం బ్రచండ రిపుశిరఃఖండ
నోగ్రంబగు మండలాగ్రంబు మర్చి చంద్రమతి కంఠభాగంబునం గదియించియు
న్నసమయంబున॥ తే॥ భానుబింబసముజ్జ్వలప్రభలు పర్వఁ గదిసి గ్రక్కున నీ
డఁజొచ్చి గాధిపట్టి। చేతి ఖడ్గంబు పట్టి ధాత్రీశ! తేకుఁ। బలికె రోషాతిరేక [illegible]
షణముల॥ ఉ॥ చాలుఁబురేన రేశ్వర ప్రచండతరంబగు నిట్టి సాహసం। బేలయొన
ర్చెదీవు నిను నీక్షణ సేయఁగఁ బాతకంబు చం। డాలునకైనఁ గొంత కరుణారస
మబ్బు మనంబులోన నీ। బాలికఁ జూచి నంగినిసి పాయక చంపు తలంప వృష్టునే॥ క॥
దానవుఁడవు గాకరయఁగ। మానవుఁడవె నీవు నిన్ను మగువలఁ జంపం। గానియ
మించె నేమీ గురు। వైనవసిష్ఠుండు గడు దురాత్ముఁడ వెందున్॥ క॥ బలివద్గర్విత
వైరులఁ గళ్ళముల దునుమంగ శక్తిగల నీ ఖడ్గం। బెలతీఁగఁబోఁడులను బిట్టలుక
వధింపంగఁ దొడఁగెహా యిటు తగునే॥ తే॥ సరవి ధర్మార్థ కామ మోక్షములు
నాల్గు నీకు నొసఁగంగఁ జాలు వర్ణితచరిత్ర। నీపురంధ్రీశిరోమణి నెట్లు చంప
బూని నాఁడవు నీబుద్ధి పోఁడిమి దియె॥ ఉ॥ పావనమై నుతింపఁదగు భానుకులంబు
ననుద్భవించి ధాత్రీవరవర్తనంబుడిగి దీనగతిన్ వెడలి వాడనానికిన్। సేవయె
నచ్చి ప్రేతవనసీమ వసించుట నీకు ధర్మమే। భావములోఁ దలంచిన నపాత్రమ్ము
నీ చరిత్ర మెంతయున్॥ చ॥ కులసతిఁ గ్రూర ఖడ్గహతిఁ గూల్చి విప్రుం డెదస్త
క్యమెల్ల నిష్ఫలము దలంచి చూడ నరపాలక భార్యకునైన మహోగ్రతం। దొలఁగ
క దత్తులింగి నుకతో వధియించిన శూలపాణికిన్। వెలయఁగ నీకుఁ గల్గిన వివేక
బుద్ధియు లేకయుండెనే॥ ఉ॥ కావున నిట్టి యుగ్రతర కర్మము సాహసవ[illegible]
యుధా। తీవ్రవరనీతి గాదు భవదీయ వివేక విశేషమిట్టిదే। భూ[illegible]బుల[illegible]ని
నుఁ బుణ్యచరిత్రుఁడవంచుఁ బూని నా। నావని నాథపుంగవ సంభాంతర సూనుజను
ల్నుతింపఁగన్॥ మత్తకోకిల॥ నాకుమారికలం ద్రిలోకజనస్తుతోజ్జ్వలరూపరే।
ఖాకళానిధులైన యంత్యజకన్యలన్ వరియించినన్। నీకు మా గుని ప్రాణముల్
ఆసీ సముజ్జ్వల రాజ్యమున్। నీకు లాంగనతోడి పొందును నీకు నిప్పుడ కల్గెడిన్॥ వ॥
అని బహువిధంబులం బోధించు నగ్గాధినందనుం గనుంగొని యమ్మానవాధీశ్వరుం
డు దరహసితాననుండై॥ క॥ ఓ ఋషి నాయక యీ సం। సార పయోరాశి తీరసం
ప్రాప్తునిగాఁ। జేరిచి యీ కాశీపురి। గౌరీపతి నన్నుఁ బ్రోవఁగ రుణఁదలంచెన్॥

చ॥ఇత[illegible]బాలేఁబల్కు మునీశ్వర నన్నుమియింప నేలయీ।గతిబహుభంగులం
[illegible]లగ[illegible]చ్చెనైననుఁ బూనినిల్చిన।మ్మతిభయమే మీకెదిరిమాఱ్పులుకంగఁదరం
బెగాదుము।వర్ధితనిబిడాంధకారసరసీరుహబాంధవనాకుశక్యమే॥ క। అన
ఘాత్మ మీరుమునునుడి।వినబుద్ధులేకాక నేఁడువింతలువివరించిననిందులోన నేవిఁ
[illegible]జాఁడేమియుఁబలుకవలదు సారెకునన్నున్॥ తే॥ పలుమఱు నను మీకు నిన్ని చె
[illegible]గ నేల। చేతిఖడ్గంబువిడువుకౌశికమునీంద్ర। యిట్టితఱినుండఁజనదు మీకిచట
[illegible]కవిచ్చేయుఁడిదినాదువిన్నపంబు॥ వ॥అనుటయునాహరిశ్చంద్రనరేం
[illegible]స్యసత్యప్రభావంబునకు నత్యాశ్చర్యంబునం బొంది మృషావాదిం జేయు
దుననుతలంపు ముద్రించి విశ్వామిత్రుండు తపోవనంబునకుం జనియె నప్పుడంబ
[illegible]బునం బ్రమోదంబునం జెలంగి నిజాంగనాసమేత ఖేచరవ్రాతంబుల సమానం
[illegible]నంబులెక్కి[illegible]తీసివిస్మయంబు పొమవం గనుంగొనుచుండ నఖం
[illegible]సాహసంబున నమ్మహామండలేశ్వరుండాఖండలకరవజ్రప్రచండంబగు కరవా
లంబున నారోళంబ వేణికంఠ వాళంబు వ్రేయుటయు నవ్వేటు ప్రసూనదామకం
బుగ తినభిరామంబగుచుఁ బురంధ్రిశిరోమణిగళంబునం గీలుకొనినశిరఃకంపంబు
చేసి మహీవల్లభుండు[illegible]లహంసగమన త్రెవ్వని।గళమునిరీక్షించి వివిధగర్విత
[illegible]తలపతుల మెడ లిందునుమం గలకరఖడ్గంబు చూచి కడు విస్మితుఁడై॥ తే॥
[illegible]రిత ప్పెనో గెంటెయీ తమ్మికంటి।శీల మెట్టిదో కాక కౌశికమునీంద్రు । జాల
[illegible]భ్భుజాశక్తి దూలిచనెనో।పొంగియింకొకఱమాటు వ్రేయంగ యలయ
కు।అసిపోవఁగవచ్చునెనో।యసిపోవకయుంచు మిగుల నాగ్రహాళిలం। గొసరక
[illegible]యుష్మని।యసమగతింబూని వ్రేయునాసమయమున॥ శా॥పక్షీం
ద్రధ్వ[illegible]పముఖులాబహిర్ముఖుల్గొల్వఁగా। నుక్షాధీశ్వరు నెక్కి శైల
[illegible]యుక్తింబుగా భక్తసం।రక్షాదక్షుఁడు విశ్వనాథుఁడు సువర్ణాగ్రావకో
దండ[illegible]।సాక్షాత్కారముఁ బొందె సత్యపహరిశ్చంద్రక్ష్మాభర్తకున్॥సీ॥
ఆక్రా[illegible]రేఖతోఁ బల్లవారుణజటాభరముతోడ। ఫాలలో
చనముతో ఫణికుండలములతోఁ గాలకూటవినీలగళముతోడ। హరిణడింభంబు
తో నజగవధనువుతో డమరుశాతత్రిశూలములతోడ।నజశిరోమాలికాగజచర్మ
ములతోడ భసితాంగరాగవిభ్రమముతోడ॥ తే॥ సౌరభోజ్జ్వలపుష్పవర్షంబు
తోడ।దివిజసందోహరణితవాదిత్రశబ్ద।సహితనారదవల్లకీస్వనముతోడ।శివుఁ
డుగిరిరాజకన్యకాధవుఁడు పొలిచె॥వ॥ఇవ్విధంబునఁ జంద్రశేఖరుండు ప్రత్యక్షం
బగుటయు నవ్వసుంధరాధ్యక్షుండత్యంతభక్తితాత్పర్యంబును సంభ్రమంబును
[illegible]బుఁ భయంబును వినయంబును విస్మయంబును నయంబును నలంబున[illegible]

కఁ మొగిచి కఁటిల్ల దేహంబునం బులకాంకురసమూహంబుల సెమా[illegible]బుతై జనియింప నానందబాష్పబిందుబృందంబులు నయనారవిందంబులం దొ[illegible]సా ష్టాంగదండప్రణామంబాచరించి లేచి నిలిచి ముకుళితకరకమలుండై। సీ॥ జయ మహా ర్వతీమనోజలజాతమార్తాండ జయ రసాతలపతిభూషణకరండ। జయ గజాసు రగర్వజలదజగత్ప్రాణ జయ భక్తలోకరక్షాధురీణ జయ ఫాలలోచనజ్వలనజ్వ తానంగ జయ పాణిసంభృతోజ్జ్వలకురంగ జయ వియద్వాహినీశశిక[illegible] రజ యకుందచంద్రసమశరీర। తే॥ జయ రమాధీశ భారతీప్రియ పురంద[illegible] ర్వాణమకుటవిన్యస్తరత్న ఘటలశోభావిభాసితపాదపద్మ జయ వనా[illegible] థాత శైలసదన। అ॥ బహువిధముల భక్తిని వినుతించుచున్న భూమివిభుం జూచి కృపావనరాశి భక్తజనశోభనదాయి మహాసురాగభరితాత్ముండై ఈ భూమి కులాగ్రగణ్యునిం బోలువ్వారలు లేరు చూడంగా। నీపదునాల్గులోకములన తయ మేలు నితాంతసూనృతా। లాపవిశేషధైర్యగుణలక్షణసాహసవైభవ[illegible] యా। దీపితమయ్యె నీ నడత దివ్యమునీశ్వరవర్ణనీయమై। క॥ అచ్చముగ ఱూడు మె చ్చులు। మెచ్చితిం జిత్తమునంగరుణ మిక్కుటమయ్యెన్। నిచ్చలము గ్రన్ననను గుము నీ కిచ్చెద వలసిన వరంబు లెయ్యవి యైనన్॥ తే॥ అనుచు [illegible]యంగరమ్మని యాదరించి మృదులకరపంకజంబున మేను నిమిరి। గౌరవంబొప్ప దాపలికంటి చూపు। పరంగ నిగిడించుటయు వహీపాలవరుండు। వ॥ లజ్జావనతవదనుండై యేమియుం బలుక నేరకూరకున్నం దదీయమనోభావంబెఱింగి యబ్భవజాగాతి సెలపించాచు[illegible] నవ్వియిట్లనియె। చ॥ దలము గమేన నెల్లభసితంబె సలారనలందిచమర్మమి। మ్మ[illegible] మొలగట్టి భూతగణముల్ భజియింపంగ నిప్పరేతభూ। మలవసీయిం[illegible]సిట బోలినవాండవు నీవు నీకు నో। నలినవహితాన్వయాభరణ చానవహింప[illegible] యిక్॥ మ॥ ఇది గాథేయుండు మహేంద్రజాలము ధరిత్రీశా సమస్తం బ[illegible]మ్మిద[illegible] న్వసిపించెద స్వినుము యుష్మత్సూనృతాలాపసంపద యెల్లం దెలియంగ[illegible]చ లముం బంతంబు రెట్టింపయి। త్రిదశంగుండంగం జేసెను [illegible]బు పాటి ల్లంగన్॥ సీ॥ ఇది ప్రేతభూమి గాదివకులేశ్వర పావనంబగు యజ్ఞవాటంబు గాని। యస్థిప్రోవులును గావమితసూనృతవచస్సౌభాగ్యబహుసమిత[illegible]తి గాని। ఘన కపాలములు గావనవద్యసాహసవిమలోపకరణపాత్రములు గాని। రక్తపూర ము గాదు రాజన్యలోకైకనాథ హాయ్యంగవీనంబు గాని॥ తే॥ కడింది కొఱ్ఱులు గా వు సంగర జయాంక। పాదుకొల్పిన భూరియూపములు గాని। చికురజాలంబు గా దు శిక్షితసమస్త। విమతనరపాలనవకుశవితతి గాని॥ క॥ ఓరిని నభృత్యుబంగా। నే లనయాశ్వీరబాహుకీలలో పలంజంగి జాలుండు గాండు కృతాంతుండు। నాళకహి

తా ప్తబుద్ధిచిత్రతేజా॥ క॥ నీ సరిచవిలిచిత లంకక। దాసింగా నేలునతడుతరిశిం
పంగాఁ భూసురుఁడు గాఁడు మాయా। వేసవు కలి రాజు గాని విమల చరిత్రా॥ తే॥
నీకు ద్వైంగంబులోనసందేహమేల। చేసి శ్వాసమొందవవీక్షింపుమనుచు శుద్ధమతి
దివ్యదృష్టి యిచ్చుటయు సర్వ। మునుగనుఁగొని వెఱఁగందెమని జనిభుఁడు॥ వ॥ ఆ
ఁదళితహృదయారవిందుండై చంద్రమతియునుం దానునమ్మందాకినీ మౌళి
పాదములకు ప్రణామంబాచరించి వినయవినమితోత్తమాంగుండై ఉ॥ శ్రీసగళేశమీక
రుణాసుధారసముల్లనయుట్టియు। జ్ఞానమహాంధకారములుసర్వము వాకుఁదొ
లంగిపోయెను। జ్ఞానదివాకరోదయము చాలఁగ సొంపువహించెసిభవాంభోని
ధి నేటితోడనచ్చొరితరింపఁగఁ గేయుఁడీదయ॥ క॥ మీపదపంకజసేవా। నై
పుణమానసునిఁ జేసినాను సత్కరుణం। జేపట్టి పోవు భూధర। చాపజగద్భరితరూ
పా దేవ॥ సీ॥ హృదయాంబుజంబున నిండు వేడ్క। గొలుసద్భక్తి
బల్పఁగల్గుటయుఁ దక్క। వరములొండెవ్వియు నునొల్లవరమునీంద్ర। సముదయా
ర్చితనీదు పాదములయాన॥ వ॥ అనిపలుకనప్పుడమ్మహాదేవు వామాంగంబునను
న్న సర్వమంగళ చంద్రమతిం గనుఁగొని॥ ఉ॥ ఓపికవాణి నీకుఁ గల యోపిక వాణికిలే
దువాథిని వేలా పరిపుష్టతె మతితలంబున నీసరి లేరు భామినుల్। నీపతిభక్తియు క్తి
యును నీమతిశుద్ధియు నీవివేకవా। జైవపు రుమున్నజంగకులనాథునకైనసుతిం ప
నశక్యమే॥ క॥ గళమునవొప్పెడునీమం। గళసూత్రము పెంపుగా దెగణుఁ గుంపఁగఁ జె
ల్లుభయదోషద్రవములు। దొలఁగించెభవత్ప్రియుఁ డకుఁదోయజగంధీ॥ మ॥
కాల్లంబున సమగ్ర రాజ్యవిభవశ్రీఁ జెందినధిక్ల్లియూ ధరణీమండల మేలునీదు
పతిమెచ్చితాసాడిమే తెంచిసుం। దరిమాయొద్దనె యుండుమంత యోగ్యతా
థగ్లు దేవరమైవఁదగ వేడుమిచ్చెదగడు న్వాత్సల్యముప్పొంగగ
ననుటయుం జంద్రమతియుగ్గిరీంద్రనందన చరణారవిందంబులకుం బ్రణమిల్లి
యోతల్లి యిప్పుడు భేదమభేదమహీవల్లభుకు మాననిసజీవుఁ జేసి నాకుం బ్రా
ణవల్లభుఁ జేయుమనిననమందసంతోషితస్వాంతయై యమ్మహీపా
లబాలకుం డింతకుమున్న బదుకుభవత్తనూజు ప్రాణంబులిచ్చితిఁ బరమహర్షం
బునంబొందుమనుసమయంబున। చ॥ బాలుఁడు గనిద్రమేలకని నవిలికనల్లన లేచివ
చ్చెఁగో। మలపదపద్మ సంఘటితమంజులనూపురకింకిణీరవం। బులుగదుఁబర్వ
లేనగవు ముద్దులచెక్కులఁ దొంగలింపను। జ్జ్వలమతిలోహితాస్యుఁడు నిశ్శంక
తను యుఁడు సంభ్రమంబునన్॥ తే॥ ఇట్లువచ్చిననందను నెలమిదొలకఁ జంద్రమ
తి చూచియానందజనితబాష్ప। కణములు పొంగనకుగనగదిసుఁ నొత్తి। ముద్దు
రేఁగొంగిటఁ జేర్చి ముద్దాడచుండె॥ క॥ ఆనేళఁగౌశికుఁడును జానవత్వజితము

డగుచు నాగ్రహ మెల్లం। బోవంగ విడిచి యతిదై। న్యావహమునం జిత్రత్రుణాంది యద్భుతమడరన్॥ క॥ చిరకాలార్జితమగుమ।త్పరమతపోధనము గంటివా కదుదతీఁ గౌన్। దురహంకృతి నేఁబలికిన । నిరుపమ ఘోరప్రతిజ్ఞ నెఱమునన టా॥ ఉ॥ పాకవిరోధి మేమిటికిఁ బ్రశ్న మొనర్చె సమస్త తాపసా । నీకము నూర కుండ నతినిర్భరగర్వము పూని బేలనై । తోకొని యవ్వశిష్ఠమునితో దుతనేర్చె నాగ్రహించితిన్ । నాకు వివేకహీనతమనంబున నేటికిఁ బుట్టెనయ్యెడ... కమలభవునితోడ గర్వించి ప్రతిసృష్టిఁ। జేయఁజాలినట్టి నాయ శేష। మతిశ... ల్లమందీభవింపంగ। వట్టిజగడ మేల పెట్టుకొంటి॥ వ॥ అని పశ్చాత్తా... బొందుచు నమ్మహీరమణుఁ గనుంగొని గారమ్మని యాలింగనాదిసంభావనంబు లమునంబలరించి యిట్లనియె క॥ మిగుల బ్రయాసము నొందితి। వగణిత్రసూనృత వచస్సమంచితనిష్ఠ। ర్యగుణప్రాగల్భ్యంబులు। జగదాశ్చర్యంబు... త్యంబుల్॥ తే॥ నిత్యమై యొప్పు భవదీయ సత్యమహిమఁ। దెలియఁ గోరమునంబ నఁదలఁకకేను।వితతకపటక్రియావృత్తి సతి నినిన్ను। బాధనొందించి కడునపరాధినైతి॥క। క్షమియింపుము నాయపరా । ధములన్నియు దయదలర్పఁ దావకసాం ద్రమా।జ్యము నైకొని యేలుము పూ। జ్యము గాఁగ ప్రోత్సభూప్రజల సిరిఁదొల కన్। చ॥అనవిని నవ్వియాకరణి । నతియయ్యఁగనీకుఁ బాడి యే। మ్మునికుల... మీరు జగముల్లోని యుండగనుండు వారు మీ। కునునపరాధముల్గల వెకోరిక లీరిక... త్తమీకతంబునఁగ ఘుమించె నా యశము పొందుగ నెల్లెడ నేఁటితోడుతన్॥... మునపియొకటి విను మింక నో మునికులతిలక వఆచియును రాజ్యమున। స్నెనమ్ము గుడఁగఁగోనుమని। యేమియుఁ బలుకకుండు నాకు నింతియ చాలున్॥ ఆని... తిస్వదత్తమైన ను బరదత్త మైనముల్లు మోవునంత మేర। భూమియు... వంగఁద్రోచిన।యతఁడు నరకగామియుం బ్రసుబుధులు॥ శా॥ నీకిష్టంబగు ప... శ్యపుని చేసి నిత్యప్రసన్నుండవై। యేకచ్ఛత్రము గాఁగ నీక్షితితలం బేలించి ప్రా... ము।స్తోకప్రాభవలీల నేలుము జయాక్రోణీత తేసుండరి। త్రి... జనివ... మహాదావానలస్ఫూర్తి నై। ఉ॥ నావుడు లెస్సయయ్యె నరనాథశిరోమణి యిట్లచేయుదున్ । నీవుమదిష్టభూపతివి నిన్నుఁ బ్రియంబున నిల్పెదస్థిరో।త్రీవలయమ్ము సర్వమును దేజము పర్వఁగ నేలుచుండుమీ । నావచనంబ మోఘము మనంబ ననంశయ మింక నేటికిన్ ॥ తే ॥ ఇంక కోడఁబడకుంటివేని నృపవరేణ్య। పూని బొంకితివనిపల్కి పోవకున్న। నరసి నేనెట్లు చెప్పితి నట్ల చేసి। కీర్తిఁబొందుమ సత్యవిస్ఫూర్తి మెరయ॥క॥ మును దేవసభామధ్యఁ। బున నాచేసిన ప్రతిజ్ఞ భూరి తప్పరే । జము నెప్రతిజ్ఞాభంగం బున కంటెను మరితవ ద్దిబుద్ధిఁదలంపన్

వ॥ నలి[illegible]పృథుక్షితీనపదునాల్గుమహాయుగముల్వసుంధరా । స్థలికిసధీశుఁ
గానినుముదంబుననిల్పెదవంచుఁబూనినేఁ। బలికినవాఁడవాఁప్రతినప్రౌఢివహిం
పఁగనంతకాలముఁ। జలధిపరీతభూతలముసర్వమునేలుప్రజానురాగివై ॥క॥
మహిమీఁదఁబాకశాసను। సరిగద్దియనొగిఁజతుర్దశమహామన్వం। తరములుని
[illegible]నని నేఁ। దిరమారఁగఁబల్కినాఁడఁద్రిదశులువినఁగన్॥ క॥ అందాఁకనుం
[illegible] నందంబునఁబొందినీవునాకంబునసం । క్రందనుమాఱటగద్దియ।
[illegible]ధరునియానయిఁక నేమనినన్॥ ఆ॥ అనిననొండుపలుకనాత్మలోకం
[illegible]యినకులాధినాథుఁడేమియనఁగ । నేమియగునొయనుచునెంతయుఁజిం
[illegible]చుచున్న యంతశిష్యులొలిఁగొలువ॥ ఉ॥ తోయజగర్భసన్నిభుఁడుదుష్కృ
[illegible]సర్వతమఃప్రహాణియా। మ్నాయరహస్యవేదియసమానతపోవిభవప్రభావ
[illegible]డు శైవమార్గసుచరిత్రుఁడుపాత్రుఁడరుంధతీసతీ । నాయకుఁడ
[illegible]మునినాథుఁడువేడుకవచ్చెఁజెచ్చెరన్॥ గీ॥ వచ్చిరాజీవబాంధవవంశతి
[illegible] నెదురనిలుచుటయునుజూచిహృదయమలర । మ్రొక్కియిట్లనిపలికెనో
[illegible] రేణ్య। మిగులఁబుణ్యుఁడనైతినేమీకతనమున॥ చ॥ పరసముతోడమోపిసు
[illegible]భంబుగలోహము[illegible]చనంబుగాఁ । బరువడిఁజేసినట్లునిరపాయతపోమ
[illegible]నుభావబం । ధురుఁడవుగాధినందనునితోఁడుతనన్నొనయించిసత్యను।
[illegible]రకీర్తిమంతునిఁగఁజేసితి రెంతయుసత్కృపారతిన్॥ క॥ భూతలనాథుల
[illegible]।నాతతమగుకీర్తి నేఁగృతార్థుఁడనైతిన్ । మీతలఁపానతియిండిక।
[illegible]అఁగునసడతునుచితమెయ్యదియనినన్॥ ఉ॥ శ్రీకరసత్యవైభవవశీకృతచం
[illegible]సయి। త్ష్వాకులకీర్తినీకతనవన్నియమించెధరిత్రిమీఁదసు।శ్లోకుఁ
[illegible]సూనృతధైర్యవివేకదానరే । ఖాతలితప్రతాపములుగన్గొన
[illegible]రియుంటె నెచ్చటన్॥క॥ అనఘాత్మనాపురోహితుఁ। డనియెంతయునాద
[illegible]యరుదుగనాచే । సినప్రతినదప్పకుండఁగ।ననుగెలిపించితివిత్రిభువనంబు
[illegible] [illegible]కమునిపుంగవుఁ। డేకరణిన్మెలఁగుమనియెనేపారంగా।
[illegible]మెలఁగందగు।నాకాధిపసదృశయిదియనాదుతలంపున్॥ క॥ నావు
మగురువాక్య[illegible]బులు।ద్రోవకగాధేయునాజ్ఞతోరప్పుభక్తిన్ । గావింపననుమ
[illegible]ంచెమ।హీవల్లభుఁడంతనిజకరేంద్రుఁడుకడకన్॥ సీ॥ మదనారిపనుపునమ
[illegible]కుంభములవియన్నదివారిదెప్పించినరవరేణ్యు ।జానొందమంగళస్నానంబు
చేయించివరవస్త్రబహువిధాభరణగంధ । మాల్యాదివస్తుసామగ్రిచేనెంత
[illegible]కృతులొనర్చి । చంద్రకాంతశిలావిశాలవితర్దికోపరి
[illegible]మునఁజాలఁ।బహుతమిం। తే॥ మేరుశిఖరంబుతోడుతమేల[illegible]। బాద

సింహాసనంబునఁ బరఁగ నునిచి। యగ్రజన్ములనుచితదానాదివిధుల [illegible]
త్తులఁ గావించి ప్రియము వెలయ" వ॥ ఇందుశేఖరుకృపావిశేషంబున నవ్విశ్వ
భరామండలంబు సమస్తంబును మోదంబున నేలుచుని సమగ్రవైభవంబునఁ బ
ట్టంబు గట్టి రాసమయంబున కమలాసనాదిగీర్వాణులు వసిష్ఠవిశ్వామిత్రాది
సంయమిజనంబులు ననేకప్రకారంబుల నాశీర్వదించి మంత్రాక్షతంబు [illegible]
డు॥ సీ॥ దివినాదితేయవాదిత్రముల్ ఘోషించెఁ గురిసెను గుప్పగా విరుల [illegible]
ధర్వకామినీగానముల్ వెలసిల్లె నప్సరస్త్రీల నాట్యములు సెలఁగె। నత్యంత [illegible]
శైత్యమాంద్యంబుల మలయానిలము వీచెఁ గలయ దిశల। దహనుఁడొప్పారె [illegible]
దక్షిణార్చుల చేతనినచంద్రదీధితు లేపు చూపె॥ తే॥ భుజగవంశాధినాథాగ్రజ [illegible]
రాహ। కూర్మకులపర్వతంబులు కుతలభార। మెడలవిశ్రాంతి వహియింప [illegible]
లమిదోలఁక। సకలజీవులు పొదలిరి సమ్మదముల॥ వ॥ తదనంతరంబ [illegible] తే॥ [illegible]
ఖుఁడా హరిశ్చంద్రుఁ జూచి। యీవు సాకేతపురమున కేగుమనుచు। హ[illegible]
రించి పురందరాద్యమరవరులు। గొలువ వెంచె సెఁ గైలాసకుధ్రమునకు। [illegible]
అంతటఁ దద్వృత్తాంతం। బంతయు నారదునివలన నమరఁగ వినియు। త్యంత[illegible]
మోదభరితస్వాంతుండై సత్యకీర్తి సంభ్రమ మొప్పన్॥ [illegible] కాంతమౌళిర
త్నము। రాకపురింజాటఁ బంచె రయమునఁ దద్వా। ర్తాకర్ణనసంజనితమ। [illegible]
కౌతుకములఁ జెలంగి రా పౌరసతుల్॥ వ॥ బహుప్రకారంబుల నత్యంత[illegible]
బు గాఁ బురంబలంకరించి రాసమయంబున నపరిమితకరితురగ రథపదాతి
సమేతుండై మంగళతూర్యరవంబులు చెలంగ నుప్పొంగి సమగ్రవైభవంబున
పున్నమనాటిరేయి పరిపూర్ణసుధాకరు రాకఁ గాంచి సంపన్న[illegible]
క్షీణపర్వంగ నంబుధిరాజు దానెను। [illegible] విధంబున నన్నృపశిరో[illegible]
[illegible] ప్రత్యున్నతభక్తియుక్తి చెలువొందనె [illegible] యెంబ్రియంబున [illegible]
ఎదురుకొని సంభ్రమంబున సినకులేశు। నంఘ్రిపంకజములకు సాష్టాంగ [illegible]
లుఁ దమ్ములు శిరసు పైఁ గీలుకొలిపి। పలికె [illegible] సంభాషణ [illegible]
ద్ర యశోరమావిభవ సత్యవచోమణిహారి యోహరిశ్చంద్ర నరేంద్ర [illegible]
యమిత్రజ యుప్రతాపని। స్తంద్ర పురందరాదివిభుదవ్రజరంజి పట్టభద్ర భో[illegible]
గీంద్రున కైన శక్యమగునే నుతియింప భవత్ప్రభావముల్॥ మ॥ అనఘుండై వ[illegible]
శిష్ఠు తో నా అసిలోకాశ్చర్యధుర్యంబు గాఁ। దనయుక్తిం తపోవివేష కరిమ [illegible]
చిబ్రహ్మర్షిత్వము। విహితింబొందిన వేదమూర్తి। క్రిజగద్విఖ్యాతుఁ డగ్గాధినంద
నుఁడెం తేనిఁ గందర్పితి వినిత్యంబై సత్యాబిలక్॥ తే॥ [illegible] బూ
[illegible] జగంతి। వెలయ [illegible] పజాపితతిఁ [illegible]। వేగవి [illegible]

ప్రియపడ్వి ...యనుమానము మొదవంగదరహాసితాస్యుండగుచు॥ చ॥ సముచిత
... ప్రశేష ... లసంతసమొందఁగ సత్యకీర్తిని। త్తమసచివాగ్రణిన్నిజహితస్థిర
కార్యనిహస్య వేదియు। ర్వమతసమూహసంహారణవిక్రమునిందగ నాదరించిర।
త్సనుయుపినూత్నకాంచనరథంబునుముదంబున నెక్కి యున్నతిన్॥ సీ॥ అమలంబుల
... చతురంగబలంబులుగరిమదీపించినల్లడలఁగొలువ । వ్వాద్యంబులైబహువా
... లు మోయుచుమాగధగానములుచెల్లంగ। వందిబృందములుకైవారము
... పుణ్యస్త్రీలు సేసలిడఁగఁ । గంకణఝుణఝుణ ... రములచెలరేఁగ
... వింజామరములువీవఁ॥ తే॥ గలికికన్నులపౌరకాంతలుపసిండి। పళ్లెరం
బులరత్నదీపములునించి నిండు వేడ్కనివాళింపనిజపురంబు। మంచిశుభలగ్నము
న ప్రవేశించె నృపతి॥ వ॥ ఇవ్విధంబునం బురంబుం బ్రవేశించి రాజమార్గంబునం
... సీ॥ అరవిందనాభుండ్లీ యవనీతలేశ్వరుండిందిర యీశరదిందు
... సనుండిదివాకరాన్వయభర్త పౌలోమియీపురంధ్రీలలామ। నీ
... క్షీరకిరణుండీ సత్యసత్యధనుండు రోహిణియీపంకరుహదళాక్షి। ప్రసవకోదం
డ ... రాజశేఖరుండు రతిదేవియీలోకనుతచరిత్ర॥ తే॥ యనిహరిశ్చంద్రసా
... మాగ్రగణ్యుఁ। ... మతిఁజూచియానందజలధిఁదేలి। పౌరజనబృందము
... ప్రసాధమధుర। చిత్రవాగ్వైఖరులఁ బ్రశంసించి రెలమి॥ వ॥ ఇవ్విధంబున
... జనివికాయసంస్తూయమానుండై హరిశ్చంద్రుండు మహానందంబునం బొం
... మందిరంబుఁ దఱిసి సముచితవర్తనంబులం బ్రవర్తించుచు నయమార్గం
బు ... జాపరిపాలనశీలుండయి పూజ్యంబగు రాజ్యంబు సేయుచుండెనని॥ క॥
... పతి ... ర్కండేయుండనఘుండు యుధిష్ఠిరునకును రాగమునన్। వినిపిం
... విని నాథుకథాక్రమంబ వార్యప్రౌఢిన్॥ ❋

శా॥ వాగ్భోగీంద్రసుపర్వసి ధురంధర ద్వార్వాహ తారాసుధా। రుగ్భ
... పగోపగ్ర ... త్రోటిచ్ఛటామల్లికా। స్రగ్భావిభ్రమశుభ్రకీర్తిరు
... స్ఫుర। ద్దిగ్భామాకుచమండలాగ్రవివిధాధిక్ర్వాతచింతామ
... ఘ ... తాపకుతుబవ । మలకేంద్రకృపాసమగ్రమహిమాన్వితకో।
... మనికేతన। జలసీమారతుకైకచాతుర్యనిధీ॥
ఉ॥ రాట్సభాంతరాళధీధురంధరప్రశస్తపా।
వృట్సమాగమాంబుభృన్నవీనదానగర్విత।
ద్వీట్సమాజదంతిసింహధీరతామరాచల।
షట్సహస్రవంశదుగ్ధసాగరత్నపార్థివా॥

గద్య॥ ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్ర, కౌండిన్యమునిచక్రవర్తిగో
త్రసకలసుకవిజనానీకమిత్ర దేచనామాత్యకుమారవినయవి
వేకవిద్యాలంకారశంకరనామధేయప్రణీతంబైన హ
రిశ్చంద్రోపాఖ్యానంబను మహాప్రబంధంబు
నందు సర్వంబును బంచమాశ్వాసము
సంపూర్ణము॥

హరిశ్చంద్రోపాఖ్యానము - ముగిసెను.

